

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 206, పేజీలు : 10+4 వెల : 6.50


ప్రతిపక్షాల నివాసాలపై సిబిఐ మెరుపుదాడులు 5లో

బీహార్ అసెంబ్లీ స్పీకర్ పదవికి రాజీనామా

## కేబినెట్ భేటీ 1వ తేదీకి వాయిదా

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రిమండలి సమావేశం సెప్టెంబరు1కి వాయిదా పడింది.ఈ సమావేశం ఈ నెల 29న ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరుగుతుందని సిఎంవో వర్గాలు ప్రకటించాయి. అయితే తాజాగా ఈ సమావేశాన్ని సెప్టెంబరు 1న నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలకంశాలు ప్రతిపాదనకు రానున్నాయి. మహిళా పోలీసుల విధి, విధానాలతో సహా ప్రభుత్వం భవిష్యత్తులో అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలపై మంత్రిమండలి చర్చించనున్నది.అంతేకాకుండా అసెంబ్లీ సమావేశాల నిర్వాహణపై మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు,సచివాలయాల సందర్శన ఇతరంశాల పైన ఈసమావేశంలో లాంఛనంగా చర్చిస్తారు.


## శ్రీకాంత్ నియామకంపై హైకోర్టు స్టే

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ దేవాదాయ శాఖకు సలహాదారుగా జె.శ్రీకాంత్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది.శ్రీకాంత్ నియామకాన్ని సవాల్ చేస్తూ ఏపీ బ్రాహ్మణ సేవా సమాఖ్య పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ సోమయాజులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ శాఖలకు సలహాదారులు ఏమిటని ప్రశ్నించింది. మంత్రులకు సలహాదారులంటే అర్థం ఉంది.అంతేగాని శాఖలకు భారీ వేతనాలు చెల్లిస్తూ సలహాదారులు ఏమీటని ప్రశ్నించింది. ఇలానే వదిలేస్తే రేపు అడ్వొకేట్ జనరల్‌ను కుడా సలహదారును నియమిస్తారన్నారు. సలహా దారులను నియమించేందుకు ప్రభుత్వంలో అధికారుల కొరంత ఉందా అని ధర్మాసనం అడ్వొకేట్ జనరల్‌ను అడిగింది. సలహదారులు రాజ్యాంగేతక శక్తులుగా వ్యవహరిస్తున్నారని ధర్మాసనం సూటిగా వ్యాఖ్యానించింది.దేవాదాయ సలహదారునిగా శ్రీకాంత్ నియామకానికిసంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో జె.శ్రీకాంత్ దేవాదాయ శాఖ సలహదారుగా హైకోర్టు నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు కొనసాగే అవకాశం లేకుండా పోయింది.

## డిప్యూటీ ఇఒల భర్తీకి సిఎం ఆమోదం

విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖాధికారుల, డిప్యూటీ డిఇఒ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో గోరుముద్ద, సంపూర్ణ పోషణ, స్కూళ్లలో నాడు,నేడు, ప్రభుత్వ పాఠశాల నిర్వహణ, సంపూర్ణ పోషణ కార్యక్రమాలపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, డివిజన్ స్థాయిల్లో విద్యాశాఖ అధికారుల పోస్టుల భర్తీ కీలకంశంగా తీసుకోవాలన్నారు. నాడు,నేడు కిందపాఠశాలలను అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో పాఠశాలల నిర్వహణ అత్యంత ముఖ్యమ ≫2

### కరోనా సమాచారం



**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 60.27 కోట్లు
మరణాలు-64.77 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 10,649
మరణాలు - 36

**తెలంగాణలో**
తాజా కేసులు- 338
మృతులు -0

## ● వెలిగొండ పూర్తిచేసి ఎన్నికలకు వెళ్తా



బుధవారం చీమకుర్తిలో ఏర్పాటు చేసిన వైఎస్, బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను సిఎం జగన్ ఆవిష్కరించి నివాళులర్పించిన దృశ్యం

గ్రానైట్ పాలిషింగ్ పరిశ్రమలకు రాయితీలు

జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ రాజన్నపై పాడిన పాటకు ఫిదా అయిన సిఎం

దివంగత సిఎం రాజశేఖర్‌రెడ్డి, మాజీఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహావిష్కరణ సభలో సిఎం జగన్

మొగిలిగుండ్ల మినిరిజర్వాయర్‌కు బూచేపల్లి సుబ్బారెడ్డి పేరు మార్పునకు సిఎం ఆమోదం

**ఒంగోలు, ఆగస్టు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లాలో మార్కాపురం, పెద్దదోర్నాల సమీపంలో గల వెలిగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి రాబోయే ఎన్నికలకు వెళ్లనున్నట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చీమకుర్తిలోని బూచేపల్లి సుబ్బారెడ్డి, వెంకాయమ్మ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో బుధవారం ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అధ్యక్షత వహించారు. ఎన్నికల ముందు చీమకుర్తిలో నిర్వహించిన పాదయాత్రలో గ్రానైట్ పరిశ్రమల వారికి ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రానైట్ పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండనున్నట్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.ముఖ్యంగా గ్రానైట్ పాలిసింగ్ పరిశ్రమల వారికి గత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన విధానాన్ని రద్దుచేసి మరలా స్లాబ్ ≫2



అమరావతి మహాపాదయాత్ర (ఫైల్)

## అమరావతి - అరసవిల్లి మహాపాదయాత్ర

ఏక రాజధానిగా అమరావతి కొనసాగించాలని డిమాండ్

**సచివాలయం ఆగస్టు 24, ప్రభాతవార్త:** అమరావతి టు అరసవల్లికి రాజధాని అమరావతి రైతులు మహా పాద యాత్ర చేసేందుకు ఐకాస నిర్ణయించింది. ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ మూడు రాజధానులు నిర్ణయాన్ని అధికార ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలిని డిమాండ్ చేస్తూ ఈ పాదయాత్ర కొనసాగనుంది. గతంలో అమరావతి న్యాయస్థానం టు తిరుపతి దేవస్థానంకు దాదాపు 2 నెలల పాటు రైతులు మహాపాదయాత్ర నిర్వహించి విజయవంతంగా ప్రజల, రైతుల మద్దతును కూడగొట్టుకున్నారు. అదే ఉత్సాహంతో రాజధాని అమరావతి టు శ్రీకాకుళంలోని సూర్యదేవర దేవస్థానం వరకు దాదాపు మరో 2 నెలల పాటు అమరావతి నినాదాలతో ప్రజల మద్ధతు కోరుతూ భూములిచ్చిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని వివరిస్తూ సెప్టెంబరు 12వ తేదీన మహాపాద యాత్రగా బయలుదేరుతున్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా రాజధాని ఐక్యకార్యచరణ సమితి ఆధ్వర్యంలో ఏకైక రాజధాని అమరావతిని కొనసాగించాలని మద్దతు పలికే ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొనవచ్చని లేదా మద్దతు ఇవ్వవచ్చని ఐకాస సభ్యులు వివరిస్తున్నారు.

**పాదయాత్రకు అనుమతి కోసం ఐకాస ముమ్మర కసరత్తు**

న్యాయస్థానం నుంచి దేవస్థానంకు జరిగిన పాదయాత్రకు కేవలం 50 మందికి మాత్రమే అప్పుడు అనమతి లభించినప్పటికీ గ్రామగ్రామాన చేతులు కలుపుతూ వేలాదిగా పాదయాత్రకు మద్దతు తెలిపారు.

అమరావతి నుంచి కొనసాగితే ఈ సారి దాదాపు 10 జిల్లాలను కలిపినట్లుగా ఈ పాదయాత్ర పూర్తవుతుందని రాజధాని కమిటి వివరిస్తున్నారు. ఇంకా కేవలం అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు మాత్రమే మిగిలి ఉంటాయని అందుకు సంబంధించి వచ్చే ఏడాది పక్కా ప్రణాళిక రూపొందించి పాదయాత్ర నిర్వహిస్తామని ఐకాస తెలిపింది.

## రాష్ట్రం జగన్ జాగీరు కాదు

నవరత్నాలన్నీ కోతలే

పులివెందులలో వైఎస్సార్సీని భూస్థాపితం చేస్తా: చంద్రబాబు



కొల్లుపల్లి రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు

**కుప్పం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్రం సిఎం జగన్‌రెడ్డి సొంత జాగీరు కాదని ఆయన జేబుల్లోంచి తీసి ప్రజలకు ఇవ్వడం లేదని ప్రజలు కడుతున్న పన్నులతోనే ఇస్తున్నారని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. బుధవారం మూడు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రామకుప్పం మండలం కొంగనపల్లి, చెల్దిగానిపల్లిలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సిఎం జగన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలు నవకోతలని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదని ఆ ప్రభుత్వం ఎక్స్‌పైరీ డేట్‌లో ఉందని మరలా కోలుకోలేదని పేర్కొన్నారు. దీంతోనే రాష్ట్రంలో వైఎస్సార్సీ నేతలు రౌడీయిజంకు పాల్పడుతున్నారని రౌడీయిజం చేస్తే ప్రజలే తరిమి కొడతారన్నారు. తాము కూడా మూడున్నర ఏళ్లు ఓపికగా ఉన్నామన్నారు. రౌడీయిజం చేస్తే వైఎస్సార్సీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తానన్నారు. అలాంటి వారు రేపు ఉంది అనేది గుర్తు పెట్టుకోవాలన్నారు. వైఎస్సార్సీ పాలనలో నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా అన్ని ధరలు పెంచి వీరబాదుడు బాదుతున్నారని విమర్శించారు. అమ్మ ఒడి పథకం నాన్నబుడ్డిగా మారిందన్నారు. మద్యం రేట్లను పెంచారన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసేశారన్నారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులని పథకాలు, పింఛన్లు కట్ చేస్తున్నారని తాను తొమ్మిదేళ్ల పాలనలో అలా ఎవరికీ చేయలేదన్నారు. టిడిపి పాలనలో ప్రజాసంక్షేమంకు పెద్ద పీట వేశామన్నారు. ఇప్పుడు వైఎస్సార్సీ నేతలు అదిచ్చాం.. ఇదిచ్చాం అంటూ ఇల్లిల్లూ తిరుగుతున్నారన్నారు. వచ్చిన డబ్బును పందికొక్కుల్లా వైఎస్సార్సీ నేతలు తింటున్నారన్నారు. బాబాయ్‌ని చంపా ఓటేయమంటే జనం వేయాలాలని పులివెందుల్లో ప్రశ్నిస్తార న్నారు. అనంతపురం జిల్లా లేపాక్షిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 8500 ఎకరాలు ఇందు సంస్థకుఇచ్చారని ఆసంస్థ డబ్బులుమరలా ≫2

## మైనార్టీల కోసం ప్రత్యేక ఆర్థిక ఉప ప్రణాళిక

మైనార్టీ విద్యార్థుల కోసం రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు


రెండు వసతి గృహాల ఏర్పాటు, పెండింగ్ సమస్యలు పరిష్కారం

వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** .మైనార్టీల ప్రయోజనం కోసం ఉప ఆర్థిక ప్రణాళిక (సబ్‌ప్లాన్)ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉప ప్రణాళికద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మైనార్టీ వర్గాలఉప ప్రణాళిక రూపకల్పనకు అనుగుణంగా అధికారులు చర్యలను వేగవంతంగా చేపట్టాలని సిఎం జగన్మోహన రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ,మజీదులు,ఇమామ్.,మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీలకు సిఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సీఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.

ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యతంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు,మౌజములు,పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇమామ్.,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపన సమాచారంపై సీఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హస్టళ్ళకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చి ≫2






## పత్తిపాక మోహన్‌కు కేంద్ర బాల సాహిత్య పురస్కారం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారం 2022 సంవత్స రానికిగాను డా.పత్తిపాక మోహన్ ఎంపికయ్యారు. గాంధీజీపై రాసిన బాలల తాత బాపూజీ బాల సాహిత్యానికి గానుఆయనను ఈ అవార్డు వరించింది. కేంద్ర సాహిత్యఅకాడమీ బాల సాహిత్య పురస్కారం 2022కు డాక్టర్ పత్తిపాక మోహన్ ఎంపిక కావడంపట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనరాసిన బాలలతాత బాపూజీ గేయకథకు ఈపురస్కారం దక్కడం గొప్ప విషయమనిఅన్నారు. గాంధీజీపై రాసిన బాలసాహిత్యానికి గాను తెలంగాణ సాహితీవేత్తకు ఈ అవార్డు దక్కడం, స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భానికి మరింత శోభనిచ్చిందన్నారు.

## పానకాలస్వామి సాక్షిగా నిలువుదోపిడి



పానకాల స్వామి ఆలయం

● ఆలయంలో నీళ్ల పానకం, నాసిరకం పూజాసామాగ్రి విక్రయాలు ● భక్తులపై అధిక ధరల పోటు ● అడిగినవారితో గొడవలు ● భక్తుల ఫిర్యాదులపై కిమ్మనని ఆలయ అధికారులు

**మంగళగిరి (గుంటూరుజిల్లా), ఆగస్టు 24, ప్రభాతవార్త :** గుంటూరుజిల్లాలో వివిధ దేవాలయాలు,పుణ్యక్షేత్రాలు అడ్డాగా చేసుకొని దుకాణాలు,వివిధ రకాల షాపులను నిర్వహిస్తున్న వ్యాపారులకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది.విక్రయాల్లో అక్రమాలకు పాల్పడుతూ భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు.గుడికి,పుణ్యక్షేత్రాలకు తరలివచ్చే వేలాది భక్తులు దేవుని దర్శనం చేసుకుని,భక్తిభావంతో వివిధ పూజాధికాలు నిర్వహిస్తూ ఉంటారు. కొందరు కొన్ని గంటలపాటు గుడిలో గడుపుతారు. మరికొందరు భక్తులు గుడిలోనే విడిది చేస్తారు.లేదా దేవాలయాల పరిసరాల్లో గదులు అద్దెకు తీసుకొని బస చేస్తుంటారు.అదేవిధంగా చాలామంది భక్తులు తమ మొక్కులు చెల్లించేందుకు దేవుని దర్శనానికి వస్తుంటారు.ఇలా అనేక విధాలుగా భక్తితో దేవుని దరిచేరి బసచేసే భక్తుల ఆహార పానీయాలు, నిత్యావసరాలు, పూజాధికాలకు కావాల్సిన సామాగ్రి,వస్తు,వస్త్రాలు,దేవాలయాల వద్ద లభించే ఇతర సామాగ్రిని కొనుగోలు చేస్తుంటారు.అలాంటప్పుడు గుడివద్ద పరిసరాల్లో దుకాణాలు, వివిధ వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు భక్తుల అవసరాన్ని ఆసరా చేసుకొని విక్రయాల్లో అక్రమాలకు పాల్పడుతూ అధిక ధరలతో అందినకాడికి దోచుకుతింటున్నారు.దీంతో దేవాలయాలకు వచ్చే సామాన్యులు నిలువు దోపిడికీ గురవుతూ చెప్పుకోలేక పోతున్నారు.

రాష్ట్రంలోనే పేరుగాంచిన మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీ నరసింహస్వామి కొండపైన పానకం తయారు చేసుకుని విక్రయించుకునేందుకు, పూజా సామాగ్రి విక్రయించేందుకు దేవస్థాన అధికారులు టెండర్ల ద్వారా బహిరంగ వేలం పాటలు నిర్వహించి ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు అనుమతులిచ్చారు. పానకం,పూజా సామాగ్రి విక్రయ హక్కులు దక్కించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ భక్తుల నుంచి ఎంతెంత రుసుం వసూలు చేయాలనేది టెండర్ నిబంధనల్లో స్పష్టంగా పొందుపరిచారు కానీ, ఆ నిబంధనలను తుంగలో తొక్కి రెట్టింపు ధరలు వసూలు చేస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ ఆగడాలపై ≫2



## విశ్వాస పరీక్షలో నెగ్గిన నితీష్

బిజెపి సభ్యులు వాకౌట్

**పాట్నా, ఆగస్టు24:** బీహార్‌లో బుధవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన సత్తా చాటారు. అయితే ఈ సమావేశం నుండి బిజెపి సభ్యులు వాకౌట్ చేశారు. అసెంబ్లీ మొత్తం సభ్యులు 243 మంది ఉండగా, 165 మంది నితీష్‌కుమార్‌వైపు ఉన్నారు. మరోవైపు జనతాదళ్ అధ్యక్షుడు, బీహార్ సిఎం నితీష్‌కుమార్ బిజెపిని కాదనుకున్నందుకు నిరసనగా ఆ పార్టీ శాసన సభ్యులు అసెంబ్లీనుండి వాకౌట్ చేశారు. అంతేగాక అవిశ్వాస తీర్మానం ప్రారంభానికి ముందుగానే అసెంబ్లీ స్పీకర్ బిజెపికి చెందిన విజయ్ కుమార్ సిన్హా స్పీకర్ పదవికి రాజీనామా చేశారు. కొన్ని వారాల క్రితమే బిజెపి ≫2



బుధవారం ఫరీదాబాద్‌లో అమృత హాస్పిటల్‌ను ప్రారంభించిన సందర్భంగా మాతా అమృతానందమయిపై పూల వర్షం కురిపిస్తున్న ప్రధాని మోదీ

# నిలువుదోపిడి

≫ భక్తులు తరచూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదనే వాదనలు లేకపోలేదు. పానకం,పూజా సామాగ్రి విక్రయాలతో రూ.కోట్ల ఆదాయం...భక్తులు పానకాల స్వామి వారికి మొక్కుకుని పానకం పోయడంతో పాటు కొబ్బరికాయలు కొడుతుంటారు.సదరు కాంట్రాక్టర్ ఆలయంలో తన ప్రైవేట్ సిబ్బందిని నియమించుకుని, చిన్న బిందె పానకం రూ.55లు నుంచి రూ.60వరకు విక్రయిస్తున్నారు. స్వామివారి పానకం నివేదించిన అనంతరం బాటిల్‌లో పోసేందుకు రూ.10 ఖాళీప్లాస్టిక్ బాటిల్ రూ.20కు విక్రయిస్తున్నారు.ఇక పానకంలో కూడా తగిన మోతాదులో బెల్లం,మిరియాలు,యాలుకులు కలపకుండా నీళ్ల మాదిరే తయారుచేసి విక్రయిస్తున్నారని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక సంచి రూ.30,కొబ్బరికాయ, అగరుబత్తి ప్యాకేట్ రూ.80 పసుపు,కుంకుమ,జాకెట్ ముక్క రూ.70 చొప్పున విక్రయిస్తున్నారని వాపోతున్నారు.ఒక్కో భక్తునికి స్వామివారి దర్శనార్థం పానకం,పూజాద్రవ్యాలకు దర్శనం టికెట్ రూ.50తో కలిపి రూ.300 నుంచి రూ.350 వసూలు చేస్తున్నారు.ఈ లెక్కన రోజుకు 500 నుంచి 1000మంది భక్తులను లెక్కగట్టుకున్నా. ఏడాదికి కోట్ల మేర వసూలవుతుందన్న మాట. ఇందులో ఆలయ ఉన్నతాధికారుల నుంచి టెండర్లను పర్యవేక్షించే కిందిస్థాయి సిబ్బంది వరకు మామూళ్ళు సమర్పించుకున్నా కాంట్రాక్టర్లకు రూ.కోట్లలోనే మిగులుతుందనే ఆరోపణలు లేకపోలేదు.ఇప్పటికైనా సంబంధితదేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నాసిరకం పానకం, పూజా సామాగ్రిని అధిక ధరలకు విక్రయాలపై తగు చర్యలు తీసుకొని నిలువు దోపిడిని అరికట్టాలని భక్తకోటి ముక్తకంఠంతో కోరుతోంది.

**నిర్ధేశించిన ధరలకు విరుద్ధంగా వసూలు చేస్తే కాంట్రాక్ట్ రద్దుచేస్తాం: ఇఒ రామకోటిరెడ్డి**

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో పానకం, పూజా ద్రవ్యాలు పూజాసామగ్రి పేరిట అధిక ధరలకు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు,సోషల్ మీడియాలో కథనాలపై దేవస్థానం ఈఓఅన్నపరెడ్డి రామకోటిరెడ్డి స్పందించారు. దేవస్థానం అధికారులు నిర్ధేశించిన ధరలు మాత్రమే వసూలు చేయాలని పేర్కొన్నారు. అంతకు మించి వసూలు చేయడానికి వీల్లేదని అన్నారు. భక్తులను దోచుకుంటున్నట్లు తమ విచారణలోతేలితే కాంట్రాక్ట్‌రద్దుచేస్తానని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సిఎం ఆమోదం

≫ న్నారు. విద్యా ప్రమాణాలు బాగుండాలన్నారు.క్రమం తప్పకుండా గోరుముద్ద నిర్వాహణ ఉండాలన్నారు.ఈ మధ్యాహ్నం భోజనంపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఇందుకోసం సరైన యంత్రాంగాన్ని రూపొందించుకోవాలని స్పష్టం చేసారు.నాడు.నేడు పూర్తి చేసుకున్న స్కూళ్ళలో సదుపాయాల భద్రతకోసం వ్యాచ్‌మ్యాన్‌ను నియమించాలన్నారు.స్కూళ్ళ నిర్వాహణపై ఒక కాల్ సెంటర్‌ను తప్పని సరిగా నిర్వహించాలని స్పష్టం చేసారు.స్కూళ్ళ నిర్వహణపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్లు,అంగన్వాడి వర్కర్, హెల్పర్ల పోస్టులను కుడా భర్తీ చేసేందుకు కార్యచరణను సిద్దం చేయాలని ఆదేశించారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నామన్నారు.

# ఎన్నికలకు వెళ్తా

≫ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఈ సందర్భంగా సిఎం జగన్ తెలిపారు. అదే విధంగా గ్రానైట్, చిన్నపరిశ్రమల వారికి విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూ.2రూపాయలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి మంగళవారమే జీవో నెం.58ని రిలీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దీనిపై తన ప్రసంగంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వివరించారు. గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వారి అవసరాలను శివప్రసాదరెడ్డి సిఎంకు వివరించారు. ముఖ్యంగా గ్రానైట్ చిన్నపరిశ్రమల వారికి స్లాబ్ విధానం, విద్యుత్ చార్జీల తగ్గింపు వలన రూ.345కోట్లు రూపాయలు ప్రభుత్వానికి నష్టం రానున్నట్లు ఆయన తెలిపారు. అయితే చిన్న గ్రానైట్ పరిశ్రమల దారులను దృష్టిలో పెట్టుకుని దీనిని అమలు చేస్తున్నామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో 18.80కిలోమీటర్ల పొడవైనా మొదటి సొరంగం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, 18.78కిలోమీటర్ల పొడవైనా రెండో సొరంగంలో మిగిలిన 3.96కిలోమీటర్లు పనులను కూడా వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తి చేసి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్నట్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరిక మేరకు ఒంగోలులోని కొత్తజిల్లా పరిషత్ భవన నిర్మాణానికి రూ.20కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. తాళ్లూరు మండలంలోని శివరాంపురంలో ఉన్న మొగిలిగుండాల చెరువును మినిరిజర్వాయర్‌గా మార్చి దానికి బూచేపల్లి సుబ్బారెడ్డి పేరు పెట్టేందుకు సభలో ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఒక్క అడుగు ముందుకు వస్తే వారి బిడ్డగా తాను నాలుగు అడుగులు ముందుకు వేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 95శాతం అమలు పరిచినట్లు తెలిపారు. విజయవాడలో రాబోయే ఏడాది ఏప్రిల్ 14నాటికి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభ్యున్నతికి పాటుపడిన మహానేతలను మనం గుర్తుంచుకోవాలన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల కొరకు ఇప్పటి వరకు ప్రభుత్వం లబ్దిదారులకు రూ.2033కోట్లను చెల్లించినట్లు తెలిపారు. అదే విధంగా అభివృద్ధికి రూ.1054కోట్లను వెచ్చించినట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి నేతలు ఎన్ని రకాల కుయుక్తులు పన్నినను రాబోవు ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్సీ గెలుపొంది మరలా జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కాగలరని ఆయన పేర్కొన్నారు.

సంతనూతలపాడు నియోజకవర్గంలో గల పలు సమస్యలపై ఎమ్మెల్యే సుధాకర్‌బాబు సిఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తున్నారని తెలిపారు. సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధిపై ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డిపై జడ్పీచైర్మన్ వెంకాయమ్మ సభలో గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫిదా అయ్యారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను 95శాతానికి పైగా అమలుపరిచారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 30లక్షలకు పైగా పేదవారలకు గృహాలను మంజూరు చేశారన్నారు. జీవిత కాలం సీఎంగా జగన్‌కొనసాగాలన్నారు. తమ కుటుంబానికి ఎటువంటి స్వార్థం లేదని, సీఎం జగన్ తమ తల్లిని అమ్మా, తనను తమ్ముడిగా దీవించడం తమకు ఎంతో అదృష్టమన్నారు. తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి చిరకాల కోరిక జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడమని అన్నారు. ఈ సందర్భంగా మొదట రాజశేఖర్‌రెడ్డి, బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. బూచేపల్లి సుబ్బారెడ్డి ఫోటో ఎగ్జిబిషన్‌ను మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తిలకింపచేశారు. జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు సిఎం జగన్ రైతు నాగలిని బహుకరించారు. సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా చీమకుర్తి మున్సిపల్ పాలకవర్గం జిల్లాలోని జడ్పీటీసీలను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభాప్రాంగణ ఏర్పాట్లను డీఐజీ త్రివిక్రమవర్మ, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, ఏఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ నాగరాజు, ఒంగోలు రూరల్‌సీఐ ఆర్ రాంబాబు, చీమకుర్తి ఎస్సై ఆంజనేయులు, ఎస్‌బీ డీఎస్పీ మరియదాసు తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, ఎం.నాగార్జున, ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, కుందురు నాగార్జునరెడ్డి, బుర్రా మధుసూదన్‌యాదవ్, అన్నా రాంబాబు, ఎమ్మెల్సీలు టి.మాధవరావు, పి.సునీత, బాపట్ల ఎంపి నందిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం చీమకుర్తిలో ఏర్పాటు చేసిన సభకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# జగన్ జాగీరు కాదు

≫ సిఎం జగన్‌రెడ్డికి చేరాయన్నారు. వైఎస్సార్సీ నేతల ఆగడాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని ఇది సిఎం జగన్‌కు సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఎంపి గోరంట్ల మాధవ్ వీడియోలు మీ ఇళ్లల్లో ఎవరికైనా చూపిస్తారా అని పేర్కొన్నారు. ఇలాంటి దుర్మార్గులు, రౌడీలతో రాజకీయం చేయాలా అని తనకే బాధకలుగుతోందన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని సీట్లు మాకే వస్తాయని సిఎం జగన్‌రెడ్డి అంటారని అసలు ఎందుకు ఆయనకు ఓట్లేయాలని ప్రశ్నించారు. సిఎం జగన్‌రెడ్డి మైండ్‌గేమ్ ఆడుతున్నారని కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. పులివెందులలోనే వైఎస్సార్సీను భూస్థాపితం చేస్తానన్నారు.

**ప్రజలకు అండగా ఉంటా.. ఎవరికీ భయపడను :**

తాను ప్రజలకు అండగా ఉంటానని జీవితంలో ఎవరికీ భయపడనని,మంచితలొగ్గానని, న్యాయం, ధర్మాలను కాపాడానని చంద్రబాబు పేర్కొన్నారు. ఏ నాడు రౌడీయిజం చేయలేదన్నారు. 24 క్లైమోర్ మెయిన్లకే తాను భయపడలేదన్నారు.నీతి, నిజాయితీకి తాను భయపడతానన్నారు. తనతో పెట్టుకుంటే మరలా ఏం జరుగుతుందో తమాషాలు చూస్తారన్నారు.

**1400కోట్ల నిధులు కేటాయించా.. జిఒలు రద్దు చేస్తారా :**

కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి గతంలో తాను 1400 కోట్ల నిధులు మంజూరు చేసి జిఒలు ఇస్తే వాటిని రద్దు చేశారన్నారు. హంద్రీ-నీవా పనులకు 615 కోట్లు, పేదలకు ఇళ్ల కోసం 100 కోట్లు కేటాయిస్తే ఆపేశారన్నారు.

అలాగే 245కోట్లు ఇరిగేషన్‌కు మంజూరు చేసి పాలారుపై చెక్‌డ్యాములు కట్టి చెరువుల అనుసంధానం చేసి పంటలు కాపాడాలని చూశామన్నారు. అన్ని జిఒలు రద్దు చేసి కొత్తగా కుప్పానికి 65కోట్ల ముష్టి వేశారని, జిఒలు ఎందుకు రద్దు చేశారో చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు. కుప్పంలో వైఎస్సార్సీ ఛోటా నేతలు కొందరు తోక తిప్పుతున్నారని అలాంటి వారిని పులివెందుల దాకా తరిమి కొడతానన్నారు. తొంభైశాతం పనులు పూర్తయిన హంద్రీ-నీవా కాలువ పనులను మూడున్నర ఏళ్లుగా కుప్పంలో ఎందుకు పూర్తి చేయించలేదని ప్రశ్నించారు. తాను గతంలో చిత్రావతినది నుంచి పులివెందులకు నీళ్లు ఇచ్చానని గుర్తు చేశారు. కుప్పంపై శీతకన్ను వేశారని తనకు ఓట్లేస్తున్నారనే కారణంగానే అభివృద్ధి నిలిపేశారన్నారు.

పోలీసులు మాట్లాడితే టిడిపి కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని మాట్లాడితే ఎఫ్ఐఆర్ అంటున్నారని కొంతమంది పోలీసులకు ఇంగితజ్ఞానం ఉందా అని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఫైర్ అయ్యారు.

| SINGAM KUIL RED WEDNESDAY | | ROSA DEER PEARL WEDNESDAY | |
|---|---|---|---|
| DrawDate on:24/08/22 | | DrawDate on:24/08/22 | |
| DAY - SINGAM SERIES Dr No:149 | DAY - KUIL SERIES Dr No:149 | DAY - ROSA SERIES Dr No:149 | DAY - DEER SERIES Dr No:149 |
| 1st Prize Rs.100000/- 427368 | 1st Prize Rs.100000/- 125652 | 1st Prize Rs.100000/- 539687 | 1st Prize Rs.100000/- 386724 |
| 2nd Prize Rs.7000/- 42812 | 2nd Prize Rs.7000/- 05229 | 2nd Prize Rs.7000/- 18064 | 2nd Prize Rs.7000/- 44896 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36421 49762 51548 67435 72333 | 04251 16562 17437 49934 51672 | 09668 14343 15507 15997 31005 | 21660 23830 41976 43968 57863 |
| 83171 84134 84475 97498 99744 | 63462 66383 75863 81289 90931 | 31667 38075 42671 49457 99197 | 61174 68979 77684 89410 94680 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0839 1256 2636 3236 4112 4919 5136 | 0763 1812 2241 3553 5991 6329 7095 | 0624 0918 3641 4880 4968 5859 6021 | 0183 0324 1255 3545 3586 3898 5563 |
| 5335 6661 7687 | 7589 7699 8472 | 7766 8056 8267 | 6257 6933 8255 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0366 0633 1836 2042 2159 4257 6081 | 2920 5239 5418 6203 6961 7347 7376 | 2029 2924 4018 4341 4470 4822 5995 | 0642 1150 1439 1973 3331 5490 6606 |
| 7352 7524 8878 | 7927 8294 9261 | 6285 6581 7752 | 7131 8198 8964 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1489 2861 4145 6196 7350 8969 | 0005 1217 3005 4720 6325 7268 8813 | 0228 1212 3091 4178 5771 7547 9109 | 0076 1464 2921 4284 6110 7669 8941 |
| 0116 1567 2879 4159 6234 7400 8998 | 0103 1425 3020 4859 6381 7457 8815 | 0229 1561 3154 4490 5797 7678 9140 | 0087 1488 3059 4324 6138 7835 9050 |
| 0165 1620 2892 4672 6308 7601 9099 | 0183 1476 3050 4868 6389 7595 8919 | 0235 1683 3194 4554 5914 7698 9440 | 0099 1633 3103 4429 6209 7853 9084 |
| 0226 1651 3173 4787 6372 7643 9136 | 0230 1533 3079 5028 6391 7640 9148 | 0367 1805 3286 4619 6352 7704 9454 | 0475 1637 3134 4722 6380 7882 9090 |
| 0303 1656 3384 4907 6453 7758 9203 | 0346 1624 3098 5224 6404 7825 9164 | 0469 1947 3357 4663 6418 7822 9503 | 0587 1750 3175 4861 6647 8001 9097 |
| 0470 1684 3456 4910 6473 7845 9327 | 0622 1778 3137 5255 6453 7860 9312 | 0513 1970 3375 4800 6445 7845 9623 | 0745 2002 3215 5279 6687 8165 9126 |
| 0481 1746 3540 4982 6547 7861 9411 | 0729 1875 3262 5290 6772 7887 9323 | 0523 1971 3518 4841 6607 8154 9675 | 0762 2010 3337 5433 6726 8221 9272 |
| 0489 1943 3549 5371 6679 8252 9441 | 0802 2049 3568 5341 6779 7912 9353 | 0651 1976 3617 5024 6658 8236 9828 | 0785 2443 3367 5543 6813 8312 9411 |
| 0537 2092 3557 5459 6696 8256 9583 | 0845 2088 3635 5471 6783 7961 9377 | 0692 2060 3622 5062 6729 8491 9842 | 0856 2475 3410 5666 6855 8315 9921 |
| 0573 2122 3724 5480 6865 8287 9770 | 0881 2212 3767 5731 6857 8065 9468 | 0695 2287 3636 5082 6883 8917 9982 | 0903 2673 3469 5726 6868 8342 9952 |
| 1028 2264 3749 5529 6989 8417 | 1037 2245 3789 5792 6924 8203 | 0882 2292 3659 5253 7144 9036 | 1073 2767 3519 5773 6893 8521 |
| 1244 2360 4011 5669 7026 8730 | 1133 2270 3991 5820 6987 8287 | 0890 2311 3671 5336 7176 9055 | 1105 2831 3562 5956 6901 8647 |
| 1321 2421 4042 5811 7144 8832 | 1170 2524 4194 5829 7056 8621 | 0962 2404 3912 5441 7247 9066 | 1204 2856 3576 5962 7086 8727 |
| 1371 2463 4056 5853 7276 8897 | 1174 2559 4509 5933 7089 8654 | 1034 2754 3955 5510 7282 9087 | 1261 2869 3619 5983 7154 8848 |
| 1478 2538 4115 6060 7286 8929 | 1209 2566 4676 6227 7217 8664 | 1140 3064 4036 5561 7474 9096 | 1281 2903 4125 5989 7234 8890 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY | | NALLANERAM MANI FORTUNE WEDNESDAY | |
|---|---|---|---|
| DrawDate on:24/08/22 | | DrawDate on:24/08/22 | |
| DAY - THANGAM SERIES Dr No:149 | DAY - VAIRAM SERIES Dr No:8 | DAY - NALLANERAM SERIES Dr No:149 | DAY - MANI SERIES Dr No:8 |
| 1st Prize Rs.100000/- 621486 | 1st Prize Rs.50000/- 445973 | 1st Prize Rs.50000/- 153190 | 1st Prize Rs.50000/- 413374 |
| 2nd Prize Rs.7000/- 87355 | 2nd Prize Rs.7000/- 17518 | 2nd Prize Rs.7000/- 92524 | 2nd Prize Rs.7000/- 77522 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12966 19623 40288 55431 64173 | 12190 17046 24828 33305 34373 | 15951 25044 44682 49103 53908 | 01133 13062 24336 26719 26892 |
| 83174 86424 88585 92520 99389 | 44928 65275 86043 86853 87356 | 55158 60808 71444 78603 80032 | 27883 33087 37765 72573 91131 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0024 1806 2080 2088 2202 2879 4648 | 2540 3193 6495 7440 7671 8478 8503 | 0683 2860 3521 4268 4655 5337 7676 | 0450 0495 1664 2003 3874 4733 7431 |
| 5281 7719 8885 | 9022 9406 9565 | 8502 8608 9366 | 7874 8677 8699 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1964 1968 2371 2476 3135 4858 6883 | 1748 2652 3499 5981 8739 9056 9106 | 0432 0963 0992 3818 3927 4275 4941 | 1616 1853 2286 3540 4339 4702 5004 |
| 8264 8384 8653 | 9291 9490 9714 | 6033 8727 9045 | 6021 8415 8708 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 1850 3645 4951 5722 7680 8945 | 0055 1675 2768 4645 6268 7926 9284 | 0020 1371 2753 4390 5644 7360 8580 | 0188 1935 2984 4346 5667 6855 8794 |
| 0536 1919 3772 5038 5742 7722 9035 | 0058 1739 2953 4863 6476 7996 9285 | 0026 1738 2826 4453 5974 7383 8630 | 0322 1991 3012 4683 5905 7012 8981 |
| 0699 1960 3878 5192 5804 7847 9069 | 0113 1781 2955 5122 6479 8015 9358 | 0047 1768 2877 4499 6030 7399 8666 | 0329 2197 3090 4711 5912 7019 9018 |
| 0921 2186 3965 5207 5831 7894 9211 | 0244 1803 2980 5180 6691 8122 9424 | 0277 1769 2928 4814 6048 7438 8722 | 0347 2225 3262 4753 5957 7203 9085 |
| 0994 2610 4204 5215 5862 8091 9347 | 0277 1836 3269 5238 6711 8274 9454 | 0452 1822 3491 4816 6074 7500 8829 | 0381 2226 3312 4974 5999 7214 9213 |
| 1019 2614 4231 5288 6200 8117 9371 | 0373 2200 3276 5243 6735 8290 9475 | 0497 1924 3642 4906 6175 7532 8852 | 0420 2297 3340 5028 6056 7279 9216 |
| 1174 2770 4261 5298 6648 8168 9439 | 0703 2261 3352 5364 7014 8348 9709 | 0541 1958 3714 4980 6299 7549 8895 | 0536 2451 3344 5044 6065 7492 9661 |
| 1323 2980 4349 5442 6669 8201 9445 | 0897 2272 3418 5386 7192 8356 9864 | 0642 2026 3734 5016 6449 7561 9114 | 0734 2508 3385 5126 6107 7671 9813 |
| 1327 2997 4354 5465 6874 8273 9545 | 0922 2365 3434 5397 7390 8420 9899 | 0677 2066 4074 5046 6723 7589 9273 | 0739 2603 3453 5153 6342 7923 9864 |
| 1333 3011 4442 5470 6887 8327 9588 | 1063 2374 3650 5606 7394 8458 9980 | 0689 2082 4104 5157 6739 7746 9736 | 0992 2727 3697 5232 6536 8308 9873 |
| 1365 3083 4508 5483 6907 8414 | 1164 2514 3891 5780 7486 8765 | 0746 2121 4146 5254 6947 7919 | 1200 2743 3712 5281 6554 8421 |
| 1432 3368 4534 5499 7014 8473 | 1188 2605 4545 5820 7539 8772 | 0968 2159 4155 5277 6948 8024 | 1386 2762 3723 5302 6601 8506 |
| 1671 3467 4599 5506 7077 8613 | 1426 2616 4548 5906 7583 8800 | 1166 2224 4243 5433 7000 8191 | 1625 2822 3940 5491 6654 8539 |
| 1755 3631 4661 5609 7161 8685 | 1632 2624 4549 6080 7663 8874 | 1233 2519 4270 5488 7097 8193 | 1651 2893 3955 5584 6683 8604 |
| 1772 3635 4845 5615 7332 8844 | 1673 2722 4616 6222 7889 8940 | 1364 2576 4297 5499 7145 8320 | 1912 2936 4194 5662 6819 8789 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY | | SWARNALAXMI LION EMERALD WEDNESDAY | |
|---|---|---|---|
| DrawDate on:24/08/22 | | DrawDate on:24/08/22 | |
| DAY - KUMARAN SERIES Dr No:149 | DAY - VISHNU SERIES Dr No:149 | SWARNALAXMI SERIES Dr No:149 | DAY - LION SERIES Dr No:8 |
| 1st Prize Rs.50000/- 647361 | 1st Prize Rs.50000/- 842294 | 1st Prize Rs.50000/- 241850 | 1st Prize Rs.50000/- 527757 |
| 2nd Prize Rs.7000/- 33768 | 2nd Prize Rs.7000/- 63993 | 2nd Prize Rs.7000/- 85372 | 2nd Prize Rs.7000/- 62366 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01931 03873 43694 58353 59345 | 03377 14301 45578 51807 53390 | 17477 28359 28759 39161 41565 | 16179 27556 38357 49624 51473 |
| 66613 66919 68226 76695 77399 | 57743 74432 79048 81973 91814 | 52845 63911 74449 85500 96175 | 62720 73255 73862 84590 95924 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1046 2443 2940 4706 6096 6996 7149 | 0749 0934 1830 2602 3635 4550 6731 | 0986 1760 2115 3352 5912 6004 6445 | 1318 1853 2540 2668 3743 4374 7442 |
| 7801 8203 8743 | 7272 9400 9615 | 8178 8669 8893 | 7864 9473 9653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1390 1783 2594 3550 3854 5705 5968 | 0918 2342 2680 3843 5025 6221 6661 | 0140 0357 2453 4416 6267 7040 7807 | 0062 1562 3195 3832 4439 4676 5319 |
| 6700 7433 7839 | 8152 8631 9825 | 7869 8044 9870 | 7534 8458 8916 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1888 3425 4960 5738 7268 8848 | 0005 0992 2669 4115 5977 8103 9183 | 0018 1871 2941 4754 6398 7448 9287 | 0072 2973 4275 5324 6717 8257 8969 |
| 0088 1940 3439 5005 5768 7294 8862 | 0180 1050 2732 4218 6115 8183 9233 | 0034 1896 3120 4757 6434 7701 9322 | 0411 3182 4332 5339 6784 8328 9110 |
| 0124 2027 3462 5012 6000 7327 8889 | 0184 1068 2791 4376 6139 8251 9307 | 0105 2028 3215 4770 6463 7705 9564 | 0662 3299 4464 5382 6897 8366 9121 |
| 0149 2154 3604 5097 6023 7513 9058 | 0253 1341 2798 4589 6577 8305 9419 | 0148 2051 3364 4979 6466 7900 9667 | 0724 3376 4560 5441 6939 8456 9229 |
| 0796 2164 3752 5160 6035 7553 9073 | 0357 1671 2873 4702 6656 8366 9427 | 0272 2074 3436 5075 6476 7952 9690 | 0782 3643 4572 5549 6975 8492 9299 |
| 1236 2299 4094 5163 6116 7560 9339 | 0402 1794 2953 4753 6962 8391 9517 | 0561 2277 3778 5097 6623 8048 9698 | 1048 3645 4663 5659 7217 8495 9313 |
| 1293 2320 4157 5168 6315 7609 9465 | 0409 1798 3021 4757 7025 8463 9573 | 0597 2290 3874 5140 6667 8079 9734 | 1067 3887 4670 5751 7776 8501 9430 |
| 1323 2357 4213 5386 6494 7695 9470 | 0503 1910 3029 5001 7197 8501 9686 | 0630 2321 3920 5204 6780 8674 9749 | 1164 4065 4780 5898 7792 8523 9499 |
| 1396 2501 4468 5421 6514 7859 9577 | 0519 1995 3324 5159 7270 8925 9697 | 0675 2336 4015 5207 6854 8840 9851 | 1571 4073 4827 6289 7891 8582 9617 |
| 1468 2544 4522 5450 6553 8122 9881 | 0521 2105 3403 5186 7309 9053 9741 | 0711 2540 4032 5545 7034 8903 9939 | 1705 4086 4837 6308 7989 8600 9976 |
| 1548 2641 4634 5491 6736 8161 | 0538 2323 3478 5270 7336 9060 | 0824 2550 4131 5612 7086 8910 | 2365 4165 4844 6349 8000 8608 |
| 1607 3095 4739 5581 6832 8330 | 0738 2477 4018 5440 7428 9091 | 0841 2696 4213 5697 7094 9024 | 2524 4179 5021 6361 8095 8648 |
| 1635 3276 4784 5595 6881 8481 | 0742 2542 4033 5541 7568 9153 | 1078 2703 4415 6102 7330 9247 | 2663 4204 5105 6417 8129 8651 |
| 1638 3342 4789 5617 6937 8580 | 0884 2583 4065 5550 7638 9168 | 1153 2708 4578 6240 7402 9269 | 2722 4220 5208 6620 8201 8716 |
| 1808 3379 4855 5693 7153 8730 | 0987 2608 4095 5666 7804 9180 | 1295 2811 4657 6292 7413 9283 | 2798 4245 5216 6622 8246 8825 |

# నెగ్గిన నితీష్

≫జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్‌డిఎ నుండి వైదొలగిన నితీష్‌కుమార్ లాలూప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ఆర్జెడీతో చేతులు కలిపి తిరిగి మహాఘట్‌బంధన్‌తో అధికారంలోకి వచ్చారు. విశ్వాసపరీక్షలో కుమార్‌కు 160 ఓట్లు లభించాయి. 243మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత విశ్వాసపరీక్షలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంది. విశ్వాస పరీక్ష అనంతరం డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్ మాట్లాడుతూ మా భాగస్వామ్యం ఒక చరిత్రాత్మక సంఘటన అనిఅన్నారు. ఇకపై ఎప్పటికీ ముగింపు ఉండదని, ఇన్నింగ్స్ చరిత్రకెక్కుతుందని అన్నారు. సుదీర్ఘకాలం మా భాగస్వామ్యం కొనసాగుతుందని, ఎవ్వరూ బైటకు వెళ్లబోరని తేజస్వి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా బిజెపి తారాకిశోర్‌ప్రసాద్‌మాట్లాడుతూ నితీష్‌కుమార్ రాజకీయ ప్రతిష్టను కోల్పోయారని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ రాజీనామాచేయడంతో డిప్యూటీ స్పీకర్ మహేశ్వరి హజారి విశ్వాసపరీక్ష ప్రక్రియను నిర్వహించారు. విశ్వాసపరీక్షకు కొన్ని గంటల ముందే ఆర్‌జెడి నేతల ఇళ్లు ఆఫీసులు, ఇతర కీలకప్రాంతాలపై సిబిఐ దాడులునిర్వహించింది. ఉద్యోగానికి భూమి అన్న కుంభకోణం తెరపైకి తెచ్చిన ఉదంతంలో లాలూ యాదవ్ హయాంలో ఈ భారీ కుంభకోణంపై సునీల్‌సింగ్, సుభోధ్ రాయ్, డా.ఫైజ్ అహ్మద్, అఫ్జాక్ కరీమ్‌ల ఇళ్లపై సోదాలుజరిగాయి. ఈ సంఘటనపైనే తేజస్వి అసెంబ్లీలో బిజెపికి గట్టి కౌంటర్ ఇచ్చారు. దేశంలో ఉన్న స్థిరాస్తులన్నీ తేజస్వియాదవ్‌కు చెందినవిగానే భావిస్తున్నారా అని ప్రశ్నించారు. రైల్వేలను లాభదాయక స్థితికి తెచ్చిన మంత్రి ఇపుడు కేసులు ఎదుర్కొంటున్నారని, ఇపుడు ఎవరైతే రైల్వేలను అమ్మేస్తున్నారో వారికి ఏమీ కాదని అన్నారు.

# ప్రత్యేక ఆర్థిక ఉప ప్రణాళిక

≫ తంగా అమలు చేయాలన్నారు..ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు.మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు.మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వారిలోని నిపుణతను గుర్తించడం జరుగుతుందన్నారు.,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు సేవలను వినియోగించుకోవాలన్నారు.వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని సమావేశంలో అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.రా ష్ట్రంలో మనం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక్కటి తక్కువ కాకుండా 33 వరకు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తున్న విషయంపై వారికి అవగాహన కలిగించాలన్నారు.కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.ప్రాధాన్యతగా తీసుకుని విశ్వవిద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు.నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాల న్నారు. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు.రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు,ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సీఎం జగన్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.ఇందులో భాగంగా వారికి ఆర్థికంగాను,సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు.వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.విద్యా,వైద్య,.ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు.తమ ప్రభుత్వం ఈ రెండేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు.అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోంగార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు.ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు.నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.

ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు.

అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సిఎం జగన్మోహనరెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో జాప్యంగా ఉండకూడదన్నారు.

కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి,అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు.విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. విద్యా, వైద్యం, సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మైనార్టీలకు స్థానిక సంస్థల్లోను,నామినేటేడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

## వారం - వర్జ్యం

**25-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ

త్రయోదశి ఉ.9-24; పుష్యమి సా.4-21

వర్జ్యం లేదు

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**వృషభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనులు వాయిదా.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంయమనం పాటించడం మంచిది.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కన్య:** వ్యాపారులకు మొండి బకాయిలు వసూలు. మిత్రులను కలుసుకుంటారు.

**తుల:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు పోటీ ఉంటుంది. ఉద్యోగంలో బాధ్యతలధికం.

**ధనుస్సు:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వాహన ప్రాప్తి.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు పూర్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'లేపాక్షి' వ్యవహారంపై ప్రభుత్వం నోరు విప్పాలి

## వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏమైంది?

## భూముల స్వాహాకే పథకాల రూపకల్పన

## బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు




బుధవారం మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు

**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరిట సేకరించిన వేలాది ఎకరాలను అక్రమ మార్గంలో చేజిక్కించుకునేందుకు 'కొందరు' ప్రభుత్వ పెద్దలు యత్నిస్తున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నోరు తెరవక పోవడంపై చిత్రంగా ఉందని భారతీయ జనతాపార్టీ సీనియర్‌నేత, రాజ్య సభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు ఆరోపించారు. బుధవారం నగరపార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అతి తక్కువ ధరకు రైతుల నుంచి సేకరించిన వేలాది ఎకరాలు నేడు లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తి అని, దీన్ని నిబంధనలకు విరుద్ధంగా సొంతవారికి కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 4200వందల ఎకరాలను కేవలం 500 కోట్లకే ఒక ప్రైవేటు సంస్థ చేజిక్కించుకుందంటే అందుకు ప్రభుత్వ సహకారం తప్పక ఉందన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్‌చేశారు. బెంగుళూరుకు అత్యంత సమీపంలోని విలువైన భూములను అడ్డగోలుగా కాజేసే చర్యలకు ప్రభుత్వ అండదండలున్నాయన్నారు.

వైజాగ్- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వ్యవహారం ఇంత వరకూ దిక్కూదివానా లేదని వాపోయారు. ప్రాజెక్టుల పేరుతో రైతులనుంచి భూములను సేకరించి సొంత నేతల స్వప్రయోజనాలకై మళ్లించుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి చెందిన ఓ ఎమ్మెల్యే కొడుకు లేపాక్షి భూములు తీసుకున్న సదరు సంస్థలో ఆరు నెలల కిందట డైరెక్టర్‌గా చేరారని, ఈ వ్యవహారంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్‌సిఎల్‌టితో సంప్రదించి వివరాలు ఆరాతీస్తానని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలుగు రాష్ట్రాల్లోని అధికార పార్టీ నేతల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. నిబంధనలు తుంగలోకి తొక్కారని ఢిల్లీ చీఫ్ విజిలెన్స్ విభాగం నిర్ధారించిందని ఆయన వివరించారు. దీనిపై ఇంత వరకూ ఢిల్లీ ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ కుంభకోణాలు బయటపడినా తెలుగు రాష్ట్రాల్లోని నేతల పాత్ర నేడు స్పష్టమవుతోందని ఆయన మండిపడ్డారు. ఇప్పటి వరకూ గంజాయి అక్రమ రవాణాలో ఏపీ ప్రాత బహిర్గతం అయిందని నేడు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆంధ్ర, తెలంగాణా అధికార పార్టీ నేతల పాత్ర సుస్పష్టమైందని ఆయనఆరోపించారు. విశాఖ జిల్లాలో అధికార పార్టీ చర్యలు శృతి మించాయని మండిపడ్డారు.

రాష్ట్రేతరులకు చెందిన ఓట్లను నిబంధనలకు విరుద్ధంగా రద్దుచేశారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరామని అందుకు చర్యలు మొదలయ్యాయన్నారు. ఉద్దేశ పూర్వకంగా చేసినట్టు రుజువైన నేపథ్యంలో దిద్దు బాటు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను హెచ్చరించారు. ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ యువ సంఘర్షణ సభ పెద్ద ఎత్తున విజయవంతమైందన్నారు. దక్షిణాధి రాష్ట్రాల్లో పట్టు సాధించుకోబోతున్నామన్నారు. సెప్టెంబరు 25 కల్లా బూత్ స్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఇందులోభాగంగా 'విస్తారకులు'లను నియమించనున్నామన్నారు. రాష్ట్రంలోని వైయస్సార్‌సీపీ పాలనలో పెద్ద ఎత్తున భూ కుంభకోణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అనునాయులకు వేలాది ఎకరాల విలువైన భూములను ధారాదత్తంచేస్తున్నారని ఆరోపించారు. వైజాగ్-చెన్నై కారిడార్ ప్రాజెక్టు మూలన చేరిందని దీని కోసం సేకరించిన భూములపై ప్రభుత్వ పెద్దల కళ్ళు పడ్డాయన్నారు.

ఇప్పటికే కాకినాడ సేజ్‌కు సంబంధించిన భూములను అరబిందో సంస్థకు కట్టబెట్టారని ఆరోపించారు. విశాఖలోని భూములపై 22ఎ నిబంధనలను తొలగించేవరకూ తమ పార్టీ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దీనిపై కార్యా చరణ సిద్ధం చేస్తున్నామన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ లేపాక్షి భూకుంభకోణంపై రాష్ట్రగవర్నర్ దృష్టి సారించాలని, సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మకు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ యార్లగడ్డ

# పాలనా భాషగా తెలుగు అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్త ప్రతినిధి:** పాలనా భాషగా తెలుగును అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాలానుగుణంగా తగిన ఆదేశాలు జారీ చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. జీవో 40లో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తెలుగు భాషను పాలనా భాషగా అమలు చేసే విషయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తగిన ఆదేశాలు జారీచేయాలని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కోరారు. ఆ మేరకు ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మకు వినతి పత్రాన్ని బుధవారం అందజేసారు. ఇందుకు స్పందించిన సమీర్‌శర్మ మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించే విషయంలో ప్రభుత్వం ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పాలనా భాషగా తెలుగును అమలు చేయాలని కచ్చితమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ బోధనా భాషకు,పాలనా భాషకు తేడా ఉందని తెలిపారు. ఇకపై ఏపీ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ద్వారా తెలుగు అధికార భాషగా అమలు జరుగుతున్న తీరును డివిజనల్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రమం తప్పకుండా సమీక్షిస్తామన్నారు. శాస్త్ర, సాంకేతిక , న్యాయపరిపాలనా రంగాల్లో, ఇతరభాషల్లో వస్తున్న పారిభాషిక పదాలకు తెలుగులో ప్రత్యామ్నాయ పదాలను తయారు చేసుకోవడానికి కార్యచరణ సిద్ధం చేస్తామన్నారు.

# శేషాచలంలో ఇక సంప్రదాయ మొక్కలు

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే విస్తారంగా వ్యాపించి ఉన్న శేషాచలం అటవీప్రాంతంలో ప్రధానంగా తిరుమల అడవుల్లో వృక్షసంపదను, జీవ వైవిధ్యాన్ని పజరిరక్షించేందుకు సంప్రదాయ మొక్కలు పెంచాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇప్పటికే తిరుమల కొండ విస్తరించిన అటవీప్రాంతంలో అకేషియా(తుమ్మ) చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వేలాది ఎకరాల్లో విస్తరించిన శేషాచలం అటవీప్రాంతంలో భూ సారాన్ని పెంచి, సంప్రదాయ మొక్కలు పెంచేందుకు పనులు వేగవంతం చేస్తున్నారు. ఇప్పటికే తిరుమల అడవుల్లో మోడల్ ప్రాజెక్టుగా ఒక హెక్టార్‌లో అకేషియా చెట్లను తొలగించి సంప్రదాయ మొక్కలను పెంచుతున్నారు. ఈ ప్రాజెక్టును క్రమంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలకొండను వీక్షించడానికి ఎప్పుడూ పచ్చగా ఉన్నా అకేషియా చెట్లవల్ల పర్యావరణ పరిరక్షణతోబాటు భూసారం కూడా దెబ్బతింటోందని పర్యావరణ శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అకేషియా చెట్లను పూర్తిగా తొలగించేందుకు ఆరునెలల క్రిందట ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యాచరణ అమలుచేసి పనులు చేపట్టేందుకు టిటిడి అటవీశాఖ ముందుకు వచ్చింది. ఇప్పటికే వేలాది హెక్టార్లలో విస్తరించి వున్న అకేషియా చెట్లను తొలగించే పనులు మరింత త్వరగా పూర్తిచేసేలా చూస్తున్నారు. ఈ విషయంపై బుధవారం ఉదయం తిరుమల తిరుపతి పరిపాలన భవనంలో ఇఓ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు,అటవీశాఖ సిబ్బందితో కలసి సమీక్షించారు.



# ప్రేక్షకులు మెచ్చేలా చిత్రం

## ఐక్యూచిత్రం నిర్మాణం విజయవంతం

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** సమాజ పరిస్థితులను బేరీజువేసుకుంటూ సామాన్య ప్రేక్షకులు మెచ్చేలా ఐక్యూచిత్రం నిర్మాణం జరిగిందని నిర్మాత కాయగూరల లక్ష్మీపతి తెలిపారు. ఐక్యూచిత్రం పూర్తికావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదర్శనానికి బుధవారం ఉదయం చిత్రం యూనిట్ నటుడు సాయిచరణ్, నటి పల్లవి, కథ రచయిత పోలూరు ఘటికాచలం, దర్శకుడు జిఎల్‌బి శ్రీనివాస్, కాయగూరల శ్రీనివాసులు, రాయల్‌మురళీమోహన్, ప్రొడక్షన్ మేనేజర్ శీలం శ్రీనివాస్ తదితరులు తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ చిత్రం స్వామివారి ఆశీస్సులతో విజయవంతంగా నిర్మాణం పూర్తిచేసుకుందని తెలిపారు.

# నేడు కృష్ణా జిల్లాలో సిఎం పర్యటన

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలో ఈ నెల 25న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పర్యటించనున్నారు. మంత్రి జోగి రమేష్ నియోజకవర్గం పెడనలో సిఎం జగన్ వైఎస్సార్ నేతన్న నేస్తం నాలుగోవ విడుత పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. లబ్దిదారుల ఖాతాల్లో నగదును సిఎం జగన్ అక్కడ నుంచే కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేస్తారు. లబ్దిదారులతో ఈ సందర్భంగా సిఎం లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం గ్రామదర్శిని కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభిస్తారు. సంక్షేమ కార్యక్రమాల అమలుపై గ్రామ సచివాలయంలో పరిశీలన చేస్తారు. అనంతరం సమీపంలోని పెడన-బంటుమిల్లి రోడ్డుకు చేరకుంటారు. అక్కడ జరిగే బహిరంగసభలో సిఎం జగన్ పాల్గొంటారు.

# తిరుమల కొండలు కిటకిట!

## •సర్వదర్శనానికి 16గంటలు •గదుల కోసం సామాన్యుల తంటాలు



**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** 'పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం' అనే రీతిలో కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న దర్శనానికి సామాన్యభక్తుల రద్దీ పెరిగిన వేళ ప్రముఖుల పర్యటన కూడా తోడవడంతో అటు దర్శనానికి 16గంటలపైగానే నిరీక్షిస్తున్నారు. మరోవైపు బుధవారం ఉదయం 7గంటలకే తిరుమలకు చేరుకున్న సామాన్యభక్తులు గదుల కోసం గంటలుగంటలు నిరీక్షిస్తున్నా మధ్యాహ్నానికి ఒక గది దొరకడం గగనంగా మారింది. తిరుపతిలో రెండురోజులు జరిగే జాతీయ కార్మిక సదస్సుకు కేంద్ర,పలు రాష్ట్రాల కార్మికశాఖ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, సీనియర్ అధికారులు వారివారి కుటుంబసభ్యులతో బుధవారం సాయంత్రానికి పలువురు ప్రముఖులు చేరుకున్నారు. ఈ రెండురోజులు తిరుమలలో ప్రముఖుల కోసం సుమారుగా వందగదులు ముందస్తుగా రిజర్వుచేశారు. ఇక మిగిలిన గదుల్లో టిటిడి పాలకమండలి పెద్ద సంఖ్యలో సిఫార్సులేఖలు తీసుకువచ్చిన వారికి, ఇతరత్రా ప్రముఖులకు గదులు కేటాయింపుకే టిటిడి వసతి కల్పనవిభాగంకు సమయం సరిపోయింది. సామాన్యభక్తుల వసతిపై వసతికల్పన విభాగం అధికారులు పట్టుసాధించలేకపోతున్నారు. ప్రముఖుల కోసం పద్మావతి విచారణ కార్యాలయం పూర్తిగా గదులు కేటాయించారు. ఈ నేపథ్యంలో తిరుమలకు సామాన్యభక్తులు కూడా పోటెత్తారు. బుధవారం సాధారణరోజు అయినా భక్తులు విపరీతంగా ఉన్నారు. బుధవారం మధ్యాహ్నానికి సుమారుగా లక్షమంది వరకు భక్తులు వుంటారని అంచనా. సర్వదర్శనానికి ఉదయం 7గంటలకు వైకుంఠమ్‌లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి వెలుపల రెండు కిలోమీటర్లు టిబిసి కాటేజీల వరకు చేరారు. ఈ రద్దీ సాయంత్రానికి మరింత పెరిగింది.

ఉదయం కొంతసేపు జోరువానకురిసినా భక్తులు ఏమాత్రం చలించలేదు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలోనే నిలబడ్డారు. ఓ వైపు లక్షమందిభక్తులు తిరుమలకు చేరుకుని అటు దర్శనానికి, ఇటు గదుల కోసం పడిగాపులు కాస్తున్నారు. సహజంగానే సామాన్యభక్తుల రద్దీ పెరిగితే విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దుచేయడం పరిపాటి. అలాంటిది తప్పనిసరి పరిస్థితుల్లో భారీగా ప్రముఖులు గురు, శుక్ర, శనివారాలు మూడురోజులు తిరుమలలో బసచేసి, వెంకన్నను దర్శించుకోనున్నారు. అందుకు తగ్గట్లు టిటిడి అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. సాయంత్రం కూడా సిఆర్ఓ విచారణ కార్యాలయం, ఎంబిసి ప్రాంతాల్లో భక్తులు గదుల కోసం పడిగాపులు కాస్తున్నారు.

**భారీగా తరలివచ్చిన భక్తులు:**

పవిత్రమైన శ్రావణమాసంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మోక్షం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇదే నమ్మకంతో భారీగా తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు. వారాంతంరోజుల్లోనేగాక సాధారణరోజుల్లోనూ లక్షమంది వరకు భక్తులురావడం విశేషం. భారీగా భక్తులు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. పెరిగిన భక్తులతో సాధారణ సర్వదర్శనానికి బుధవారం ఉదయం 7గంటల సమయానికి 16గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో నాలుగైదుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు, పాలు, టీ సేవలందిస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు 58వేలమంది భక్తులకు ముహాలఘు దర్శనం చేయించారు.

# 'కళాజాత బకాయిలు చెల్లించండి'

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా నియమితులైన ఉమ్మడి 13 జిల్లాల కోఆర్డినేటర్స్ బుధవారం విజయవాడలో తమకు రావలసిన కళాజాత బకాయిలు రూ.12కోట్లు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కళాజాత కోఆర్డినేటర్ ఎల్ఆర్.కృష్ణబాబు తెలిపారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. జిల్లా సాంస్కృతిక శాఖ ద్వారా ఉమ్మడి 13 జిల్లాల్లో ప్రభుత్వ పథకాలపై కళాజాత కార్యక్రమాలను నిర్వహించిన కళకారులకు రూ.12కోట్లు పాత బకాయిలు విడుదల కావలసి ఉందన్నారు. 2018ఆగస్టు నుంచి 2019 ఫిబ్రవరి వరకు ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రచార కళాజాత నిర్వహించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల మంది కళాకారులు ఈ కళాజాతలో తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని నిర్వహించారన్నారు. ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకుండా కొత్త సాంస్కృతిక కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్నారన్నారు. ఇది చాలా అన్యాయమని, ఇది కళాకారులను మోసగించడమేనన్నారు. 13 జిల్లాల కోఆర్డినేటర్స్ విజయవాడలో అధికారులను నిలదీశామన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి, సాంస్కృతిక శాఖ మంత్రి కల్పించుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నామని తెలిపారు. ఎంతో దుర్భర స్థితిలో ఉన్న ఈ నిరుపేద కళాకారులను ఆదుకోవాలని కోరామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఎల్ఆర్.కృష్ణబాబు తెలిపారు.

## చెత్త పన్ను కట్టలేదని అపార్ట్‌మెంట్‌లో

# చెత్త వేసిన కార్పొరేషన్ సిబ్బంది

**విజయనగరం, ఆగస్టు 24, ప్రభాత వార్త :** చెత్త పన్ను కట్టలేదని నెలరోజులు నుంచి చెత్తను తీసుకుని వెళ్లకుండా బయట డస్ట్‌బిన్‌లో వేసిన చెత్తను మరలా తీయించి అపార్ట్‌మెంట్‌లో వేయించడంపై అమత అపార్ట్‌మెంట్ వాసులు మున్సిపల్ సిబ్బంది చర్యలపై మండిపడ్డారు. ఇదేమిటని ప్రశ్నించిన అపార్ట్‌మెంట్ అసోసియేషన్ కార్యదర్శి యుఎస్ రవికుమార్‌తో గొడవకు దిగారు. ఆయన ఫోన్‌ను నేలకేసి కొట్టారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి అపార్ట్‌మెంట్ ముందు ధర్నా నిర్వహించారు.

ధర్నాను ఉద్దేశించి పట్టణ పౌర సంక్షేమసంఘం నాయకులు టి.వి.రమణ మాట్లాడుతూ చెత్త పన్ను కట్టలేదని ఇంట్లో చెత్త వేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు చెత్త పన్ను బలవంతం కాదని ప్రకటిస్తుంటే మరో వైపు సిబ్బంది అత్యుత్సాహం చూపించడం చెత్తను అపార్ట్‌మెంట్‌లో వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. చెత్తను ఇంట్లో వేయడం సరి కాదని, వెంటనే తొలగించే చర్యలు చేపట్టకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



అనంతరం అపార్ట్‌మెంట్ కార్యదర్శి యుఎస్ రవి కుమార్ మాట్లాడుతూ తాము చెత్త పన్ను కట్టలేదని నెల రోజుల నుంచి తమ అపార్ట్ మెంట్‌చెత్తను మున్సిపల్‌సిబ్బంది తీసుకెళ్లలేదన్నారు. బుధవారం ఉదయం సచివాలయం ఉద్యోగి మణికంఠ ఆధ్వర్యంలో వచ్చిన సిబ్బంది ఆయన ఆదేశాలు మేరకు బయట డస్ట్ బిన్‌లో ఉన్న చెత్తను అపార్ట్‌మెంట్‌లో వేశారన్నారు. ఇదే విషయాన్ని తాను నిలదీస్తే నాతో వాగ్వివాదానికి దిగి, చెత్తను అపార్ట్‌మెంట్‌లో వేస్తున్న దృశ్యాన్ని వీడియో తీస్తుంటే ఫోన్‌ను నేలకేసి కొట్టారని తెలిపారు. పన్ను చెల్లించేది లేదని మణికంఠపై చర్యలు తీసుకోకుంటే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# నాటుసారా తయారీని ఉపేక్షించే ప్రసక్తే లేదు : ఎస్పీ

## 10 మంది నాటుసారాదారులపై పిడి యాక్టు అమలు

## ఏలూరులో రూ.1.29 కోట్ల అక్రమ మద్యం బాటిళ్లు ధ్వంసం



ఏలూరులోని ఆశ్రం ఆసుపత్రి వద్ద అక్రమ మద్యాన్ని ధ్వంసం చేస్తున్న ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటుసారా తయారీ కేంద్రాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లాఎస్పీ ఎం.రాహుల్ దేవ్ శర్మ హెచ్చరించారు. ఏలూరు జిల్లాలోని ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్ల పరిధిలో వున్న 26 పోలీస్ స్టేషన్ల పరిధిలో 2021, 2022 సంవత్సరాల మధ్య నమోదైన 1,482 అక్రమమద్యం కేసుల్లో స్వాధీనం చేసుకున్న ఇతర రాష్ట్రాలకు చెందిన అక్రమ మద్యం బాటిళ్లను ఏలూరు నగరంలోని ఆశ్రం ఆసుపత్రి వద్ద గల జాతీయ రహదారి సమీపంలో ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన వాటిలో ఇతర రాష్ట్రాలకు చెందిన అక్రమ మద్యం (నాన్ డ్యూటీ పెయిడ్) 58,685 మద్యం బాటిళ్ళను, డ్యూటీ పెయిడ్ 2,550 బాటిళ్ళు కలిపి మొత్తం 61,235 మద్యం బాటిళ్ళను, 8,270.82 లీటర్ల నాటుసారాను అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఈ ధ్వంసం చేసిన మద్యం బాటిళ్ల విలువ మార్కెట్‌లో రూ.1 కోటి 29 లక్షలు వుంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంతరాష్ట్ర చెక్‌పోస్టుల, సరిహద్దు చెక్‌పోస్టులవద్ద ఇతర ప్రాంతాల్లో పోలీసు అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఈ మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారన్నారు. ఏలూరు జిల్లాలో నిరంతరం నాటుసారాకేంద్రాలు, రవాణాపై ఆకస్మికతనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నాటుసారాను అరికట్టేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు గిరిజనుల్లో చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. పోలీసు శాఖ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నేరస్తుల్లో పరివర్తన కలిగించేందుకు అనేక అవగాహన సమావేశాలు జరుపుతున్నామన్నారు. నాటుసారా నివారణ కోసం అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాటుసారా కేసులు అధికంగా నమోదైన ఏడుగురు ముద్దాయిలపై పిడి యాక్టు నమోదు చేశామని, మరో ముగ్గురిపై త్వరలోనే పిడి యాక్టు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రశాంతంగా వుండే గ్రామాల్లో నాటుసారా తయారీ, రవాణా ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నాటుసారా తయారీ, రవాణాను అరికట్టడానికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. నాటుసారాతయారీ, రవాణా సమాచారం తెలియజేయాలనుకునే ప్రజలు డయల్ 100, 9550351100, 8332959175 నెంబర్లకుతెలపాలని, అటువంటివివరాలు గోప్యంగా వుంచడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో నాటుసారా తయారీనే జీవనోపాధిగా ఎంచుకున్న 123 గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి ఆదేశాలపై పరివర్తన కార్యక్రమాలను పోలీస్ సిబ్బంది, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పథకాల ద్వారా జీవనోపాధి కల్పించే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విధంగా చర్యలు తీసుకోవడం వల్ల 88 గ్రామాల్లో నాటుసారాను అరికట్టగలిగామని మరో 35 గ్రామాల్లో కూడా ప్రజలకు పూర్తి అవగామన కల్పించి వారిలో పరివర్తన తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ శర్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా ఏఎస్పీ, ఎస్ఇబి ఇన్‌ఛార్జి ఏఎస్పీ కె.చక్రవర్తి, ఎస్ఇబి సూపరింటెండెంట్ అరుణ కుమారి, ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్పీ పైడేశ్వరరావు, జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జి డిఎస్పీ కెవి.సత్యనారాయణ, పోలవరం డిఎస్పీ లతా కుమారి, నూజివీడు డిఎస్పీ బి.శ్రీనివాసులు, ఎస్ఇబి సిఐ బి.వెంకటేశ్వరరావు, జిల్లా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిఐ ధనరాజు, ఏలూరు వన్‌టౌన్ సిఐ బి.ఆదిప్రసాద్, ఏలూరు రూరల్ సిఐ దుర్గాప్రసాద్, నూజివీడు సిఐ అంకబాబు, కైకలూరు సిఐ నాయుడు, చింతలపూడి సిఐమల్లేశ్వరరావు, ఏలూరు ట్రాఫిక్ సిఐనాగరాజు, జిల్లాలోని అందరు సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఊబిలో చిక్కుకుని ముగ్గురి మృతి

**పులివెందుల, ఆగస్టు 24, ప్రభాతవార్త :** పులివెందుల మండలంలోని నామాలగుండు సమీపంలో ఉన్న నీటి ఊబిలో చిక్కుకుని ప్రొద్దుటూరుకు చెందిన ముగ్గురు యువకులు మృతిచెందారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని పోట్లదుర్తి ఎస్సీ కాలనీకి చెందిన గోపాల్‌దాస్(22), ప్రొద్దుటూరు మోడంపల్లెకు చెందిన తెల్లపాయల సంజీవకుమార్ (29), తెల్లపాయల బాలశేఖర్ (29) అనే యువకులు ఈతకు వెళ్లగా ఊబిలో చిక్కుకుని మృతి చెందారు. మంగళవారం ప్రొద్దుటూరు నుండి కదిరికి క్యాంపర్ వాహనంలో టైల్స్ తీసుకువెళ్లి అన్‌లోడ్ చేసి తిరిగి వస్తుండగా నామాలగుండు వద్ద వారు వాహనాన్నిఆపి నీటిలోకి దిగారు. అంతకుముందు తమ సెల్‌ఫోన్లలో రాతి బండలపై జారుతూ సెల్ఫీలుదిగారు. తమ సెల్‌ఫోన్లు, పర్సులు అన్నీ వాహనంలో ఉంచి వారు ఈతకు వెళ్లి అక్కడ ఊబిలో చిక్కుకుని మృతిచెందారు. ముగ్గురు యువకులు రాత్రి అయినా ఇంటికి రాక పోవడంతో వాహన యజమాని జీపీఎస్ ట్రాకర్ ద్వారా వాహనం నామాలగుండు ప్రాంతంలో ఉన్న దని గుర్తించి బుధవారం ఉదయం అక్కడికి చేరుకుని చుట్టుపక్కల పరిశీలించినా కనిపించలేదు. దీంతో వాహన యజమాని పోలీసులకు సమాచారం అందించారు.

ఎస్సై చిరంజీవి, డీఎస్పీ శ్రీనివాసులు పోలీసు, ఫైర్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈత కోసం వాగులో దిగి ఉంటాని గత ఈతగాళ్లను పిలిపించి ఊబి ఉన్న ప్రాంతంలో వెతికించగా.. మూడు మృతదేహాలు బయటపడ్డాయి. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు అందరినీ కలిచివేసింది.

భారతీయ ఆహార సంస్థ | ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
16-20, బారాఖంబా లేన్, న్యూఢిల్లీ-110001
Azadi Ka Amrit Mahotsav

**నియామక ప్రకటన**

దేశం యొక్క ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) దేశవ్యాప్తంగా విస్తరించియున్న అన్ని డిపోలు మరియు కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్దేశపరచబడిన అర్హతలు, వయస్సు, అనుభవం మొ॥లగు వానిని సంతృప్తిపరచు అభ్యర్థుల నుండి **మేనేజ్‌మెంట్ ట్రైనీలు/మేనేజర్లుగా** నియామకం కోసం **ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను** ఆహ్వానించుచున్నది.

1. FCI వెబ్‌సైటు యొక్క ప్రధాన పేజీ క్రింద గల "కరెంట్ రిక్రూట్‌మెంట్"లో దరఖాస్తు చేయవలెను. ఇందుకోసం FCI వెబ్‌సైటు **https://fci.gov.in** కి వెళ్లవలెను.
2. అర్హతా నియమావళి, రిజర్వేషను, వయస్సు మొ॥లగు వాటి కొరకు అభ్యర్థులు తేది 03.09.2022 నాటి 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్'లో ప్రచురించబడిన సవివర ప్రకటనను లేదా FCI వెబ్‌సైటు **https://fci.gov.in** ను చూడవచ్చును.
3. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారం సమర్పణ **27.08.2022న ఉ.10.00 గం.ల** నుండి ప్రారంభమవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది **26.09.2022న 16.00 గం.లుగా** ఉంటుంది.

**దేశపు ఆహార భద్రతా ప్రహరీ**

వార్త

గొప్ప సంపద కంటే మంచిపేరు నయం.

-కార్లయల్

# ప్రాణాలను తోడేస్తున్న కాలుష్యం!

కాలుష్యనియంత్రణపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజు రోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. ముఖ్యంగా చలికాలం ఆరంభం అవుతుందంటే నగరాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యప్రమాదఘంటికలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈకాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. కొందరు మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. మరొకపక్క గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడమనే సమస్య మరింతగా పెరిగిపోతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నంచేస్తున్నా మరొకపక్క రెట్టింపు స్థాయిలో కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. దేశంలో గతంలో జరిపిన సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, ముంబయి, బెంగళూరు తదితర నగరాల్లో పర్యావరణం నీటి, గాలి, నాణ్యతను వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ, తదితర అంశాలపై జరిపిన సర్వేలో నగరజీవి ఊపిరితిత్తులకు కాలుష్యభూతం తూట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రరూపంలో ఉన్నట్టు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగంవల్ల పీల్చే గాలిలో ధూళికలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. వాహన కాలుష్యం పరిమితులు దాటిపోయింది. నగరాల శివార్లలోని పరిశ్రమలు గాలిలోకి వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. ఇప్పటికే నగరాల ప్రాంతాల్లో ఉన్న నదుల్లో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు, సాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకాసారాలుగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాలవారికి తీవ్ర ఇబ్బం దులు కలిగిస్తూ రోగాల బారిన పడవేస్తున్నాయి. ఇక వాహన కాలుష్యాన్ని నివారించేందుకు దేశవ్యాప్తంగా చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా వాహన కాలుష్యాన్ని నివారించలేకపోతున్నారు. వాతా వరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ముధూళి పెరిగిపోతున్నది. దీనికితోడు డీజిల్, పెట్రోలులో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింతగా పెంచిపోషిస్తున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. ఇక నీటి కాలుష్యం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో. నగరాల్లో అనేక ప్రాంతాల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. వరదనీరు వెళ్లే కాలువకు కొన్ని ప్రాంతాల్లో మురికినీరు వెళ్లే కనెక్షన్ ఇవ్వడంతో నీరు పట్టక రోడ్లపైకి పొంగిపొర్లుతున్నాయి. అవి మంచినీటిలో కలిసే అవకాశం ఏర్పడుతున్నది. పర్యావరణానికి మానవుడు చేస్తున్న తప్పిదాలతో అనేక విపత్తులకు కూడా దారితీస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒక్కసారిగా కుంభవృష్టి కురవడం, విద్యుత్ ఉత్పత్తికి నిర్మించిన ప్రాజెక్టుల నుండి కట్టలు తెంచుకొని నీరు బయట పడడంతో పరిస్థితి గందరగోళంగా తయారవుతున్నది. పదుల సంఖ్యలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఎదగాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆశయం మంచిదే. కానీ పర్యావరణం విధ్వంసమే ప్రాణాంతకంగా మారుతున్నదనే వాస్తవాన్ని ఆ రాష్ట్ర పాలకులు విస్మరిస్తున్నారేమోన నిపిస్తున్నది. అర్కిటిక్‌లో అత్యంతవేగంగా కరిగిపోతున్న మంచు భూతాపం కారణంగా ముంచుకొస్తున్న పెనుముప్పుకు సంకేతాలని, ఎన్నోఏళ్లుగా పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికలు చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇలా ప్రకృతిపై మానవుడు చేస్తున్న దాడికి ప్రతీకారంగా ప్రకృతిచేస్తున్న విన్యాసాలకు, సృష్టిస్తున్న బీభత్సాలకు వారూవీరు అనకుండా అందరూ విలవిల్లాడక తప్పడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త మార్గదర్శకాల ప్రకారం యావత్ భారతదేశం కాలుష్య ముప్పును ఎదుర్కొంటున్నది. గాలిలో పెరుగుతున్న ధూళికణాలు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో సగటున తొమ్మిదేళ్లకుపైగా మానవ ఆయుర్దాన్ని తగ్గించి వేస్తున్నది. ఊపిరితిత్తులను నిర్వీర్యం చేసే ఈ ధూళికణాలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది బలికొంటున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వాయుకాలుష్యం వల్ల దేశంలో గర్భస్రావాలు, ఆకస్మిక మరణాలు పెరిగిపోతున్నాయి. మరికొంత మంది మెదడు తీరు దెబ్బతింటున్నది, మూత్రపిండాలకు వ్యాధులు సంక్రమిస్తున్నాయి. నీటికాలుష్యంతో దేశంలో యేటా రెండు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు సాక్షాత్తు 'నీతిఆయోగ్' రికార్డులు వెల్లడిస్తున్నాయి. కాలుష్యభూతాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని పర్యావరణ శాస్త్రజ్ఞుల హెచ్చరికలు పరిగణనలోకి తీసుకోవాలి. సమావేశాలు, సమీక్షలతో కాకుండా పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేసి, అవసరమైతే చట్టానికి కూడా మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీమూల్యం చెల్లించక తప్పదు.

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.



గురునానక్

## ప్రజావాక్కు



### పరీక్షల పేరుతో దోపిడీ

గత నెల రోజులుగా యే ఇంట చూసినా పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జ్వరపీడితులు వైద్యం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలవైపు పరుగులుపెడుతున్నారు. రూ.400నుంచి రూ.600 వరకు ఫీజు చెల్లించి ఏ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లినా వైద్యులు ముందుగా రక్తపరీక్షలు చేయించుకోవాల్సిందే అంటున్నారు. ఆస్పత్రులకు అనుబంధంగా లేని ల్యాబ్‌లలో కొంత తక్కువ మొత్తం వసూలు చేస్తుండగా ఆస్పత్రికి అనుబంధంగా ల్యాబ్‌లలో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారు. విధి లేని పరిస్థితులలో అడిగినంత చెల్లించి అక్కడే పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రులలో అవసరం లేని రక్తపరీక్షలు కూడా చేస్తున్నారు. దీంతో వైద్య ఖర్చులు భరించలేక అప్పులు చేయాల్సి వస్తుంది. వైద్యాధికారులు తనిఖీలు చేసి అధిక ఫీజులను నియంత్రించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం

మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో దేశ వ్యాప్తంగా తెలుగురాష్ట్రాలు 10,11 స్థానాలలో నిలబడ్డాయన్న జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నివేదిక పాలకులకు కనువిప్పుకావాలి. వీరి ఆరోగ్యపరిరక్షణ కోసం రెండు రాష్ట్రాలు పథకాల ద్వారా గణనీయమైన ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలురావడం లేదని సదరు సర్వే అభిప్రాయపడింది.రెండు సంవత్సరాలలోపు చిన్నారులలో కేవలం9 శాతం మాత్రం పౌష్టికాహారం పొందగలుగుతుండగా 70శాతం మంది సగటున రక్తహీనతతో బాధపడుతున్నారు. పౌష్టికాహార లోపం కారణంగా అత్యధిక మరణాలు తెలుగు రాష్ట్రాలలోనే సంభవిస్తున్నాయన్నగణాంకాల పట్లప్రభుత్వాలు తక్షణంస్పందించాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### కేసుల పురోగతి ఏది?

రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. దిశ చట్టం తెచ్చాం, నిందితులకు 21రోజుల్లో విచారణ పూర్తిచేసి శిక్షలు విధిస్తాంఅని ముఖ్యమంత్రిగారు చట్టసభలో చెప్పినా ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారు. అసలు దిశచట్టమే కాలేదు. కేసుల పురోగతిలేదు.అత్యాచార నేరాలకుపాల్పడిన వారికి అసలు శిక్షపడిన దాఖలాలు లేవు.రాష్ట్రంలో మహిళా కమిషన్, మహిళ హోంమంత్రిగాఉన్నా, మహిళలకు న్యాయం జరగడం లేదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

పేదలకులబ్ధిచేకూర్చే సంక్షేమపథకాలు అనేకంవైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున దొడ్డుబియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్నబియ్యం ఇస్తున్నారు.రకరకాల కారణాలతో ఈ బియ్యాన్ని ప్రజలు వంట చేసుకోవడం లేదు. వీటిని నల్లబజారులో కిలోకు పది నుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికి నచ్చిన ఖరీదైన బియ్యం కొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనం ఏమిటి? ప్రజల జీవన ప్రమాణంచాలా వరకు పెరి గింది. దానికనుగుణంగా నేడు సంక్షేమపథకాలను మార్పు చేయవలసిన అవసరంఉంది. నల్లబజారులో కొనుగోలు చేసిన విక్రయందారులు వాటిని ఇతర రాష్ట్రాలకు దొంగ రవాణా చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టాలి. వంట చేసుకొని తినడానికి ఉద్దేశించిన ఉచిత బియ్యం పథకం పక్కదారి పట్టడం దురదృష్టకరం. దీనిని అరికట్టాలంటే బియ్యం సరఫరాను రద్దు చేసి ఈ పథకం స్థానంలో మరో పేదల పథకాన్ని ప్రవేశపెట్టాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### బాధ్యత ఎవరిది?

రాష్ట్ర ప్రభుత్వం చట్టవిరుద్ధంగా, రూల్స్‌కు వ్యతిరేకంగా తీసుకుంటున్న పలు నిర్ణయాలకు న్యాయం కోసం ప్రజలు న్యాయస్థానాలనాశ్రయించడం ఒక రివాజుగా మారిపోయింది. తాజాగా మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వం రూల్స్‌కు విరుద్ధంగా ఆయుర్వేద వైద్యులకు అవకాశం లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం,బాధితులు కోర్టును ఆశ్రయించడం, కోర్టు వారికి అనుకూలంగా తీర్పుఇవ్వడం జరిగింది. మరలకథ మొదలకు వచ్చింది. అసలే వైద్యుల కొరత, ఆపై వివాదాస్పద నిర్ణయాలతో పుణ్యకాలం గడిచిపోతుంది.దుందుడుకు, ఏకపక్ష నిర్ణయాలతోపాలనఅంతా కోర్టులచుట్టూ తిరగడంతో సరిపోతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మినీఫిష్ అవుట్‌లెట్ పథకం ఏది?

రాష్ట్ర ప్రభుత్వం మినీఫిష్ అవుట్‌లెట్ పథకంకింద మత్స్యకారులు అందరికీ ఆర్థికసహాయం కోసం వివిధ రూపాలలో సహాయం చేస్తామని గతంలో ప్రకటించారు. అయితే ప్రస్తుతం ఈ విధానం ఇంకనూ అమలు పరచడం లేదు. దీని వలన ఎందరో మత్స్యకార్మికులు రోడ్డున పడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుని మత్స్యకారులు అందరికీఆర్థిక సహాయం అందించాలి.

-గొడుగు నాగరాజు, ధర్మవరం, సత్యసాయిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత!

*విద్యారంగంలో నాణ్యత సమస్యల ద్వారా ఉన్నత విద్యను అభ్యసించిన అభ్యర్థులు 80 శాతం మందికిపైగా నిరుద్యోగులుగా మిగిలిపో తున్నారు. ఇందుకు విద్యార్థుల్లో సరిపడా నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణం. విశ్వవిద్యాలయ ఉపకులపతులు, ఉన్నత విద్యా అధికారులు యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపడితే విశ్వవిద్యాలయాలు మనుగడ ఉంటుంది. లేకపోతే నైపుణ్యం లేని విద్యను భావితరాలకు అందచేసిన వారమవుతాం.*

డా.యం.సురేష్‌బాబు

రెండు తెలుగు రాష్ట్రాల్లోని యూనివర్సిటీలను అధ్యాపకుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఉన్నత విద్య ప్రమాణాలతో అత్యుత్తమ విద్యాబోధన కొనసాగించాల్సిన యూనివర్సిటీలు ఫ్యాకల్టీ లేమితో సతమతమవుతున్నాయి. అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో యూనివర్సిటీలలో విద్యాప్రమాణాలు దిగజారిపోయాయి. ఎంతో ఘనకీర్తి కలిగిన విశ్వవిద్యాలయాలు ఇప్పుడు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కమిటీకి అక్రిడేషన్ కోసం వెళ్లడంలేదు. చాలా విశ్వవిద్యాలయాలు తగినంత ఫ్యాకల్టీ లేని కారణంగా విభాగాలు మూతపడిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉండే విశ్వవిద్యాలయాలలో 68 శాతం ఖాళీలు తెలంగాణలో, 61 శాతం ఖాళీలు ఆంధ్రాలో ఉన్నట్లు తెలుస్తున్నది. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఆంధ్రలో వంద శాతం ఖాళీలు తెలంగాణాలో 56 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండు రాష్ట్రాలలో విశ్వవిద్యాలయాల్లో ఏడువేల కంటే ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే డిగ్రీ, పిజి కళాశాలలో అనుబంధ కళాశాలల్లో మరో నాలుగువేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎనిమిది సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు ఒక్కనోటిఫికేషన్ ఇవ్వని తెలంగాణ ప్రభుత్వం, మూడు సంవత్సరాలు పూర్తి అయినా ఒక్క అధ్యాపక పోస్టు భర్తీ చేయని ఆంధ్రప్రభుత్వంతో నేనేమి తక్కువ కాదని కేంద్రప్రభుత్వం ఉదాసీనంగా ఉంది. గత పాతిక, ముప్పై యేళ్లుగా విశ్వవిద్యాలయాల పరిస్థితిని సమీక్షించుకుంటే అశాంతికి, అలజడులకు, సుదీర్ఘపోరాటాలకు ప్రధాన కారణం బోధనసిబ్బంది నియామకాలే అని గ్రహించగలం. వీసీలపై ముందు దశలో వివిధ వర్గాల ఒత్తిడి, నియామకాల అనంతరం రానివాళ్ల ఆగ్రహప్రదర్శనలతోనే సరిపోతుంది. ఎప్పుడూ ఆశావహుల్లో, అర్హతగల అభ్యర్థుల్లో పదింట ఒకరికి ఉద్యోగం లభించడం సహజమే. తక్కువ బాధ్యతలు, ఎక్కువ జీతాలు కూడా ఈ పరిస్థితిపై ఆసక్తి పెంచి రెండవదశలో సంక్షోభ సృష్టికి కారణమవుతున్నాయి. బోధన, పరిశోధన, క్రమశిక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే అధ్యాపకులను నియమించాల్సిందే. విశ్వవిద్యాలయాలకు అద్భుతాలు సృష్టించే శక్తి ఉంది. విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ఉపకులపతులు గ్రహించాలి. విద్యార్థులపై తరగతి బోధనా విధానం తీవ్రప్రభావం చూపుతుంది. అధ్యాపకులు సైతం విద్యార్థులను ప్రభావితం చేసే విధంగా బోధన విధానాలు, సామర్థ్యాలు ఉన్నతీకరించుకోవాలి. విశ్వవిద్యాలయం పరీక్షల్లో అనేక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. అలాగే వివిధ వర్సిటీల్లో అమలులో ఉన్న పరీక్షల విధానంపై సమగ్ర అధ్యయనం చేసి విద్యార్థులకు లాభం చేకూర్చే పద్ధతిని అవలంబించుకోవాలి. విద్యావిధానంలో నాణ్యత తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రధానంగా పాలన, ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతి, ఎపిఐ స్కోర్, పర్ఫామెన్స్ బేస్ట్ అకడమిక్ స్కోర్ వంటి కీలకాంశాలు విద్యారంగంపై తీవ్రప్రభావం చూపుతాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో నేడు స్మశాన ప్రశాంతత నెలకొని ఉంది. ఉన్నత విద్యాధికారులు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తూ వీటిలో సీట్లు భర్తీ అయిన తర్వాత మొక్కుబడిగా అడ్మిషన్లు చేపడుతున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో సీట్ల భర్తీ జూన్ నెలలో ముగుస్తుంది. ఇక్కడ



సెప్టెంబర్ అయినా అడ్మిషన్ ప్రక్రియ మొదలవదు. పరిస్థితి ఇలాగే ఉంటే 2030నాటికి దేశంలో 80శాతం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఏర్పడతాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇంజినీరింగ్ కళాశాలలు కనీసం ముప్పై శాతం సీట్లు భర్తీకాక మూసివేశారు. డిప్లొమా విద్యలో ఇంకా దారుణంగా కేవలం 35 శాతం అడ్మిషన్లు అయినవి. అంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయాలకు మరింత స్వేచ్ఛను అందించినప్పుడే ఉన్నత విద్య పరిశోధన రంగంలో నాణ్యత మెరుగుపడుతుంది. అలాగే దేశీయ విశ్వవిద్యాలయాల్లో విద్య పరిశోధన రంగంలో అంతర్జాతీయ విద్యాసంస్థలతో పోటీపడాలంటే రీసెర్చ్ గ్రాంట్లు, మైనర్, మేజర్ ప్రాజెక్టులు రూపకల్పన చేయాలి. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ పొటెన్షియల్ ఎక్సెలెన్స్ ఉన్న విభాగాలు ఒక్కటీ లేదు. దేశంలో ఉన్నత విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు ఇతర అన్నిరంగాల కంటే అత్యల్పంగా ఉంది. దేశ స్థూలజాతీయ ఉత్పత్తిలో ఉన్న విద్యారంగానికి కేటాయించే నిధులను పెంచడంతోపాటు వివిధ మార్పులకు అవకాశం కల్పించాలి. విశ్వవిద్యాలయాలు గుర్తింపులు ఇవ్వడాన్ని రద్దు చేసి, పరీక్షా విధానంలో సమూల మార్పులు తీసుకువచ్చినప్పుడే విద్యారంగంలో నాణ్యతతో కూడిన ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యారంగానికి దశాబ్దంక్రితం వరకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. విశ్వవిద్యాలయాలు సమాజఉన్నతికి దోహదపడే విధంగా ఉండాలి. పాఠ్యప్రణాళిక రూపకల్పన, సిలబస్ నిర్ణయించడంలో, అమలులోకి తీసుకొని రావడంలో అధ్యాపకుడి పాత్ర ప్రధానంగా ఉండి, జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని విలువలను పెంచేదిగా విద్యాప్రణాళిక ఉండాలి. ఇప్పుడు పరిస్థితి పూర్తిభిన్నంగా ఉంది. అధ్యాపకులు లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించడానికి ప్రైవేట్ కన్సల్టెన్సీలు ఉన్నాయి. లోపం ఎక్కడుందో గ్రహించకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. విద్యార్థిని కేంద్రీకృతం చేసుకొనే పద్ధతి నేడు అవసరం. ఓపన్‌బేస్ ఎడ్యుకేషన్ విధానాన్ని విస్తృతపరిస్తే విద్యార్థి విజ్ఞాన స్థాయి మెరుగుపడుతుంది. సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అలాగే కోర్ ఇంజినీరింగ్ బ్రాంచీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొత్తగా ప్రవేశపెడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లార్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ అంశాలు అధ్యాపకులు బోధించడానికి అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు. అధ్యాపకులకు వీటిపై నైపుణ్యత పెంపొందించుకొని బోధిస్తే ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చు. పరిశోధన ప్రాజెక్టులు కొన్ని మధ్యలోనే ఆగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాటికి కారణం నిధులు నిలిపివేయడం లేదా తగ్గించడం జరుగుతున్నది. కాబట్టి ప్రాజెక్టు హక్కులను పరిరక్షించుకొని వీలైతే లైసెంగ్ విధానాన్ని ప్రకటించాలి. విద్యార్థులకు సానుకూల దృక్పథం, లక్ష్యసాధన, పర్సనాలిటీ డెవలప్మెంట్, భావప్రకటన నైపుణ్యాలు మెరుగుపడటానికి అలాగే పరిశోధన పత్రాలు ప్రచురించడానికి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేసి లాంగ్వేజ్ ల్యాబ్‌ని పునరుద్ధరించాలి. స్కిల్ డెవలప్మెంట్, అకడమిక్ డెవలప్మెంట్, పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చే స్టడీసర్కిల్స్ పునరుద్ధరించాలి. విద్యారంగంలో నాణ్యత సమస్యల ద్వారా ఉన్నత విద్యను అభ్యసించిన అభ్యర్థులు 80 శాతం మందికిపైగా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇందుకు విద్యార్థుల్లో సరిపడా నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణం. విశ్వవిద్యాలయ ఉపకులపతులు, ఉన్నత విద్యా అధికారులు యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపడితే విశ్వవిద్యాలయాలు మనుగడ ఉంటుంది. లేకపోతే నైపుణ్యం లేని విద్యను భావి తరాలకు అందచేసిన వారమవుతాం. ●

# మరో ఐదేళ్లలో 'అందరికి విద్య' సాధ్యమేనా?


ఐ.పి.రావు

భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం. 76వ సంవత్సరంలో అడుగుపెడుతూ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ముందుకు సాగుతున్నవేళ, కనీసం వచ్చే ఐదుసంవత్సరాలకైనా (అనగా 80వ స్వాతంత్య్ర సంవత్సరం) దేశంలో ఉన్న జనాభా అందరికీ విద్య,వైద్యం వాటర్ అందించాలనే లక్ష్యంతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలి. ముఖ్యంగా మానవాభివృద్ధి సూచికల్లో (హెచ్‌డిఐ) భారత్ బహుదూరంగా ఉండుటకు కారణాలు ఇకనైనా ప్రభుత్వాలుగ్రహించాలి.అంతేకాకుండా దేశంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తమ ఆదాయంలో ఎక్కువ శాతంపై మూడు కనీస సౌకర్యాలపై ఖర్చుపెడుతూ, కడు పేదలుగా మారుతున్నారు అనే వాస్తవాన్ని గ్రహించి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. తద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరుగుదలతోపాటు, దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు అని గ్రహించాలి. ప్రస్తుత మనదేశం విద్యావ్యవస్థ పరిశీలిస్తే ప్రాథమిక విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకూ నిధులు లేమితో సతమతమవుతున్న పరిస్థితి. 1966లో కొఠారి కమిషన్ చెప్పిన విద్యకు జాతీయ ఆదాయంలో కనీసం ఆరుశాతం నిధులు మంజూరు చేయాలని తెలిపిన సూచన నేటికీ నెరవేరలేదు. అసర్ వంటి సర్వే,ప్రాథమిక విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేవుఅని తెలుపుట జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయపోస్టులు ఖాళీగా ఉండుట. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి నేటివరకూ గ్రామీణ ప్రాంతంనుంచి పట్టణ ప్రాంతాల వరకూ వెంటాడుతున్న అతి ప్రధానమైన సమస్య 'రక్షిత మంచినీరు'. నేటికీ అందరికీ అందుబాటులో లేదు.జలశక్తి వంటి పథకాలు ప్రారంభించినా నేటికీ దేశంలో 52 శాతం జనాభాకు మాత్రమే మంచినీటి సరఫరా అందుబాటులో ఉంది.చాలామంది తమ ఆదాయాన్ని వెచ్చించి ప్రైవేట్ సంస్థల ద్వారా మంచినీరు కొనుక్కొని తాగడం జరుగుతుంది. అయినప్పటికీ మంచినీరు దొరక్క, కలుషిత నీరు తాగడంవలన అనేకమంది అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. 2018 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 600మిలియన్ల మంది మంచినీరు దొరక్క సమస్యలు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. 70శాతం భూగర్భ జలం కలుషితమైంది. ప్రపంచంలో 2.45 శాతం వేల కలిగి నాలుగుశాతం మంచినీరు రిసోర్సెస్ ఉన్నా మనదేశంలో హైడ్రాలజీ మేనేజ్మెంట్ సరిగ్గా లేకపోవడంవల్ల తాగునీటి సమస్యలతో సతమతమవుతున్నాము. రాబోయే ఐదేళ్లలో మంచినీరు అందించే సామర్థ్యం పెంపొందించుకోవాలి. నదుల అనుసంధానంపై దృష్టి కేంద్రీకరించాలి. నీటికాలుష్యంపై అవగాహన కల్పించాలి. ఇక వైద్యరంగం పరిస్థితి ఈ కొవిడ్ కాలంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మన భారతదేశంలో వైద్యవిధానం ముఖ్యంగా ప్రభుత్వం వైద్యరంగంలో ఎన్ని సమస్యలు ఉన్నాయో తెలియవచ్చింది. కరోనా సమయంలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రజలు చేరి తమ ఆదాయాన్ని, కొన్ని సందర్భాల్లో అప్పులు చేసి, ఆస్తులు అమ్మి ప్రాణాలు నిలబెట్టుకోవడం కోసం ఎంత ప్రయాసపడుతున్నారో మన కళ్లముందే కదలాడుతూ ఉన్న సజీవసాక్ష్యాలు. ఆయుష్మాన్ భవ వంటి పథకాలు ప్రారంభించినా ఫలితాలు అంతంత మాత్రమే. ఆరోగ్యశ్రీ, కెసిఆర్ కిట్స్ వంటివి కొంత ఉపశమనం కలిగించినా ఇవేమీ భారత ప్రజల ఆరోగ్యానికి శాశ్వత పరిష్కారం కాదని గ్రహించాలి. సుమారు ఒక బిలియన్ భారత జనాభా 5.9 లక్షల గ్రామాల్లో నివసిస్తున్నారు. దేశంలో 1.56 లక్షల సబ్-సెంటర్లు, 25,140 పి.హెచ్.సిలు, 5481 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుఉన్నాయి. పి.హెచ్‌సిలలో 64.2శాతం హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగాఉన్నాయి. 21.8శాతం డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మార్చి31, 2021 నాటికి మంజూరు అయిన సర్జన్ పోస్టుల్లో 72.3 శాతం, గైనకాలజిస్ట్ డాక్టర్ పోస్టులు 64.2 శాతం,ఫిజిషియన్ 69.2 శాతం,చంటి పిల్లల డాక్టర్ పోస్టులు 67.1 శాతం ఖాళీగాఉండుట ద్వారా మనదేశంలో వైద్యరంగం ఎలా ఉందో అర్థంఅవుతుంది. ఇకనైనా వైద్యరంగం అభివృద్ధికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. నేటికీ గిరిజన ప్రాంతాల్లో డోలీలు ద్వారా గర్భిణీ స్త్రీలను, అనారోగ్యవంతులను సమీపవైద్యశాలలకు తరలిస్తున్నారు.ఎంతోమంది సరైనవైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కోకొల్లలు. దేశం అభివృద్ధి చెందింది అని సంబరం పడుతున్నాం.కనీస సౌకర్యాలు,వసతులులేక కోట్లమంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.నిజమైన అభివృద్ధిఅంటే ప్రజల జీవితాలు మెరుగైనస్థితిలోఉండాలి. కనీస అవసరాలైన ఆహారం, నీరు, దుస్తులు,గృహవసతి,విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలి. బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి. ●

# ఆధునిక సారస్వత వైతాళికుడు రామానుజరావు

నాయకోటి సుజాత

తెలంగాణలో తెలంగాణ భాష సాంస్కృతిక పరిరక్షణకై ఉద్యమాలు జరిగాయని చెప్పడానికి నిదర్శనమే ప్రస్తుతం గోల్కొండ కోటపై ఎగిరే త్రివర్ణ పతాకమే సాక్షిగా నిలుస్తుంది. దేవులపల్లి రామానుజరావు గారు కవిగా, వక్తగా, పత్రిక సంపాదకుడిగా బహుముఖ భాషావేత్తగా, విద్యావేత్తగా, చరిత్రకారుడిగా, నిరంతరం బహుకార్య నిమగ్నులై సఫలమైన జీవనం గడిపిన చైతన్యశీలి. దేవులపల్లి రామానుజరావు 1917 ఆగస్టు 25న ఓరుగల్లు జిల్లాలోని బొల్లికుంటలో జన్మించారు. తల్లిదండ్రులు ఆండాలమ్మ, వెంకట చలపతిరావు. నాలుగో ఫారం వరకు ఇంటివద్దనే విద్యాభ్యాసం సాగింది.స్థితిమంతులైన కుటుంబ నేపథ్యం కావడం చేత మొదట్లోపాఠశాలకు వెళ్లవలసిన అవసరం కలగలేదు.నాలుగో ఫారంలో హనుమకొండలోని కాలేజ్ ఎట్ హైస్కూల్లో చేరారు. మట్టెవాడ నుండి జట్కాబండి మీద బడికి వెళ్లి రావడం అపూర్వమైన దృశ్యంగా ఉండేది. తర్వాత హైదరాబాద్ నిజాం కళాశాలలో బి.ఏలో చేరారు. అప్పుడా కళాశాల మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధమై ఉండేది. ఆ కాలంలోనే రామానుజరావుకు ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావుతోనూ, సురవరం ప్రతాపరెడ్డితోనూ సన్నిహితమైన పరిచయం ఏర్పడింది. వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వచ్చినప్పుడల్లా వారిని కలుసుకుంటూ ఉండేవారు. చిన్నప్పుడు కాళోజి నారాయణరావు పాఠశాలలో సహాధ్యాయి. చిన్ననాడే భాషాసాహిత్యం పట్ల అపారమైన అభిరుచి ఏర్పడి కవితా వ్యాసంగం ప్రారంభించాడు. గోల్కొండ పత్రికలలో వ్యాసాలు రాసి ప్రచురించేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత న్యాయశాస్త్రాన్ని అభ్యసించాలా, వ్యవసాయం చూసుకోవాలా అని ఆలోచిస్తూ కొంత విరామం తీసుకున్నారు. ఆ సమయంలోనే కవిత్వం పైన వ్యాసరచనలపై అభివృద్ధికి పదును పెట్టుకునే అవకాశం లభించింది. మొట్టమొదటి వ్యాసం గోల్కొండ అర్ధవార పత్రికలో ప్రచురితమైంది. ఆది చూసిన మాడపాటి వారు 'మిత్ర వర్యా! అని సంబోధిస్తూ మాడపాటి వారిని కలుసుకొమ్మని లేఖ రాయడంతో ఎంతో సంతోషించారు. వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చి కలుసుకోగా ఆయన చూపిన ఆధారపూర్వక వాత్సల్యం రామానుజరావును ముగ్ధున్ని చేసింది. సాహిత్య సాంస్కృతిక రంగాలకు జీవితాన్ని అంకితం చేయడానికి ఆ ఘటన ప్రేరణనిచ్చిందని రామానుజరావు చెప్పుకున్నారు. 1942లో తెలంగాణ పేరుతో వచ్చిన ఒక దినపత్రికకు సంపాదకత్వ వర్గంలో చేరమని కోరుతూ మాడపాటి వారు లేఖరాశారు. అయితే అప్పటికే నాగపూర్‌లోని న్యాయ కళాశాలలో చేరడంవల్ల ఆ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు. నిజానికి నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పుడే రామానుజరావుకు సాహిత్యంపై గాఢమైన అభినివేశం ఏర్పడింది. భావకవుల రచనలంటే ఆ రోజుల్లో సాహిత్య విద్యార్థులకు ఎంతో మక్కువ. రామానుజరావు కూడా భావ కవిత్వాన్ని బాగా



నేడు రామానుజరావుగారి జయంతి

చదివారు. ముఖ్యంగా ముద్దుకృష్ణ 'వైతాళికులు' బాగా ఆకర్షించింది. రాయప్రోలు సభలకు హాజరవుతూ ఆయన కవిత్వాన్ని అభిమానించేవారు. రామానుజరావు కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రణయ కవిత్వం స్వాతంత్రోద్యమం రెండూ ఆయనను ప్రభావితం చేశాయి. 1942-44 మధ్య నాగపూర్ న్యాయ కళాశాలలో చదువుతున్న కాలంలో రాసిన కవిత్వం పచ్చతోరణం పేరుతో 1953లో ప్రచురితమైంది. నాగపూర్‌లో చదువుతున్నప్పుడు స్వాతంత్రోద్యమాన్ని దగ్గరనుండి చూసి స్ఫూర్తి పొందారు. గాంధీజీ దర్శనం వార్ధాలో లభించింది. తల్లావఝ్ఝుల, పింగళి, మల్లపల్లి, వేటూరి మధువా పంతుల మొదలైన కవి పండితుల ప్రశంసలు లభించడంతో రామానుజరావుకు కవిగా ఎంతో పేరు వచ్చింది.అదేకాలంలో అనేక పత్రికలకు వ్యాసాలు రాశారు. నిజాం రాష్ట్రంలో తెలుగువారు, కన్నడీకులు మరాఠీలు కలిసి ఉన్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాల్లో తెలుగువారే అధికం. తెలుగు మాట్లాడే వారే 90శాతం మంది ఉండేవారు. పాఠశాలలుతక్కువ. అక్షరాస్యత మరీ తక్కువ. మొత్తం జనాభాలో ఉర్దూ భాషీయులు పది శాతం అయినను నిజాం రాజు ఉర్దూను అధికార భాషగా అమలుపరిచారు. తెలుగు చదివే అవకాశాలు లేవు. ప్రోత్సాహం అంతకంటే లేదు. పైగా తెలుగు చదవడం, మాట్లాడడం ఒకనేరం అన్నట్లుగా చూసేవారు. హిందువుల వేషధారణ, ఇండ్లలో మాట్లాడేది కూడా ఉర్దూలోనే అలాంటి పరిస్థితుల్లో తెలుగును నిలబెట్టేందుకు 1943 మే 23న ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏర్పడింది. తొలిఅధ్యక్షులు లోకనంది శంకర నారాయణరావు. మలి అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డి. నాగపూర్ నుండి వచ్చాక రామానుజరావు గారు పరిషత్తులో సభ్యునిగా చేరారు. పరిషత్ మొదటి వార్షిక సభలు తెలంగాణ తెలుగు ఆత్మ గౌరవ ప్రదర్శనలు జరిగాయి. 1946లో రామానుజరావు మిత్రుల ప్రోద్బలంతో వరంగల్ నుంచి 'శోభ' అనే సాహిత్య పత్రికను ప్రారంభించారు. దీనికి సురవరం, మాడపాటి, కాళోజి, పొట్లపల్లి రామారావు వంటివారు ఎంతగానో తోడ్పాటును అందించారు. ఆ పత్రికలలో సురవరం ప్రతాపరెడ్డి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'ప్రచురితమైంది. ఆ గ్రంథానికి సురవరం గారికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది. తెలుగువారికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందించిన తొలి పురస్కారం. శోభపత్రిక ఒక సంవత్సరం నడిచి ఆగిపోయింది. తిరిగి 1948లో పోలీసు చర్య తర్వాత పునరుద్ధరణ జరిగి కొంతకాలం నడిచింది. 1926లో అర్ధవార పత్రికగా గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక అభ్యుదయానికి గోల్కొండ పత్రిక ద్వారా ప్రతాపరెడ్డిగారు చేసిన కృషిమహోన్నతమైంది.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాన్ని ఈ పత్రిక ద్వారా నడిపారు. ఈ పత్రికకు దేవులపల్లి రామానుజరావు చిరకాలం రచనలు అందించారు.గోల్కొండ పత్రికలో రామానుజరావుగారు అందించిన వ్యాసాలు ఒక చరిత్రకారుడిగా సంక్షిప్తమైనవి, నిస్పాక్షికమైనవి, ప్రామాణికమైనవి, చరిత్ర గమనానికి అవి వ్యాఖ్యానాలు. పరిశోధకులకు జ్ఞాన భాండాగారాలు. 20వ శతాబ్దంలో ఐదు దశాబ్దాలపాటు తెలంగాణను కేంద్రంగా చేసుకొని యావత్ తెలుగు నేలలు సమున్నత వ్యక్తిత్వంతో భాసించిన దేవులపల్లి రామానుజరావు సమస్త నిర్వహణలో సాహిత్యవికాస ఉద్యమంలో సవ్యసాచిగా వెలుగొందారు. ఆధునిక తెలుగు సాహిత్యానికి 20వ శతాబ్ది స్వర్ణయుగమైతే ఆ బంగారం పండడంలో నీరుపోసి పెంపు చేసిన రైతుపాత్ర రామానుజరావుది. తెలంగాణ వైతాళికుల్లో అగ్రాసనాన నిలపదగిన వారిలో రామానుజరావు ఒకరు. తెలంగాణ సాంస్కృతిక రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో అగ్రగన్యులు. రామానురావు ఆయన పెంచి పెద్ద చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు నేటికీ పచ్చగా వర్ధిల్లుతూ ఆయన స్మృతిని పచ్చగా కాపాడుతున్నది. ●

# 28న ట్విన్‌టవర్స్ కూల్చివేత

## మధ్యాహ్నం 2.30 గంటలకు కూల్చివేత షురూ

## 3700 కిలోల పేలుడు పదార్థం వినియోగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించారని, యుపి అపార్టుమెంట్ల చట్టం పరిధిలో అన్నింటినీ అతిక్రమించారని అలహాబాద్ హైకోర్టు ఈ ట్విన్ టవర్లను కూల్చివేయాలన్న ఉత్తర్వులను సుప్రీంకోర్టు కూడా సమర్థించడంతో వచ్చే ఆదివారం ఈ రెండు భారీ భవంతులను కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ రెండింటిని కూల్చివేస్తామని అధికారులు తెలిపారు. నోయిడా ప్రాంతంలో ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలో నిర్మించిన ఈ రెండు భవంతులు వంద మీటర్ల ఎత్తుతో ఉన్నాయి. కుతుబ్‌మీనార్‌కంటే ఎక్కువ ఎత్తులో ఉన్నాయి. మొత్తం 857 ఫ్లాట్లు ఉంటే వీటిలో 600 వరకూ విక్రయించారు. నిర్మాణసంస్థ సూపర్‌టెక్ సుప్రీం కోర్టును ఆశ్రయించినా వారికి న్యాయంజరగలేదని ఆరోపిస్తోంది. పదేపదే వాయిదాలుపడుతూ వచ్చిన ఈ కూల్చివేత చివరకు ఈనెల 28వ తేదీ పూర్తిచేయాలనినిర్ణయించింది. అలాగే కంపెనీ కూడా ఫ్లాట్లయ బయ్యర్లకు మూడునెలల్లోపు వసూలుచేసిన మొత్తం తిరిగి చెల్లించాలని ఆదేశించింది. కూల్చివేతకు 3700 కిలోల పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు. మూడు వారాలనుంచి ఈ టవర్ల కూల్చివేతకోసం పేలుడు సామగ్రిని ఏర్పాటుచేస్తున్నారు. ఎడిఫైస్ ఇంజనీరింగ్ సంస్థ ఈ కూల్చివేతకు ఒప్పందంచేసుకుంది. 26వ తేదీకల్లా ఛార్జింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందని, ఆగస్టు 28వ తేదీ నిర్దేశిత గడువులోపే కూల్చివేసేందుకు నిర్ణయించినట్లు ఎడిఫైస్ అధికారి ఒకరు తెలిపారు. ఎమరాల్డ్‌కోర్టు, ఎటిఎస్ విలేజ్ సొసైటీ ప్రాంతాల్లోనివారికి ఈ పేలుడు తీవ్రత ప్రభావంచూపిస్తుంది. ఆదివారం వీరందరిని ఖాళీచేయాలని విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. 2500వరకూ ఉన్న వాహనాలను కూడా తొలగించారు. అత్యవసర సర్వీసులను 28వ తేదీ అందుబాటులో ఉంచుతున్నారు. ట్విన్ టవర్లకు 450 మీటర్ల చుట్టూ సరిహద్దును గీసామని, ఈ సరిహద్దును దాటి ఏ వ్యక్తి, వాహనం, లేదా జంతువులను కూడా లోనికి ప్రవేశించనీయబోమన్నారు. అలాగే డ్రోన్లు కూడా కూల్చివేతరోజున ఎగిరేందుకు అనుమతించబోని ఎడిఫైస్ సంస్థ వివరించింది. మధ్యాహ్నం 2.15నుంచి 2.45 గంటలవకూ ట్రాఫిక్‌ను కూడా నిలిపివేస్తున్నారు. కూల్చివేత ద్వారా ఈ ట్విన్ టవర్లనుంచి మొత్తం 35వేల క్యూబిక్ మీటర్ల శిథిలాలు వస్తాయి. ఎక్కువ భాగం భవనం బేస్‌మెంట్‌లోనే ఉంచుతామని, మిగిలిన మొత్తాన్ని శాస్త్రీయపద్దతుల్లోనే ఒక నిర్మానుష్యప్రాంతానికి నోయిడా పరిధిలోని ప్రాంతానికే తరిస్తామని ఎడిఫైస్ సంస్థ నిర్వాహకులు తెలిపారు.



# ఆరోగ్యసంరక్షణతో ఆధ్యాత్మికత అనుసంధానం



## హర్యానా ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

**చండీఘడ్, ఆగస్టు 24:** వైవిధ్యభరితమైన విభిన్న జీవనశైలి ఉన్న భారతదేశంలో ఆరోగ్యం, ఆధ్యాత్మికత రెండు ఒకదానికి ఒకటి అనుసంధానం అయి ఉన్నాయని భారత్‌లో చికిత్స ఒక సేవ అని ఆరోగ్యం ఒక స్వచ్ఛంద సంస్థ అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో 2600 పడకల అత్యాదునిక అమృత ఆసుపత్రిని ప్రారంభించిన తర్వాత ప్రధానిమోడీ మాట్లాడుతూ నిజమైన అభివృద్ధిఅనేది ప్రతి ఒక్కరికీ చేరుతుందని అన్నారు. కోటి చదరపు అడుగుల విస్తీర్ణంలో రు.ఆరువేల కోట్ల భారీ వ్యయంతో ఈ ఆసుపత్రిని నిర్మించారు. ప్రారంభోత్సవ సభలో మోడీ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ఆదునికత, ఆధ్యాత్మికత, సాంకేతిక పరిజ్ఞానం సమ్మేళనంతో ఉద్భవించిందని, అవసరమైన రోగులకు అందుబాటులో, సరసమైన చికిత్స మాధ్యమంగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మప్రేమ, కరుణసేవ త్యాగానికి ప్రతిరూపమని, ఆమె భారత దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయానికి చోదకశక్తి వంటివారని మోడీ పేర్కొన్నారు. భారత్‌లోని సేవ, వైద్యం యొక్క గొప్పదనాన్ని ప్రస్తావించిన ప్రధాని భారత్‌లో ఆరోగ్యం ఆధ్మాతికత రెండూ ఒకదానికొకటిముడిపడి ఉన్నాయన్నారు. భారత్‌లో వైద్యశాస్త్రం వేదంగా ఉందని, మన వైద్యశాస్త్రానికి ఆయుర్వేదం అన్నపేరుకూడా పెట్టుకున్నామని, శతాబ్దాలుగా బానిసత్వంలో ఉన్న కష్టకాలంలోకూడా భారత దేశం తన ఆధ్యాత్మిక సేవా వారసత్వాన్ని విస్మరించలేదని అన్నారు. మేడిన్ ఇండియా కొవిడ్ వ్యాక్సినలపై వచ్చిన విషప్రచారాన్ని మతపెద్దలే కొట్టిపారేసారని, సమాజంలోని మతపెద్దలు, ఆధ్యాత్మిక గురువులు కలిసి పుకార్లను పట్టించుకోవద్దని చేసిన ప్రచారం వల్లనే ఇతర ప్రపంచదేశాలకు ధీటుగా భారత్‌లో కొవిడ్‌ను నియంత్రించుకోగలిగామని అన్నారు. ఇతరదేశాల తరహాలో కరోనా టీకాపై ప్రజలకు సందేహాలు రాలేదని, వచ్చినా వాటిని పట్టించుకోలేదని అందరూ టీకాలు తీసుకున్నారని ఆయన అన్నారు. దేశంలో సాంప్రదాయ విజ్ఞానంపై విశ్వాసం పెరుగుతోందని, దేశంలోని ఆరోగ్యసంరక్షణ వ్యవస్థలోనే ఈ మార్పు కనిపిస్తున్నదన్నారు. యోగాకు నేడు ప్రపంచ ఆమోదం లభించిందని, వచ్చే ఏడాది మనం ప్రపంచ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం నిర్వహించుకుంటున్నామని మోడీ పేర్కొన్నారు. 130 ఎకరాల విస్తీర్ణం, కోటి చదరపు అడుగుల వైశాల్యంతో ఈభవనాలనునిర్మించారు. అంతేకాకుండా ఒక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా ప్రారంభించారు. దశలవారీగా వచ్చే ఐదేళ్లలో పూర్తిస్థాయికి అమృత ఆసుపత్రి ఆధునీకరించబడుతుందని, మొత్తం 81 స్పెషాలిటీ విభాగాలు ఈ అమృతా ఆసుపత్రిలో ఉంటాయని వివరించారు. 14 అంతస్తుల్లో భవనాలున్నాయి. ఆవరణలోనే వైద్యకళాశాల కూడా ఉంది. పరిశోధనలకు ఏడంతస్తుల బ్లాక్‌ను నిర్మించారు. గ్యాస్ట్రోసైన్సు, మూత్రపిండాల శాస్త్రవిజ్ఞానం, ఎముకల వ్యాధులు, ప్రమాద బాధితులకు వైద్యం, మార్పిడి శస్త్రచికిత్సల విభాగం, మాతా శిశుసంరక్షణ విభాగాలతో అత్యాధునిక రీతిలో నిర్మించిన మాతా అమృతానందమయిని ఈ సందర్భంగా ప్రధానిమోడీ ప్రశంసించారు. ఈకార్యక్రమంలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, మాతా అమృతానందమయి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. బానిసత్వ ఆలోచనలను సంకెళ్లను తెంచుకుని ముందుకురావాలని, అప్పుడే మార్పు శరవేగంగా సంభవిస్తుందని మోడీ అన్నారు.



## ట్రాఫిక్‌జరిమానా వేసారని పోలీస్ స్టేషన్‌కు పవర్‌కట్!

**లక్నో,ఆగస్టు 24:** ట్రాఫిక్‌పోలీసులు ఒక కాంట్రాక్టు లైన్‌మాన్‌కు జరిమానా విధించడంతో ఆగ్రహంతో ఆ పోలీసు స్టేషన్‌కు విద్యుత్‌ను కట్‌చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. హెల్మెట్ ధరించలేదని జిల్లాట్రాఫిక్ అధికారులు ఆతనికి ఆరువేల రూపాయలు జరిమానా వేసారు. అధికారిక జరిమానా టూవీలర్ హెల్మెట్ లేకుంటే రెండువేలు మాత్రమే అయితే ఆరువేల రూపాయలు ఎందుకు విధించారో తెలియడంలేదని లైన్‌మాన్ వాపోయాడు. దీనిపై ఆలైన్‌మాన్ కూడా తక్కువేమీ తినలేదు. వెంటనే పోలీస్ స్టేషన్‌నుంచి విద్యుత్ బిల్లుల బకాయిలు పేరుకునిపోయాయయని అధికారుల ఆదేశాలమేరకు పవర్‌కట్‌చేస్తున్నట్లుప్రకటించి పోలీస్ స్టేషన్‌కు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి థానాభవన్‌పోలీస్ స్టేషన్‌కు పవర్‌కట్‌చేసాడు. ఈ పోలీస్‌స్టేషన్‌నుంచే వేలల్లో తమకు బకాయిలుపేరుకున్నాయని చెప్పాడు. లైన్‌మాన్ మెహతాబ్‌మ ఆట్లాడుతూ హెల్మెట్ వాడనందుకు ట్రాఫిక్‌పోలీసులు తనను నిలిపి ప్రశ్నించారని, మరోసారి ఇలా చేయనని పోలీసులను వేడుకున్నా వినకుండా తనకు భారీ జరిమానా వేసారని ఆరోపించాడు. పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న తనపై ట్రాఫిక్‌పోలీసులు భారీ జరిమానా విధించి ప్రతాపం చూపించారని, అందుకే తాను పవర్‌కట్‌చేసినట్లు చెప్పాడు. అయితే పోలీసులు మాత్రం భారీ మొత్తాలు పంపిస్తూ విద్యుత్‌శాఖ ప్రజలను పోలీసులను కూడా లూటీచేస్తోందని ఆరోపించాడు. మెహతాబ్‌కు ఆరువేల రూపాయలు చలానా వేసామని, ఆతని నెలవారీజీతం ఐదువేలు అయితే ఆరువేలు జరిమానా ఎలా చెల్లిస్తానని మెహతాబ్ ప్రశ్నించాడు. తనకు జరిమానాలు విధించడం చూసిన అనేక మంది టూవీలరు వాహనదారులు అక్కడినుంచి పరారయ్యారని మెహతాబ్ చెప్పుకొచ్చాడు.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు కోట్లు ఎరవేస్తున్న బిజెపి

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** రాజధానిలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీని విచ్ఛిన్నంచేసి ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఎమ్మెల్యేలకు కేంద్రంలోని బిజెపి కోట్లు ఎరవేస్తోందని ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఉచితాలు ఆఫర్‌చేస్తూ లేదంటే మనీష్‌సిసోడియాలాగే కేసులు ఎదుర్కోనండి అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు ఆరోపించారు. ఆమ్ ఆద్మీపార్టీని వీడినపక్షంలో తనకు సిఎం పోస్టు ఇస్తామన్నారని, అలాగే అన్ని కేసులను విత్‌డ్రా చేస్తామన్న ఆఫర్‌కూడా ఇచ్చారని రెండురోజులక్రితమే డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా వెల్లడించారు. ఈ ఆరోపణలు ప్రత్యారోపణలు ముగియకముందే పార్టీ నేత అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ ఆఫర్లపై ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసేంతవరకూ ఢిల్లీలోని ఆప్ ఎమ్మెల్యేలు, ఎంపిలు పార్టీ నాయకులు, మంత్రులపై సిబిఐ, ఇడి, ఐటి ఇతరత్రా ప్రభుత్వ దర్యాప్తుసంస్థల దాడులు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు



నలుగురు ఆప్ ఎమ్మెల్యేలు, ఎంపి సంజయ్ సింగ్ ధ్వజం

కొందరు ఎమ్మెల్యేలు తనవద్దకు వచ్చారని, వారిని బిజెపినేతలు, కేంద్రంలోని హైకమాండ్ ప్రతినిధులు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఆప్ జాతీయ ప్రతినిధి రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్‌మాట్లాడుతూ అజయ్‌దత్, సంజీవ్‌ఝా, సోమనాథ్‌భర్తి, కుల్‌దీప్ లాంటి ఎమ్మెల్యేలను బిజెపి సంప్రదింపులు జరిపి తమతో కలిసి వస్తే 20 కోట్లు ఇస్తామని, ఇతర ఎమ్మెల్యేలను కూడా వెంటబెట్టుకుని వస్తే 25 కోట్లు ఆఫ్ ఇచ్చారని లేనిపక్షంలో సిసోడియాలాగే కేసులు ఎదుర్కోనాల్సి వస్తుందని బెదిరించారన్నారు. ఢిల్లీలో బుధవారం విద్యుత్ బస్సులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కసరత్తులు ముమ్మరంచేసిందని, అలాగే పార్టీనిసైతం విచ్ఛిన్నంచేసేందుకు బిజెపి ఎత్తుగడలు వేస్తోందని సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆప్‌నేతల ఆరోపణలపై బిజెప ఇప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ కేజ్రీవాల్ పార్టీ నిరంతరం ట్రైలర్లు విడుదలచేస్తుందని, పూర్తిస్థాయి చిత్రం మాత్రం ఎప్పుడూ విడుదలకాదని, తమ పార్టీ వారిని విచ్ఛిన్నం చేసే కుట్రచేస్తోందని చెపుతున్నారని, అయితే ఆప్ నేతలే బిజెపి నేతలవద్ద మాట్లాడిన తీరుపై ఆడియోక్లిప్‌లున్నాయని, వాటిని బిజెపి ఎప్పుడూ విడుదలచేయలేదని అన్నారు. సరైన సమయంలోనేనే విడుదలచేస్తుందని అన్నారు. మీడియా సమావేశంలో పాల్గొన్న నలుగురు ఎమ్మెల్యేలు కూడా తమతో బిజెపి నేతలు ఎలా సంప్రదింపులు జరిపిందీకూడా వివరించారు. మనిష్‌సిసోడియాతోపాటు ఆప్ ఎమ్మెల్యేలపై ఇపుడు ఆపరేషన్ లోటస్ కొనసాగిస్తోందని ఆరోపించారు. అయితే ఈ ఆపరేషన్ బోగస్ ఆపరేషన్ అవుతుందని వారు ఎద్దేవాచేసారు. రాష్ట్రాల్లో ఇదే తీరులోప్రభుత్వాన్ని కూల్చివేసారని, కానీ ఇది ఢిల్లీ అని ఇక్కడి ప్రజలు కేజ్రీవాల్‌ను తమ ఛాయిస్‌గా ఎన్నుకున్నారని సంజయ్‌సింగ్ ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాలను హెచ్చరించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఈ అంశాన్ని చర్చించనున్నట్లు ఆప్ కన్వీనర్ తెలిపారు.

అవసరమైతే సామదాన బేద దండోపాలయాలతో తమ పార్టీ ఎమ్మెల్యేలను బిజెపి బెదిరింపులకు గురిచేస్తోందని డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా హెచ్చరించారు.


## ఒక్కరోజులో కరోనా కేసులు 10,649, మృతులు 36

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,68,195

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 10,649కేసులు నమోదయ్యాయి. 36 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,68,195కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,44,301మంది కోలుకోగా 96,506మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,452కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,87,476కి చేరగా, 79,26,918మంది వరకు కోలుకున్నారు. 1,48,203మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,46,217కి చేరింది. అందులో 66,67,620మంది కోలుకున్నారు. 70,723మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,43,564కి చేరింది.అందులో 39,92,637మంది కోలుకున్నారు. 40,218 మంది మరణించారు.

## బైడెన్ కార్యవర్గంలో 130 మందికిపైగా భారతీయులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కార్యవర్గంలో 130 మందికిపైగా భారతీయులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ఆ దేశంలో సుమారు 1 శాతం ఉన్న ఇండో, అమెరికన్లకు ఈ స్థాయిలో అధ్యక్ష కార్యవర్గంలో ప్రాతినిథ్యం లభించడం విశేషం. ట్రంప్‌కంటే ఎక్కువ మంది భారతీయులకు తన కార్యవర్గంలో స్థానం కల్పిస్తానన్న బైడెన్ ఎన్నికల హామీ నెరవేరినట్లయింది. గతంలో ట్రంప్ కార్యవర్గంలో 80 మందికి స్థానం లభించింది. అంతకుముందు ఒబామా కార్యవర్గంలో ఎనిమిదేళ్ల కాలంలో 60 మంది ఇండో, అమెరికన్లు కొలువుదీరారు. ఈ విషయాన్ని ఇండియాస్‌పొర సంస్థ' నిర్ధారించింది. ఇండో, అమెరికన్లు సేవా తత్పరత నిండిన వ్యక్తులు. ప్రైవేటు రంగాల కంటే ప్రభుత్వ రంగాల్లో సేవలు అందించాలనే ఉత్సాహంతో ఉంటారు. అమెరికాలో మన భారతీయుల విజయాలకు గర్వించాలి అని సిలికాన్‌వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ ఎంఆర్ రంగస్వామి అన్నారు. ఆయన ఇండియాస్‌పొర సంస్థకు అధిపతిగా ఉన్నారు. ఈ సంస్థ అమెరికాలో భారత మూలాలు ఉన్న కీలక వ్యక్తుల వివరాలు సేకరిస్తుంది. బైడెన్ ప్రసంగాల రచయిత వివేక్‌రెడ్డి, కొవిడ్ 19 విషయంలో సలహాదారు డాక్టర్ ఆశీష్ ఝా, క్లైమెట్ పాలసీ సలహాదారు సోనియా అగర్వాల్, క్రిమినల్ జస్టిస్‌పై ప్రత్యేక సలహాదారు చిరాగ్ బయాన్స్, పర్సనల్ మేనేజ్‌మెంట్ హెడ్ కిరణ్ అహూజ, సీనియర్ అడ్వైజర్ నీరా టండన్ వంటి వారు ఉన్నారు. గత వారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అమెరికాలోని భారత రాయబారి తరణ్ జీత్‌సింగ్ సంధు నిర్వహించిన కార్యక్రమానికి బైడెన్ కార్యవర్గంలో కీలక స్థానాల్లో ఉన్న భారతీయులు అందరూ హాజరయ్యారు. రొనాల్డ్ రీగన్ తొలిసారి భారతీయులను అధ్యక్ష కార్యవర్గంలోకి తీసుకోవడం మొదలుపెట్టారు. ఇక పలు రాష్ట్రాల్లో వివిధ చట్టసభల్లో దాదాపు 40 మంది ఇండో, అమెరికన్ భారతీయులు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరిలో అమెరికా ప్రతినిధుల సభ సభ్యులు కూడా ఉన్నారు. ఇక దాదాపు 20 మంది భారతీయులు అమెరికాలోని టాప్ కంపెనీల్లో కీలక పోస్టుల్లో ఉన్న విషయం తెలిసిందే.



## రాజకీయ పార్టీలన్నీ ఉచితాలవైపే

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారతీయ జనతాపార్టీతో సహా రాజకీయ పార్టీలన్నీ ఉచిత హామీల పక్షంవైపే ఉన్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ అన్నారు. అందుకే ఏవి ఉచితాలో ఏవి సంక్షేమ పథకాలో తేల్చేందుకు న్యాయ వ్యవస్థ జోక్యంచేసుకోవాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికలవేళ ఉచిత హామీలిచ్చే పార్టీల గుర్తింపును రద్దుచేయాలంటూ దాఖలయిన వ్యాజ్యంపై జస్టిస్ రమణ, జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ సిటి రవికుమార్‌ల ధర్మాసనం విచారణచేపట్టింది. ఉచితాలు అందరికీ కావాల్సిందే. పార్టీలు ఈ విషయమై ఒక్కోతాటిపై ఉన్నాయని, అందుకే ప్రజల్లో విస్తృతంగా చర్చజరగాలన్న ఉద్దేశ్యంతోనే న్యాయవ్యవస్థ జోక్యం అనివార్యం అయిందని రమణ అన్నారు. ఉచితాలపై డిఎంకె చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వాళ్లతీరు దురదృష్టకరమని తెలివితేటలు ఏ ఒక్క వ్యక్తికో, పార్టీకో పరిమితం కాదని గుర్తుంచుకోవాలని డిఎంకె తరపు న్యాయవాదికి చురకలు అంటించారు. ఉచితాలపై వస్తున్న విమర్శలను ఒక నిర్దిష్టమైన ప్రత్యేక వ్యవస్థద్వారా పరిష్కరించాలని సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్ అన్నారు. వీటి కట్టడికి కేంద్ర ఆర్థిక సంఘం పర్యవేక్షణలో చట్టబద్ధమైన అధికారాలతో ఓప్యానెల్‌ను ఏర్పాటుచేయాలి. ఉచితాలు బడ్జెట్‌లో మూడుశాతం మించకుండాచూడాలని ఒకవేళ మించితే తర్వాత ఏడాదిలో ఆ రాష్ట్రాలకు ఆర్థికసంఘం కేటాయింపులు తగ్గించాలని సూచించారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పేదలకు సైకిళ్లకూడా ఇస్తున్నట్లు తెలిపారు. సంక్షేమపథకాలను ఎవ్వరూ వద్దనరని టివిల వంటివాటిని ఉచి తంగా పంచడంపైనే అభ్యంతరాలున్నాయని కేంద్రం తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా అన్నారు. ఉచిత పథకాలకు నిధులెలా సమీకరిస్తారన్నది ఎన్నికల మేనిఫెస్టో లోనే పార్టీలు స్పష్టంగా చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు డిమాండ్‌చేసారు.



సిజెఐ ఎన్వీరమణ

## జార్ఖండ్ సిఎం సన్నిహితుడి ఇంట్లో ఇడి సోదాలు

## రెండు ఎకె47 తుపాకులు సీజ్



**రాంచీ, ఆగస్టు 24:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రాంచీలో బుధవారం విస్తృత సోదాలు నిర్వహించారు. ప్రేమ్ ప్రకాశ్ అనే వ్యక్తి ఇంట్లో రెండు ఎకె47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈయన జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్‌కు సన్నిహితుడు కావడం చర్చనీయాంశమైంది. ప్రేమ్ ప్రకాశ్ ఈ ఆయుధాలు అక్రమంగా కలిగి ఉన్నారా? అనే విషయంపై మాత్రం ఇడి అధికారులు స్పష్టత ఇవ్వలేదు. వీటిని సీజ్ చేసి విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. రూ.100 కోట్ల మైనింగ్ కుంభకోణానికి సంబంధించి ఇడి అధికారులు బుధవారం జార్ఖండ్, బీహార్, తమిళనాడు, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 20 చోట్ల తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం కస్టడీలో ఉన్న సిఎం సన్నిహితుడు పంకజ్ మిశ్రా, బచ్చు యాదవ్‌లు ఇచ్చిన సమాచారం మేరకు అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. పంకజ్ మిశ్రా, అతని సన్నిహితుల నివాసాల్లో ఇడి అధికారులు జులై 8నే దాడులుచేశారు. మొత్తం 19 చోట్ల సోదాలు చేశారు. మార్చిలోనే వీరిపై మనీలాండరింగ్ కేసు నమోదుచేశారు. అక్రమంగా ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. మైనింగ్ స్కామ్‌కు సంబంధించి ఇడి అధికారులు ఇప్పటికే పలు ఆధారాలు సేకరించారు. సోదాల్లో కీలకమైన పత్రాలు, బ్యాంకు బ్యాలెన్స్‌కు సంబంధించిన వివరాలు లభించాయి. అయితే ప్రేమ్ ప్రకాశ్ ఇంట్లో లభించిన ఎకె 47 తుపాకుల విషయంపై ఆయన గానీ, సిఎం సోరెన్ గానీ స్పందించలేదు.



## నితీశ్ ప్రభుత్వం పైచేయి

## బెట్టువీడిన బిజెపి నేత

## స్పీకర్ పదవికి రాజీనామా

**పాట్నా, ఆగస్టు 24:** బీహార్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని జనతా దళ్ (యునైటెడ్-రాష్ట్రీయ జనతాదళ్ సంకీర్ణ ప్రభుత్వం బల పరీక్షను నిరూపించుకోవడానికి సమాయత్తమవుతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. స్పీకర్ విజయ్ కుమార్ సిన్హా తన పదవికి రాజీనామాచేశారు. బల పరీక్ష అరగంట ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది. నిజానికి తన పదవికి రాజీనామా చేయడానికి విజయ్ కుమార్ సిన్హా తొలుత అంగీకరించలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాను రాజీనామా చేయబోనంటూ మొండికేశారు. బిజెపికి చెందిన సీనియర్ శాసన సభ్యుడాయన. జెడియు-ఆర్జెడీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడానికి ముందు నుంచీ గట్టిగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈ పొత్తు పట్ల గతంలో ఘాటు వ్యాఖ్యలు కూడా చేశారు.

బిజెపికి చెంది ఎమ్మెల్యే స్పీకర్ స్థానంలో ఉండడం వల్ల నిరూపణ సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.

## ప్రతి పదిలక్షల జనాభాలో 77 వేలమందికి కరోనా

## ప్రపంచంలో 60.27 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు

## 64.77 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 24:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ వ్యాప్తిచెందుతోంది. గడచిన 24 గంటల్లో 4.84 లక్షలమందికి సోకిన మహమ్మారి వైరస్ ప్రతి పదిలక్షలమందిలో 77,322 మందికి సంక్రమిస్తోంది. అలాగే 831 మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 60.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.77 లక్షలమంది చనిపోయారు. మరో 43,826 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.87 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.03 కోట్లమందికి కరోనాసోకింది. వారిలో 18.96 లక్షలమంది చనిపోయారు. 9358 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.36 కోట్లకుపైబడితే మరో 47.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.18 లక్షలమంది చనిపోయారు. మరో 9635 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.09 కోట్లమందికి కరోనాసోకి 14.61 లక్షలమంది చనిపోయారు. మరో 13,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## యువత ఆకాంక్షలను విస్మరిస్తున్న కాంగ్రెస్



రాజీనామాచేసిన యువనేత జైవీర్ షెర్గిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** కాంగ్రెస్ నాయకుడు జైవీర్ షెర్గిల్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో నిర్ణయాత్మక కీలకశక్తులకు నిస్తేజం ఆవహించిందని, యువత ఆకాంక్షలకు అనుగుణంగా లేవని ఆయన విమర్శించారు. గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురునేతలు కూడా ఏడాదికాలంగా తాను కలవాలని ప్రయత్నించినా తిరస్కరిస్తూ వచ్చారన్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలు కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మక శక్తులకు తెలియడంలేదని, రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీలకు కొంత సమయం ఇస్తే తాను వచ్చి వివరిస్తానని ఏడాదికాలంగా కోరుతున్నానని, అయితే ఇప్పటికి కూడా వారు ఎలాంటి సానుకూలత వ్యక్తంచేయలేదని జైవీర్ షెర్గిల్ ఆరోపించారు. గడచిన ఎనిమిదేళ్లలో కాంగ్రెస్ పార్టీనుంచి తానేమీ తీసుకోలేదని, పార్టీకే పూర్తిసమయం వెచ్చించానన్నారు. ఇపుడు ప్రజలముందు తలవంచేపరిస్థితిని పార్టీనాయకత్వం తెచ్చిందని, ఇలాంటిపరిస్థితులను తాను భరించలేనని షెర్గిల్ స్పష్టంచేసాడు.

## ప్రతిపక్ష నేతల నివాసాలపై సిబిఐ మెరుపుదాడులు

**పాట్నా, ఆగస్టు 24:** మొన్నటికి మొన్న ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల నివాసాలపై కేంద్రీయ దర్యాప్తు సంస్థ, సిబిఐ అధికారులు దాడులు కొనసాగించారు. ఏకంగా ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై కేసులు నమోదు చేశారు. కొందరు సీనియర్ ఐఎఎస్ అధికారులనూ వదల్లేదు. మద్యం పాలసీ కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలను ఎదుర్కొంటోన్న ఎక్సైజ్ కమిషనర్ అరవ గోపీకృష్ణ సస్పెండ్ అయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఈ కేసులో జోక్యం చేసుకుంది. ఈ పరిణామాల మధ్య ఇప్పుడు తాజాగా సిబిఐ అధికారులు బీహార్, జార్ఖండ్‌పై దృష్టిపెట్టారు. రాష్ట్రీయ జనతదళ్ నాయకుల నివాసాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఒకవంక అధికార జనత దళ్-ఆర్జెడీ ప్రభుత్వం బల నిరూపణ కోసం సమాయత్తమవుతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో సిబిఐ అధికారులు దాడులకు పూనుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్జెడీ శాసన మండలి సభ్యులు సునీల్ సింగ్, సుబోధ్ సహాయ్‌ల నివాసంపై బుధవారం తెల్లవారు జాము నుంచీ ఈ దాడులు కొనసాగుతున్నాయి. వారిద్దరితో పాటు ఆర్జెడీ సీనియర్ నాయకులు అష్ఫక్ కరీం, ఫయాజ్ అహ్మద్ నివాసాలపైనా ఈ దాడులు జరిగాయి. భూములకు ప్రతిఫలంగా రైల్వేలో ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు. ఈ సందర్భంగా సిబిఐ అధికారులు కొన్ని కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. జార్ఖండ్‌లోనూ సిబిఐ అధికారులు దాడులు చేపట్టారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సన్నిహితుడు, జార్ఖండ్ ముక్తి మోర్చా శాసన సభ్యుడు పంకజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నారు. కాగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని జనతా దళ్‌తో మొన్నటి వరకు బిజెపి అధికారంలో కొనసాగిన విషయం విదితమే. భేదాభిప్రాయాలు తలెత్తడంతో ఈ రెండు పార్టీలు విడిపోయాయి. తేజస్వి యాదవ్ సారథ్యంలోని ఆర్జెడీ సహకారంతో నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నెలకొల్పారు. జెడియు-ఆర్జెడీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైన అతి కొద్దిరోజుల్లోనే సిబిఐ అధికారులు ఈ దాడులకు శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ దాడుల పట్ల ఆర్జెడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా స్పందించారు. ఈ దాడులు జరుగుతాయని తాము ముందే ఊహించామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల మీద బిజెపి ఇడి, ఐటి, సిబిఐ అధికారులను ప్రయోగించడం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఇప్పుడు ఈ దాడులను ఎదుర్కొంటోన్న నాయకులు బిజెపిలో చేరిన వెంటనే అవన్నీ మాయమవుతాయని ఎద్దేవా చేశారు.

# రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్ల సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్-మధురై- సికింద్రాబాద్ రైలు సర్వీసులు : సికింద్రాబాద్ నుంచి మధురై వెళ్లే నెంబర్ 07191 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 సెప్టెంబర్ 05, 12, 19, 26 తేదీలలో ప్రతి సోమవారం రాత్రి 9:25 గంటలకు బయల్దేరి మధురైకు మంగళవారం ర ఆత్రి 8:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధురై నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07192 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఈ నెల 31, సెప్టెంబర్ 07, 14, 21, 28 తేదీలలో బుధవారం తెల్లవారు జామున 5:30 గంటలకు మధురై నుంచి బయల్దేరి గురువారం ఉదయం 7:25 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, తిరువణ్ణామలై, విల్లుపురం, వృద్ధాచలం, శ్రీరంగం, తిరుచిరాపల్లి, డిండిగల్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. యశ్వంతపూర్-కాచిగూడ-యశ్వంతపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ పొడిగింపు : యశ్వంతపూర్-కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 16569/70 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సెప్టెంబర్ 02వ తేది నుంచి తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 16569 వీక్లీ ఎక్స్‌ప్రెస్, ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి, శనివారం తెల్లవారుజామున 3:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో యలహంక, గౌరిబదనూరు, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, కర్నూలు, గద్వాల, మహబూబ్ నగర్ రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

తిరుగు ప్రయాణంలో కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 16570 వీక్లీ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 3 నుంచి ప్రతి శనివారం మధ్యాహ్నం 3:45 గంటలకు కిచిగూడ నుంచి బయల్దేరి, ఆదివారం తెల్లవారుజామున 3:00 గటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, శ్రీరాంనగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, గౌరిబిదనూరు, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



# వైభవంగా రథోత్సవం

## - భక్తులతో కిటకిటలాడిన గొలగమూడి
## - పట్టు వస్త్రసాలు సమర్పించిన మంత్రి కాకాణి

**వెంకటాచలం(నెల్లూరు), ఆగస్టు 24, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం మండలం గొలగమూడి అవధూత వెంకయ్యస్వామి 40వ ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఆరాధనోత్సవాలను ఈవో బాలసుబ్రహ్మణ్యం, ఆలయ కమిటటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు గొలగమూడికి చేరుకుని వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవాలను తిలకించారు. ఉదయం 10 గంటలకు రథోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించి వెంకయ్య స్వామిని రథోత్సవంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఈవో బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రథాన్ని లాగి ప్రారంభించారు. అనంతరం భక్తులు గొలగమూడి గ్రామంలో రథోత్సవాన్ని ఓం నారాయణ... ఆది నారాయణ... అంటూ కోలాహలంగా రథోత్సవం నిర్వహించారు. రథం వెళ్లే మార్గంలో మహిళలు రంగవల్లులతో తీర్చిదిద్ది రథంపై ఉప్పు, మిరియాలు, గుమ్మడికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రథంపై చిరుదరహాసంతో ఆశీనులైన స్వామిని దర్శించుకుని భక్తులు తమ జన్మ ధన్యమైనట్లు భావించి ఆనందపరవశంలో మునిగి తేలారు. రథోత్సవానికి ఉభయకర్తలుగా పచ్చా సురేష్‌నాయుడు, వెంకటేష్‌నాయుడు, రాధాకృష్ణ నాయుడు, సౌత్ ఆములూరు వాసులు వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇసుకపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్యసేవలు అందించారు. నెల్లూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా ఆరాధనోత్సవాలను నిర్వహించారు.

వెంకయ్యస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి కాకాణి... ఆరాధనోత్సవాల్లో భాగంగా పట్టు వస్త్రాలు స్వామివారికి స్థానిక శాసనసభ్యులు సమర్పిస్తారు. అందులో భాగంగా ఇప్పటివరకు రెండు సార్లు శాసనసభ్యులుగా, 8 సార్లు భగవాన్ వెంకయ్యస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ ఏడాది మంత్రిగా 9వ సారి వెంకయ్యస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించే బాధ్యత కల్పించిన సర్వేపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఎల్లప్పుడు ఉండాలని స్వామిని వేడుకొన్నట్లు తెలిపారు. ఈవో బాలసుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యుల కృషితో వెంకయ్యస్వామి ఆలయ అభివృద్ధికి దాదాపు రూ.100 కోట్లపైన ఆస్తులు సమకూరాయని, ఆస్తుల పరిరక్షణకు ఈవో బాలసుబ్రహ్మణ్యం, పాలక మండలి చిత్త శుద్ధితో పని చేస్తుందంటూ మంత్రి అభినందించారు. స్వామి ఆశీస్సులు పదిలంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం నిడిగుంటపాళెం గ్రామానికి చెందిన స్వర్గీయ కట్టంరెడ్డి విజయమోహన్‌రెడ్డి, సతీమణి రాజ్యలక్ష్మి, సుజిత్‌రెడ్డి ప్రతి ఏటా ఆరాధనోత్సవాల రోజున భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి వడ్డించారు.

శోభాయమానంగా తెప్పోత్సవం... భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి తెప్పోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. తెప్పోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో కోనేరు చుట్టూ బారులు తీరారు. స్వామివారిని ప్రత్యేక పూలతో తెప్పను సుందరంగా అలంకరించి స్వామిని తెప్పపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి తెప్పపై కోనేటిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కోనేరు చుట్టూ విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించి తెప్ప మహోత్సవం జరుగుతున్న సందర్భంలో భారీగా బాణసంచా కాల్చి భక్తులను అలరింపజేశారు.

# నియంత్రణ లేని టిడిపికి నిత్యం భయమే!

## రోజు రోజుకు బలపడుతున్న వైఎస్సార్సీపి - వైఎస్ జగన్‌కు జనాదరణ పెరగుతోందని తాజాగా అనేక సర్వేలు - వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట ్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో జనాదరణ పెరగుతుందని తాజా సర్వేలు చెప్పడంతో తెలుగుదేశం పార్టీలో అంతులేని గందరగోళం, అయోమయం నెలకొందని వైఎస్సార్‌సీపీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఒక రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా వున్న ఏ పార్టీ అయినా అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిన్నర ముందు ఉత్సాహంతో ముందుకు సాగాలి కానీ తెలుగుదేశం పార్టీలో ఆ పరిస్థితి లేదన్నారు. పాలకపక్షమైన వైఎస్సార్‌సీపీ రోజు రోజుకు జనంలో బలపడుతోందని చెప్పారు. మూడేళ్ళ పాలన తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ఏమాత్రం ప్రజా వ్యతిరేకత లేదని చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డిపై జనాదరణ రోజు రోజుకు పెరుగుతోందని తాజాగా అనేక సర్వేలు చెబుతున్నాయని వెల్లడించారు. దీంతో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు గారి పార్టీలో అంతులేని గందరగోళం, అయోమయం పొంగిపొర్లుతున్నాయన్నారు. జోడు ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో మిత్రపక్షం ఏదీ లేక దిక్కులు చూడడం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్‌ల ఫుల్ టైం వ్యాపకంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఏపీలో విపక్షానికి దారీతెన్నూలేని ఈ అధ్వాన్న పరిస్థితుల్లో హైదరాబాద్ వచ్చిన కేంద్ర హోంమంత్రి పర్యటన తెలుగుదేశంటలను, ఆ పార్టీ 'అగ్రనేతల్లో' మరింత అయోమయానికి గురిచేసిందన్నారు. నగరం సమీపంలోని ఓ మీడియా గ్రూపు అధిపతి ఇంటికి ఈ బీజేపీ మంత్రి వెళ్తే... అది తమకు అనుకూల పరిణామమని ఈ పచ్చచొక్కాల పార్టీ నేతలు, కార్యకర్తలు అనుకున్నారని చెప్పారు. మరోవైపు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు మనుమడైన తెలుగు సినీ హీరోకు ఇదే కేంద్రమంత్రిని ఓ హోటల్‌లో కలవడానికి ఆహ్వానం అందితే... ఇదే పసుపు పచ్చ శిబిరం కంగారు పడిపోయిందన్నారు. ఎక్కడ ఈ యువ హీరో బీజేపీకి మద్దతుదారుగా మారిపోతాడోననే భయం టీడీపీని చుట్టుముట్టిందని చెప్పారు. ఇలా తన నియంత్రణలో లేని పరిణామాలను టీడీపీ, దాని నేతలు అర్థం చేసుకోలేకపోతున్నారని వెల్లడించారు.



# తెలుగు అకాడమీని ఎపికి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌దే!

## - నేడు ఘనంగా 'గిడుగు' భాషోత్సవాలు
## - తెలుగు అకాడమీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 24 ప్రభాతవార్త:** నిన్నటి దాకా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలుగు అకాడమీని,దాని తాలూకు నిధులను మన రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలుగు అకాడమీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన గత టిడిపి ప్రభుత్వం తెలుగు అకాడమీని ఏమాత్రం పట్టించుకోకుండా వదిలేసిందన్నారు.అయితే ప్రస్తుత సిఎం జగన్ హైకోర్టులో అలాగే సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా న్యాయవాదిని నియమించి మన అకాడమీని,మనకు రావాల్సిన నిధులను,సిబ్బందిని రప్పించడం ఆనందంగా ఉందన్నారు.తెలుగు మరియు సంస్కృత అకాడమీలకు తనను ఛైర్మన్ చేసిన సిఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె చెప్పారు.నేడు' గిడుగు' భాషోత్సవాలను స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోనిసెనేట్ హాల్ నందు ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో భాగంగా సాహిత్యరంగంలో ఎనలేని సేవలను అందించిన ఆచార్య బ్రహ్మశ్రీ డా॥కుప్పావిశ్వనాథశాస్త్రి,డా॥ప్రసన్న శ్రీ,పద్యనాటకరంగంలో డా॥మీగడ రామలింగస్వామి,అవధానరంగంలో డా॥నరాల రామారెడ్డి,కథాసాహిత్యంలో మహమ్మద్ ఖదీర్‌బాబు,కవిత్వం-విమర్శలో డా॥సమ్మెట నాగ మల్లేశ్వరరావులకు పురస్కారాలు అందచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి,మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,బొత్స సత్యనారాయణ,కారుమూరి నాగేశ్వరరావు,ఉన్నత పాఠశాల ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు,ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య కె.హేమచంద్రారెడ్డి,ఎస్వీయు ఉప కులపతి రాజారెడ్డి,సభాధ్యక్షుడిగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిలు పాల్గొంటారని ఆమె వివరించారు.ఈ సమావేశంలో అకాడమీ ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఆంజనేయులు,రీసెర్చ్ ఆఫీసర్ రాజ్యలక్ష్మిలు పాల్గొన్నారు.

# కార్మిక మంత్రుల జాతీయ సదస్సును అడ్డుకుంటాం!

## - సిపిఎం మాజీ ఎంపి పి.మధు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తిరుపతిలో నేటి నుండి జరగనున్న అన్ని రాష్ట్రాల కార్మిక మంత్రుల జాతీయ సదస్సును అడ్డుకుంటామని సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంపి పి.మధు అన్నారు.బుధవారం స్థానిక యశోదనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో లేబర్ కోడ్ రూల్స్ ఫైనల్ చేసి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.కేంద్రం బరితెగించి చేస్తున్న ఈ కుట్రకు రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సైతం వంతపాడటం బాధాకరమన్నారు.స్వాతంత్ర్యానికి ముందు నుంచే సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం హరించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.లేబర్ కోడ్ పేరుతో నాలుగు కోడ్లు కింద మార్చి సంఘటిత,అసంఘటిత రంగంలోని కార్మికుల హక్కులను కాలరాస్తోందని కేంద్రంపై విరుచుకుపడ్డారు.విద్యుత్ సవరణ చట్టానికి ఆమోదం తెలిపేందుకు పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం బిల్లు పెడుతోందని,దీనికి ఎన్డీయే భాగస్వామ్యంలోని ఒకటి రెండు పార్టీలు తప్ప మిగలిన అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.ఈ బిల్లు వల్ల విద్యుత్తు ఉత్పత్తికి అయ్యే ఖర్చు మొత్తం వినియోగదారుల నుండే వసూలు చేయడం జరుగుతుందన్నారు.బడా కార్పొరేట్ శక్తులైన అంబానీ,అదానీలకు లక్షల కోట్ల రూ॥ల రాయితీలు ప్రకటిస్తున్న మోడీ ప్రభుత్వం.. సామాన్యుడిపై భారం మోపడం దుర్మార్గమన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజలపై భారం మోపేందుకే జిఎస్టీని తీసుకొచ్చిందని,ఇది చాలా ప్రమాదకరమని కమ్యూనిస్టులు మాత్రమే అప్పుడు వ్యతిరేకించారని గుర్తు చేశారు.అప్పుడు దేశంలోని అన్ని పార్టీల సహకారంతో జిఎస్టీ బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేశారు.ఇప్పుడు ఆఖరికి స్మశానానికి సైతం జిఎస్టీ అమలు చేస్తూ రాష్ట్రాల ఆదాయానికి గండికొడుతున్నారని ధ్వజమెత్తారు.ఒకే దేశం ఒకే పన్ను అంటూ జిఎస్టీని తీసుకొచ్చి రాష్ట్రాలపై పెత్తనం చేస్తున్నారని అన్నారు. ఆదాయ పన్ను శాఖ బారి నుండి బయట పడవచ్చని గతంలో జిఎస్టీకి మద్దతు తెలిపిన రాష్ట్రాలు ఇప్పుడు లబోదిబోమంటున్నాయని అన్నారు.కేంద్రం తీసుకొస్తున్న బిల్లును తెలంగాణ వ్యతిరేకిస్తోందని, వైసిపి ప్రభుత్వం కూడా కొన్నింటిపై నిరసన గళం విప్పుతోందన్నారు.ఇప్పుడు కేంద్రం తీసుకొస్తున్న విద్యుత్ చట్ట సవరణ,కార్మికుల చట్ట సవరణ బిల్లులు కూడా అలాంటివేనని,ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవేనని అన్నారు.ఇలాంటి వాటిని ప్రతి ఒక్క పౌరుడు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని,కార్మికుల హక్కుల సవరణ సదస్సు నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గాలని కోరారు.లేని పక్షంలో ఈ సదస్సును పెద్దఎత్తున అడ్డుకుంటామని,ముందస్తు అరెస్టులకు భయపడమని,అవసరమైతే జైలుకు వెళ్లడానికి సైతం వెనకడుగు వేయబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్మిక హక్కులను హరించే ఈ సదస్సును అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నేతలు కందారపు మురళి,జి.బాలసుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణో.. మరొకరో కోరుకున్నంత మాత్రాన వైఎస్సార్సీపి ని విముక్తి చేయలేరు

## టిటిడి ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన పాలన అందించే ప్రభుత్వాన్ని ప్రజలే కోరుకుంటారని టీటీడీ ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణో.. మరొకరో కోరుకున్నంత మాత్రాన్న వైఎస్సార్‌సీపీని విముక్తి చేయలేరని, విముక్తి ఎవరికి కల్పించాలో ప్రజలే నిర్ణయిస్తారని ఆయన స్పష్టంచేశారు. ప్రజల ఆదరాభిమానాలు, ప్రజలకు ఏ ప్రభుత్వం మేలు చేస్తోందో.. ఆ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారని ఆయన వివరించారు. మూడున్నరేళ్ళలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమి చేసిందనేది ప్రజలకు తెలుసునని, ఇటువంటి ప్రభుత్వమే మరోమారు అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.



# ఇంద్రకీలాద్రిపై హుండీ లెక్కింపులు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 24, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగా రూ.2,98,83,293/-లు నగదుగాను, 864 గ్రాములు బంగారం రూపకంగాను, 6,643 కిలో గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీల ద్వారా రూ.62,190/-లు మూలధనంకు చేరిందని ఆలయ ఇవో డి.భ్రమరాంబ తెలిపారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న ఎపిఎస్‌ఆర్‌టిసి కార్గో సేవలు

## ఆర్టీసీ ఎండి సి.హెచ్.ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఆగస్టు 24. ప్రభాతవార్త.** తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, అందరికి అందుబాటులో ఏపిఎస్‌ఆర్‌టిసి కార్గో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని ఆర్టీసీ ఎండి సి.హెచ్.ద్వారకా తిరుమలరావు అన్నారు. బుధవారం కార్గో ప్రచార మాసోత్సవ ముగింపులో భాగంగా ఎండి ద్వారకా తిరుమలరావు విజయవాడ కార్గో కార్యాలయానికి వెళ్లి 26 జిల్లాల ప్రజా రవాణా అధికారులకు మరియు 4-జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు తన వంతు బాధ్యతగా ఫ్యామిలి విజడమ్ అనే మనో వికాస పుస్తకాన్ని డోర్ డెలివరి విధానంలో పంపించారు. ప్రచార మాసోత్సవాలలో కార్గో వృద్ధికి ప్రతి ఉద్యోగి తనవంతుగా 3 కార్గో డోర్ డెలివరీ బుకింగ్స్ చేయాలని ఇప్పటికే సూచనలు చేసిన దరిమిలా, వారందరికి స్ఫూర్తిని కలిగించేలా ఆర్టీసీ ఎండి తన వంతు బాధ్యతగా 30 డోర్ డెలివరీ కార్గో బుకింగ్స్‌ను చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. విజయవాడ పిఎన్‌బిఎస్‌లోని ఎరైవాల్ బ్లాక్‌లోని కార్గో కార్యాలయానికి ఎండి ద్వారకా తిరుమలరావు చేరుకోగానే అక్కడి అధికారులైన జోన్-2 (విజయవాడ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు, కృష్ణ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.వై.దానం సాదర ఆహ్వానం పలికారు. అనంతరం కార్గో కౌంటర్ ద్వారా పుస్తకాలు పంపించారు. అధికారులకు ఆ పుస్తకం యొక్క గొప్పతనాన్ని వివరించారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగ ధర్మాన్ని, కుటుంబ భాద్యతలను సమ పాళ్లలో నిర్వహిస్తూ ఉండాలన్నారు. దశాబ్దం కిందట ఆ పుస్తకాన్ని చదివినానని, అందులో వ్యక్తిగత జీవితానికి, ఉద్యోగ జీవితానికి సంబంధించి ఎన్నో గొప్ప విషయాలు ఆ పుస్తకంలో ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలలో ఎందరినో ప్రబావితం చేసిన ఆ పుస్తకాన్ని కార్గో ద్వారా అందరికి పంపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్గోలో ప్రవేశ పెట్టిన యుపిఐ విధానాన్ని కూడా ఎండి ద్వారకా తిరుమలరావు పరిశీలించారు. కార్యక్రమంలో కార్గో అధికారులు, బస్‌స్టేషన్ ఏటిఎంలు, డిప్యూటి సిటిఎం, విజయవాడ జోన్ అధికారలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తీవ్ర ఉద్రిక్తత నడుమ జవాన్ సూర్యప్రకాష్‌రెడ్డి అంతిమయాత్ర



## - జవాన్ మృతికి కారకులపై కేసు నమోదు చేయాలని భౌతికకాయంతో జాతీయ రహదారిపై బైఠాయింపు
## - ఎఎస్పి మహేష్ హామీతో ఆందోళన విరమణ

**చిన్నగంజాం, ఆగష్టు 24, ప్రభాతవార్త** యావత్ దేశం నివ్వెర పోయేలా సంచలనంగా సృష్టించి బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలానికి చెందిన ఆర్మీ జవాన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి అంతిమయాత్ర బుధవారం ఉద్రిక్తతల మధ్య జరిగింది. బుధవారం మధ్యాహ్నం సమయంలో ఆర్మీ లాంఛనాలతో జాతీయ జెండా కప్పి ఉంచిన సూర్యప్రకాష్‌రెడ్డి భౌతికకాయం స్వగ్రామానికి చేరుకోగా బంధువులు పూలతో అలంకరించి వాహనంలో ఉంచి ర్యాలీగా బయలుదేరారు. అంతిమయాత్ర పోలీసు స్టేషన్‌కు చేరుగానే సూర్యప్రకాషరెడ్డి మృతికి కారకులపై కేసు నమోదు చేయాలని భౌతికకాయంతో బైటాయించారు. దేశానికి సేవ చేసే జవాన్‌ను తప్పుడు కేసులు బనాయించి మానసికంగా వేదించడం వల్లే జవాన్ బలవన్మరణం పాలవడానికి కారకులపై కేసు నమోదు చేయాలని ఎస్పీ స్థాయి అధికారులతో కేసు విచారణ చేపట్టాలని, అలా జరగని పక్షంలో భౌతికాయాన్ని తరలించేది లేదని స్టేషన్ ముందు బైటాయించారు. పోలీసుల నుండి నిర్దిష్ట హామీ రాకపోవడంతో భౌతికకాయంతో 400మంది జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో కిలో మీటర్ల వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అడిషనల్ ఎస్పీ మహేష్ ఆందోళన కారులతో సంప్రదింపులు జరిపారు. జవాన్ మృతికి కారకులపై కేసు నమోదు చేస్తామని విచారణ జరిపి వేదింపులు నిజమని తేలితే సీఐని సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# 22 నుండి మహాలయ అమావాస్య టూరిజం రైలు

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** టూరిజం పెంపులో భాగంగా రైల్వేశాఖ ప్రైవేటు భాగస్వామ్యంతో మహాలయ అమావాస్య టూరిజం రైలును ఈనెల 22 న టూరిజం ప్యాకేజ్ వివరాలు తెలుపుతున్న సీనియర్ డిసిఎం రాంబాబునడుపుతోందని విజయవాడ రైల్వే డివిజన్ సీనియర్ డిసిఎం వావిలపల్లి రాంబాబు తెలిపారు. విజయవాడలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ట్రావెల్ టైంస్(ఇండియా) ప్రై.లి. సంస్థతో కలిసి రైల్వే శాఖ నడిపే ఈ రైలు విజయవాడ మీదుగా కుటుంబ పరంగా పర్యాటకులకు ఎంతో ఉపయుక్తంగా వుంటుందన్నారు. పెద్దలకు పిండప్రధానం చేయడానికి రైల్వే-ఉలా రైల్ టూరిజం పేరిట కాశీ, మరియు దివ్యదేశ యాత్ర చేపట్టిందన్నారు. ఈనెల 22న మధురైలో బయల్దేరే ఈ రైలు నెల్లూరు, ఒంగోలు మీదుగా విజయవాడకు అదేరోజు రాత్రి వస్తుందని, విజయవాడ నుండి ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో 25న, గయలో మహాలయ అమావాస్య రోజన పిండప్రధానం, 26న గంగాస్నానం, అయోధ్య, ఇతర పర్యాటక ప్రదేశాలయిన హరిద్వార్, ఢిల్లీ వెళ్ళి అక్కడినుండి అక్టోబర్ 3న అంటే మొత్తం 12 రోజుల ప్రయాణం సాగించి విజయవాడకు చేరుకుంటుందన్నారు. అన్ని పన్నులు కలిపి ఒక్కొక్కరికి రు.38,600లు స్లీపర్‌క్లాస్‌కు, ఏసి త్రీటైర్‌లో రు. 46.200లు చెల్లించాలన్నారు. వివరాలకు 7416718800 ఫోన్ ద్వారా, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.యుఎన్ఎఆర్ఎఐఎల్.కామ్ విజయవా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ట్రావెల్ టైంస్ ఎండి విఘేష్ గణేష్, రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నుస్రత్ ఎం మండ్రూప్‌కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



టూరిజం ప్యాకేజ్ వివరాలు తెలుపుతున్న సీనియర్ డిసిఎం రాంబాబు

# రైతులకు సేవలందించడంలో ఎఎంసి ప్రధమ స్థానంలో నిలవాలి : ఆళ్లనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** రైతులకు సేవలు అందించంలో రాష్ట్రంలోనే ఏలూరు మార్కెట్ యార్డు ప్రధమ స్థానంలో నిలపడానికి పాలకమండలి కృషి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ కాళీకృష్ణ అన్నారు. బుధవారం ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, దెందులూరు ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి హయాంలో మూడు సంవత్సరాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరిగిందన్నారు.

ఏలూరు మార్కెట్ యార్డు అభివృద్ధి పంచడానికి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఏలూరు ఎంపి, దెందులూరఉ ఎమ్మెల్యేల సహకారంతో మార్కెట్ యారడ్డును మరింత అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. గత పాలకవర్గమండలి మార్కెట్ యార్డును ఎంతో అభివృద్ధి పరిచారని, అదే స్ఫూర్తితో నూతన పాలకమండలి సభ్యులు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు. కార్మికుల పిల్లలు కార్మికులుగా మారకుండా మంచి భవిష్యత్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ఉన్నత విద్యతోపాటు నివసించడానికి కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజకీయ, కుల, మత, వర్గ బేధాలకు తావులేకుండా ప్రజల అవసరాలు మేరకు సంంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎన్నడూలేని విధంగా ఏలూరులో పేద ప్రజలకు 30 వేల మందికి ఇళ్ళ స్థలాలను అందజేశామన్నారు. ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వాన్ని సంక్షేమ బాటలో నడిపిస్తున్నారన్నారు. ఏలూరులో సుమారు 40 సంవత్సరాల నుండి మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఆలోచన వున్నప్పటికీ గత ప్రభుత్వాలు ముందుకు రాలేదని, అయితే ఎమ్మెల్యే ఆళ్ళనాని కృషితో సిఎం జగన్ మెడికల్ కాలేజి ఏర్పాటుకు అనుమతించడం జరిగిందని, వచ్చే ఏడాది నుండి కళాశాల అడ్మిషన్లు ప్రారంభిస్తున్నారన్నారు. పామాయిల్, మొక్కజొన్న సాగు చేసే రైతులను సిఎం జగన్ ఆదుకుని భరోసా ఇచ్చారన్నారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పార్టీలకు అతీతంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ప్రయాణికులతో కాలువలో కొట్టుకుపోయిన ఆటో ప్రయాణికులను కాపాడిన యువకులు



**రాజవొమ్మంగి, అగష్టు 24, ప్రభాతవార్త** బుధవారం మద్యాహ్నం కురిసిన వర్షానికి అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం నెల్లిమెట్ల-నెల్లిమెట్ల కాలనీ గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రోడ్డు ప్రవహిస్తున్న వాగు ప్రవాహానికి రాజవొమ్మంగి నుండి లబ్బర్తి ప్రయాణికులను తీసుకుని వెళ్తున్న ఆటో కొట్టుకుని పోయింది. నెల్లిమెట్ల గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజన యువకులు చాకచక్యంతో ప్రయాణికులు, ఆటో డ్రైవర్‌ను కాపాడి ఒడ్డుకు తీసుకుని వచ్చారు. వాగు ప్రవాహం తగ్గే వరకూ ఆటో మయటకు తీసే అవకాశం లేదు. గిరిజన యువకులను రాజవొమ్మంగి సిఐ రవికుమార్, ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ అభినందించారు. ప్రతీ ఏడాది ఈవాగు ప్రవాహానికి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ వంతెన నిర్మించాలని ఐదు పంచాయితీలు, 20 గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు మొరపెట్టుకొంటున్నా ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు.

## పులివెందుల బస్టాండును మోడల్ బస్టాండుగా నిర్మిస్తాం : ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి

**పులివెందుల రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే పులివెందుల ఆర్టీసీ బస్టాండును మోడల్ బస్టాండుగా నిర్మిస్తామని ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎండీ ద్వారక తిరుమలరావులు అన్నారు. పులివెందులలో బుధవారం సాయంత్రం వారు పర్యటించారు. ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న బస్టాండు ప్రాంగణాన్ని పరిశీలించారు. పనుల నమూనాను మ్యాపు ద్వారా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రూ.35కోట్ల వ్యయంతో అధునాతన టెక్నాలజీతో బస్టాండు ఏర్పాటుకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. డిసెంబరు 20నాటికి నిర్మాణాలు పూర్తి చేసి బస్టాండును ఉపయోగంలోకి తెస్తామని ఆయన చెప్పారు. ప్రయాణికుల సౌకర్యం కోసమే ఆధునిక టెక్నాలజీని ఇక్కడ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది పులివెందుల నూతన బస్టాండుపై విమర్శలు చేస్తున్నారని, అలాంటి వారి మాటలకు త్వరలోనే సమాధానంగా బస్టాండు చూస్తే వారికే తెలుస్తుందన్నారు. పులివెందుల నుండి విజయవాడ, హైదరాబాదులకు వోల్వో సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి బహిష్కరించాలి

### స్పీకర్‌కు ఎంఐఎం లేఖ

### అసెంబ్లీ కార్యదర్శికి లేఖను అందించిన పాషాఖాద్రీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** మొహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని ఎంఐఎం శాసనసభా పక్షం అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ స్పీకర్‌కు లేఖ రాశారు. ఆ లేఖ ప్రతిని అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులుకు బుధవారంనాడు అసెంబ్లీకి వెళ్లి స్వయంగా అందజేశారు. అసెంబ్లీ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన దానికి వ్యతిరేకంగా రాజాసింగ్ మాట్లాడుతున్నాడని ఆ లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ఆయన మాటలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి బహిష్కరించడమే గాకుండా అతనిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించాలని కోరారు. కాగా, సెక్షన్ 41 సిఆర్‌పిసి కింద నోటీస్ ఇవ్వలేదనే కారణంతో రాజాసింగ్‌కు బెయిల్ ఇచ్చారని ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి అన్నారు. ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ చట్టం ప్రకారం మరోసారి రాజాసింగ్‌ను అరెస్ట్ చేయాలని కోరారు. హైదరాబాద్‌లో,రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశంతోనే రాజాసింగ్ ఆ వీడియో విడుదల చేశారని ఆయన మండిపడ్డారు. రాజాసింగ్‌ను అరెస్ట్ చేసి వీడియో శాంపిల్స్ తీసుకోవాలని కోరారు. రాజాసింగ్‌ను బిజెపి సస్పెండ్ చేయడం కంటి తుడుపు చర్య మాత్రమేనని ఆయన అన్నారు. నుపుర్‌శర్మను ఇప్పటివరకు పార్టీ నుంచి బహిష్కరించలేదని ఓవైసి చెప్పారు.

## క్రీడలు సమానత్వాన్ని బోధిస్తాయి

### భారత్ మాజీ హాకీ కెప్టెన్ విరేన్




విరేన్ రాస్క్వినహా

**పటాన్‌చెరు, ఆగస్టు 24, ప్రభాత వార్త:** క్రీడలతో సమానత్వాన్ని, బృంద నిర్మాణాన్ని, క్రమశిక్షణ, పట్టుదల, న్యాయంగా ఉండటం, గౌరవించడం లాంటి విలువలు అలవడు తాయని భారతీయ హాకీ మాజీ కెప్టెన్, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ ఎంపి అండ్ సిఇఒ విరేన్ రాస్క్వినహా అన్నారు. ఛేంజిమేకర్స్ సీరిస్‌లో భాగంగా బుధవారం పటాన్‌చెరువు సమీపంలోని గీతం ప్రాంగణంలో విద్యార్థులతో విరేన్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విరెన్ తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ క్రీడా సంస్కృతిఉండేదని, క్రీడలను ప్రోత్సహించేవారికి పేర్కొన్నారు. ముంబయి హాకి జూనియర్ జట్టుకు కేప్టెన్‌గా, 24ఏండ్ల తరువాత తమ జట్టును ఫైనల్‌కు చేర్చానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రతి నిత్యం 15 నుంచి 30 నిమిషాల పాటు నడవాలని, శరీరాన్ని వంచి, మెలితిప్పే వ్యాయామాలు చేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన భారత్ కోసం క్రీడా సంస్కృతిని పెంపొం దించాలని సూచించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు విరెన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విజిటింగ్ ఫ్యాకల్టీ స్మితాశర్మ, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడలకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పన టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆబ్కారీ, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రభుత్వం తీసకున్న చర్యల ఫలితంగా రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఇటీవల జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈనెల 18, 19 తేదీల్లో బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో జరిగిన పారా ఒలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు లోకేశ్వరి, బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, చైర్మన్ వాసుదేవరెడ్డితో కలసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారలు అద్భుతమైన ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని రెండవ స్థానంలో నిలిపారన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పెరిగిన భూకబ్జాలు

### ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** అధికారంలో ప్రభుత్వ పదవుల్లో ఉన్న నాయకుల మీద ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో భూముల కబ్జాలు ఏ విధంగా జరుగుతున్నాయో అందరికి తెలుసునన్నారు. హైదరాబాద్ శివారులో వేల కోట్ల రూపాయలు భూములు ప్రభుత్వ సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టారన్నారు. భారతజోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ అక్టోబరు నెలలో తెలంగాణలో పాదయాత్ర చేయనున్నారు. రాష్ట్రంలో 12 నియోజకవర్గాల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

భారత్ జోడో యాత్ర రాష్ట్రంలో 300-350 కిలోమీటర్ల మేర యాత్ర సాగుతుందన్నారు. రాయచూర్ మీదుగా నారాయణపేట నియోజకవర్గంలో కొడంగల్, పరిగి వికారాబాద్, జహీరాబాద్, నారాయణఖేడ్, జుక్కల నియోజకవర్గాల మీదుగా సాగుతుందన్నారు. ఒక వేళ ఏదైనా మార్పులు జరిగే జుక్కల్‌లో ప్రవేశించి తరువాత బాన్సువాడ బోధన్ మీదుగా మహారాష్ట్రకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్సీ కవితపై వచ్చిన లిక్కర్ స్కాం ఆరోపణలు నిజం కాదని నిరూపించుకోవాలన్నారు. నిప్పులేనిదే పొగరాదని, ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేయడం కాదన్నారు. సిబిఐ విచారణకు ఒప్పుకుని వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే ఎమ్మెల్యే కవిత రాజీనామా చేయాలన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సమాజం నుంచి బహిష్కరించాలి

- మత అలజడులను సృష్టించేందుకు బిజెపి కుట్ర
- దేశ సమైక్యత, సమగ్రతకు వారి తీరుతో పెనుప్రమాదం
- సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** నగరానికి చెందిన గోషామహాల్ ఎమ్మెల్యే సమాజం నుంచి బహిష్కరించాలని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజహితానికి నష్టం వాటిల్లే విధంగా, మత కల్లోలాలకు దారి తీసేవిధంగా, మత ఘర్షణలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న రాజాసింగ్‌ను బహిష్కరించాలన్నారు. శాంతి యుత, ప్రశాంత వాతావరణ ఉన్న తెలంగాణలో మత అలజడులను సృష్టించేందుకు బిజెప ఇనాయకత్వం తెలంగాణ మిడతల దండు దాడి చేసినట్లు వ్యవహ రిస్తున్నారన్నారు. బిజెపి నాయకుల తీరు దేశ సమైక్యత, సమగ్రత లౌకిక వాదానికి పెను ప్రమాదంగా మారుతున్నదన్నారు. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తల దించుకునే విధంగా, తెలంగాణలో ప్రశాంత వాతవరణాన్ని కల్లో చేసే విధంగా ఉన్నాయన్నారు. రాజా సింగ్ వ్యాఖ్యలు శాసనసైభ్యులు మాట్లాడాల్సిన మాటల్లాగా లేవన్నారు. చాలా జుగుస్సా కరంగా, సమాజంలో మత కల్లోలాలు రెచ్చగొట్టే విధంగా అల్లర్లకు దారి తీసే విధంగా ఉన్నాయన్నారు. సమాజ హిత దృష్ట్యా రాజాసింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయాలన్నారు. ఎవరి మతాన్ని వారు గౌరవించుకుంటూ ఇతరుల మతాన్ని గౌరవించాలని, కానీ ఇందుకు భిన్నంగా రాజాసింగ్ వ్యాఖ్యలు ఉన్నందున భారత రాజ్యాంగం, చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో దళితుల అలవాల్లు వారు తినే ఆహార పదార్థాలపై అనుచిత వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలను కూడా దెబ్బతినడానికి రాజాసింగ్ కారణమైనడని గుర్తుచేశారు.

ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించకుండా కఠినంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు తీసుకోకపోతే జరిగే నష్టాన్ని బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మత ఘర్షణలను రెచ్చగొట్టే విధంగా రాజాసింగ్ అయినా మరెవ్వరూ మాట్లాడిన కట్టడి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండాలన్నారు. రాజకీయ లబ్ది కోసం కొంత మంది తమ పరిధిని దాటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రజలకు మార్గదర్శకులుగా, దిక్సూచిగా ఉండాల్సిన నాయకులు మాట్లాడే భాష ఆదర్శంగా ఉండాలన్నారు. కానీ కొంత మంది దీనికి భిన్నంగా భాషను వాడుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

## రాజాసింగ్ వ్యాఖ్యలు అభ్యంతరకరమే

### శాంతిభద్రతల విషయంలో రాజీలేదు : హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** శాంతిభద్రతల విషయంలో సర్కారు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని హోంమంత్రి మహామూద్ అలీ తెలిపారు. మహ మ్మద్ ప్రవక్తపై గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ముమ్మాటికీ అభ్యంతరకరమైనవేనని, ఈ నేపథ్యంలో పాత బస్తీ సహా పలుచోట్ల నెలకొన్న పరిస్థితులపై ఆయన బుధ వారం నాడు పోలీసు ఉన్నతా ధికారులతో మాట్లా డారు. అనంతరం హోం మంత్రి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడినా సర్కారు సహించే సమస్యే లేదని వెల్లడించారు. ఈ విషయంలో చట్టప్రకారం వ్యవహరించి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఎంఎల్ఏ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దరిమిలా ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల కేసులు నమోదయ్యాయని, ఈ విషయంలో చట్టపరంగా చర్యలు వుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులకు సంబంధించి రాజాసింగ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు వారి సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జీవించే హక్కు వుందని, వీటిని హరించే అధికారం ఎవరికీ లేదని హోం మంత్రి తెలి పారు. ప్రజల హక్కులను తమ సర్కారు ఎల్లవేళలా కాపాడుతుందని ఆయన పునరుద్ఘటించారు. ఇతర మతస్తుల మనోభావాలను ఎవరూ కించపరచరాదని ఆయన కో రారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తెలం గాణలో అన్ని వర్గాలవారు సుఖ సంతోషాలతో ప్రశాంతంగా వున్న తరుణంలో ఎవరు అలజడి సృష్టించేందుకు యత్నించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రజలు ఇటువంటి విషయంలో సంయ మనంతో ఉండాలని, చట్టాన్ని చేతులోకి తీసుకోవద్దని హోంమంత్రి కోరారు.

## రాజాసింగ్ శాసనసభ్యత్వం రద్దు చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధి అయి ఉండి బాధ్యతా రాహి త్యంగా మత విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. తక్షణమే ఎమ్మెల్యే పదవికి అనర్హుడుగా ప్రకటించాలని చాడ డిమాండన చేశారు. వివాదస్పద వ్యాఖ్యలు చేయడం రాజాసింగ్‌కి కొత్తమే కాదని.. కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గతంలో బీజేపీ అధికర ప్రతినిధి నుపూర్ శర్మ మహ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ట దిజారిందని.. ఇప్పుడు రాజాసింగ్ అంతకంటే ఒకడుగు ముందుకేసి దారుణ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గ మన్నారు. గతంలో నూపుర్ శర్మను బీజేపీ నుంచి బహిష్కరించకుండా సస్పెన్షన్ చేశారని.. అరెస్టు కూడా చేయలేదని చాడ గుర్తు చేశారు. ఇప్పుడు రాజాసింగ్‌ను కూడా కేవలం సస్పెన్షన్ వరకే బీజేప పరిమితం చేసిందని.. దీన్ని బట్టి బీజేపీ తూ తూ మంత్రంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టమవు తుందన్నారు. వీరి వ్యాఖ్యలు దేశంలో లౌకిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా మత విద్వేశాలు పెంచడంతోపాటు మత కల్లోలాలకు ఆజ్యం పోసే విధంగా ఉన్నాయని చాడ మండిపడ్డారు. రాజాసింగ్‌ను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు ఇలాంటి మతోన్మాదుల మాటలను పట్టించు కోవద్దని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి హేయమైన చర్య**

తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ, బీజేవైఎం శ్రేణులు దాడులు చేయడాన్ని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మద్యం వ్యాపారంతో ఆమెకు సంబంధాలున్నాయని స్థానిక బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యల ఆధారంగా దాడులకు పాల్పడటం సరైన చర్య కాదన్నారు. నిజంగా ఆధారాలు ఉంటే బయటపెట్టి చర్యలు తీసుకోవాలి తప్ప.. ప్రత్యర్థులపై బురద చల్లడం మంది పద్ధతి కాదన్నారు.

తాము అధికారం చేపట్టాలని లేదా చేయిజార్చుకున్న రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీలపై కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీలను ఉద్దేశపూర్వకంగా ప్రయోగిస్తున్నదనేందుకు తెలంగాణ, బీహార్, ఢిల్లీల్లో జరుగుతున్న దాడులు, ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు ప్రయత్నం బీజేపీ అనైతిక కార్యక్రమాలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ప్రతి అంశాన్ని వివాదస్పదం చేస్తూ.. రెచ్చగొట్టే విధంగా రాష్ట్ర బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

### అంతర్రాష్ట్రీయ రహదారిపై కుటుంబసభ్యుల ధర్నా

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త:** జ్వరంతో ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి మృతి చెందిన సంఘట కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామానికి చెందిన ఆలం మల్లయ్య -బిచ్చుబాయి దంపతులకు నలు గురు కుమార్తెలు, ఒక కుమారుడు కాగా ఇప్పటికే కుమార్తెల్లో ఇద్దరు మృతిచెందారు. కుమారుడు రాజేష్ పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో ఈ యేడాది పదో తరగతి చదువుతున్నాడు. శనివారం సాయంత్రం విద్యార్థికి జ్వరం వస్తుందనే సమచారాన్ని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు అందించారు. దీంతో తల్లిదండ్రులు ఆదివారం విద్యార్థిని పాఠశాల నుండి స్వగ్రామం తీసుకెళ్లి అక్కడ స్థానిక వైద్యులకు చికిత్స నిమిత్తం చూపించారు. అప్పటికే జ్వరం తగ్గకపోవడంతో కాగజ్‌నగర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించే క్రమంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరే సరికి విద్యార్థి మృతిచెందాడు.



అంతర్రాష్ట్రీయ రహదారిపై ధర్నా చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, సంఘాల నాయకులు

ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం చేయాలంటు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని దీంతోనే విద్యార్థి మృతిచెందాడని తెలిపారు. హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీటిడిఓ మణెమ్మ, ఆర్డీవో దత్తు, డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డిలు కుటుంబ సభ్యులకు నచ్చజెప్ప దానికి ప్రయత్నిం చినప్పటికి వారు అంగీకరించలేదు. సమస్య పరిష్కారం కోసం మృత దేహంతో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ అంతర్రాష్ట్రీయ రహదారి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో ఇరువైపు ట్రాఫిక్ స్తంభించింది. ఈ క్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సీఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాన్ని ఆటోలో వేసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసుల పహారా మధ్య జిల్లా కేంద్రం నుండి వారి గ్రామానికి పంపించారు. ధర్నా చేస్తున్న విద్యార్థి, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వదిలిపెట్టారు. అధికారులు విద్యార్థి కుటుంబానికి ఎటువంటి భరోసా కల్పించకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఒకాకొక కొడుకు మృతి చెందడంతో తల్లి శోకసముద్రంలో మునిగింది.

## పైతరలో భార్యాభర్తలు దారుణ హత్య

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**కొల్చారం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో మంగళవారం రాత్రి భార్యభర్తలు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి వచ్చిన దొంగలు విద్యుత్ వైర్లను కత్తిరించి దారుణంగా హత్య చేశారు. అనంతరం వారు బీరువా ధ్వంసం చేశారు. నిమన్నగారి లక్ష్మా రెడ్డి (55), అతని భార్య లక్ష్మమ్మ(51) లను వారు దారుణంగా హత్య చేశారు. భార్య లక్ష్మమ్మను ఇంట్లోనే హత్య చేశారు. భర్త లక్ష్మారెడ్డిని పశువుల కొట్టంలో దారుణంగా హత్య చేశారు. తమకు ఉన్న ప్రాథమిక సమాచారం ప్రకారం విచారణ చేసి నేరస్తులను తొందరగా పట్టుకుంటామని మెదక్ డిఎస్పీ సైదులు అన్నారు. కొల్చారం మండలం పైతర గ్రామంలో భార్య, భర్తలు మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారన్నారు. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినితోపాటు డిఎస్పీ సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్, ఏఎస్ఐ తారాసింగ్‌లు సందర్శించి పరిశీలించారు. పశువుల కొట్టంలో లక్ష్మారెడ్డి దారుణ హత్యకు గురికావడం పలువురిని ఆందోళనలకు గుర్తి చేస్తోంది. పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా తనిఖీలు చేసి ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదులు మాట్లాడుతూ నేరస్తులను అతిత్వరలో పట్టుకుంటామని తెలిపారు. మృతుల కూతురు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమి మెదక్ రూరల్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.



లక్ష్మారెడ్డి, లక్ష్మమ్మ (ఫైల్)

## నెల రోజులుగా వీఆర్‌ఏల సమ్మె

### స్పందించని ప్రభుత్వం.. ఆందోళనలో ఉద్యోగులు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** గత నెల రోజులుగా వీఆర్ఏలు సమ్మె బాట పట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ గతంలో హామీ ఇచ్చిన మేరకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్స్, ప్రమోషన్లు, 55 సంవత్సరాలు పైబడ్డ వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్న డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా గత నెల 25 నుంచి 23 వేల మంది వీఆర్ఏలు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెకు దిగినప్పటి నుంచీ మండల తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన దీక్షలు నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం పట్ల ఉద్యోగులలో ఆందోళన వ్యక్తమవుతున్నది. వీఆర్ఏల సమ్మెతో రెవెన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరాయం కలుగు తోంది. తహసీల్దారు కార్యాలయాల నుంచి జారీ కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత విరాచణ ప్రక్రియలు నత్తనడకన సాగుతున్నాయి. రెవెన్యూ శాఖలో కింది స్థాయి ఉద్యోగులుగా ఉంటూ సమగ్ర కుటుంబ సర్వే, రైతు బంధు, దళిత బంధు, వంటి ప్రభుత్వ సర్వేలతో పాటు ప్రభుత్వం అమలు చేసే పలు సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం వంటి ప్రాథమిక విధులను వీఆర్ఏలు నిర్వర్తిస్తుంటారు. అలాగే, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, ఈడబ్ల్యుఎస్‌లకు సంబంధించిన విచారణలు వంటి బాధ్యతలను కూడా గ్రామ స్థాయిలో వీఆర్ఏలే నిర్వర్తిస్తుంటారు. అవసరమైన వ్యక్తులు దరఖాస్తుదారులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి మీ సేవ ద్వారా వారికి ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్లు మంజూరు చేస్తుంటారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, అర్హులైన వారికి ప్రమోషన్లు, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చనందుకు నిరసనగా వీఆర్ఏలు గత నెల రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో వివిధ రకాల దరఖాస్తులు ఒక్కో మండలంలో దాదాపు 200కు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 594 మండలాలు ఉండగా, వీఆర్ఏల సమ్మె కారణంగా వారి విధులను ఆర్ఐలు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు, ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి వారిని ఇతర శాఖలకు కేటాయించడం, వీఆర్ఏలు విధులకు దూరంగా ఉంటడంతో ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని తహసీల్దార్లు, మండల సర్వేయర్లు జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'చర్లగూడెం' భూనిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ భూనిర్వాసితుల సంఘం డిమాండ్




**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మునుగోడు నియోజవకర్గంలో చర్లగూడెం (శిన్న గూడెం) కిష్టారాయిపల్లి భూనిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆశప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి టిజెఎస్ అధ్యక్షులు కోదండరాంతోపాటు వివిధ సంఘాల నాయకులు, బాధితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ 2013 జీవో ప్రకారం భూ బాధితులకు న్యాయం జరగాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రజలు పెద్ద మనసుతో భూములు ఇస్తున్నా ప్రభుత్వం తగినంత నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ పేరుతో తక్కువ రేటుకు భూమిని లాక్కుందని ఎకరాకు నాలుగు లక్షల పదిహేనువేల రూపాయల చొప్పున కట్టించిందన్నారు. అర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకారం 20 లక్షల రూపాయలు హైవే రోడ్డులో 250 గజాల స్థలంలో ఇండ్లు బాధితులకు ప్రభుత్వం నిర్మించాలని కానీ ప్రభుత్వం తమను దోచుకుటుంటుందన్నారు. అలాగే తమ డిమాండ్ల సాధనకు ధర్నాలు నిరసనలు తెలిపితే పోలీసులు భయాందోళనకు గురిచేస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసేటప్పుడు సిఎం కెసిఆర్ మార్కెట్ వాల్యూకంటే 5రెట్లు ఎక్కువగా నష్టపరిహారం కటిస్తామని చెప్పారని కానీ ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. ఆర్ అర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుంటే ప్రాజెక్ట్ నిలిపివేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పిడిఎస్‌యూ నేత సురేష్, అడ్వకేట్ నక్కా నారాయణ, భూనిర్వాసితులు శేఖర్‌గౌడ్, శ్రీనివాసులు, కేశవ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 128.19 | 57,500 | 57,500 |
| నారాయణపూర్ | 37.64 | 36.54 | 55,000 | 53,614 |
| ఉజ్జయిని | 117.24 | 116.53 | 22,760 | 25,417 |
| జూరాల | 9.66 | 8.43 | 1,16,000 | 1,11,664 |
| తుంగభద్ర | 105.86 | 105.15 | 36,462 | 37,526 |
| శ్రీశైలం | 215.81 | 215.33 | 1,55,467 | 1,47,338 |
| నాగార్జునసాగర్ | 312.05 | 306.06 | 1,08,796 | 26,685 |
| మూసీ | 4.46 | 3.26 | 1,259 | 459 |
| పులిచింతల | 45.77 | 39.69 | 49,870 | 76,351 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 100.87 | 15,662 | 7,853 |
| సింగూరు | 29.91 | 28.50 | 600 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.72 | 2,000 | 2,000 |
| శ్రీరామసాగర్ | 90.31 | 84.29 | 2,150 | 14,127 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 6,000 | 6,282 |
| దిగువ మానేరు | 24.07 | 20.70 | 6,929 | 2,793 |
| కడెం | 7.60 | 6.14 | 1,373 | 822 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 17.24 | 14,094 | 9,418 |

# సూర్య కొత్త చిత్రం ప్రారంభం

విలక్షణ పాత్రలతో తెలుగు, తమిళ భాషల్లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌తోపాటు ప్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న వర్సటైల్ స్టార్ హీరో సూర్య.. మాస్ కమర్షియల్ సినిమాలతో అగ్ర దర్శకుడిగా ఎదిగిన శివ కాంబినేషన్‌లో నూతన చిత్రం ప్రారంభమైంది.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్, స్టూడియో గ్రాన్‌తో కలిసి ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. మొదటి నుంచి కమర్షియల్‌తో పాటు వినూత్నమైన కథలను ఎంచుకుంటూ మిర్చి, మహానుభావుడు, భలేభలే మగాడివోయ్,



భాగమతి వంటి ఎన్నో విజయాలతో అగ్ర నిర్మాణ సంస్థగా నిలిచింది యూవీ క్రియేషన్స్.. సాహో, రాధేశ్యామ్ సినిమాతో తన సత్తా ఏంటో నిరూపించిందీ సంస్థ.. ఈ క్రమంలోనే హీరో సూర్య, అగ్ర దర్శకుడు శివ కాంబినేషన్‌లో స్టూడియో గ్రీన్ ప్రొడక్షన్ నెం25గా యువి క్రియేషన్స్ తో సంయుక్తంగా ఒక భారీ ప్రాజెక్టుకు ముహూర్తం పెట్టారు. ఈసినిమా షూటింగ్ మొదలైంది.. చిత్రం యూనిట్‌తో పాటు ప్రముఖుల సమక్షంలో ఓపెనింగ్ జరిగింది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తు న్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# నాగశౌర్య కెరీర్‌లో బెస్ట్ మూవీ

**డైనమిక్ హీరో నాగశౌర్య హీోగా అనీష్ ఆర్.కృష్ణ దర్శకత్వంలో ఐరా క్రియేషన్స పతాకంపై ప్రముఖ నిర్మాత ఉషామూల్పూరి నిర్మిస్తున్న చిత్రం 'కృష్ణ వ్రింద విహారి'.. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. సెప్టెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలచేస్తున్నారు.. ఈసందర్భంగా నిర్మాత ఉషా మూల్పూరి మీడియాతో మాట్లాడారు.**

**ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది? కథలో మీకు కనెక్ట్ అయిన అంశం?**

నాగశౌర్య మొదట కథ విన్నారు. కథ చాలా బాగుంది. పాండమిక్‌లోనే స్టార్ట్‌చేశాం. కృష్ణ వ్రింద విహారి కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫ్యామిలీ మూవీ.. ఈ కథకు ఒక తల్లిగా కనెక్ట్ అయ్యాను.. అలాగే పిల్లల ప్రేమ,మా పెద్దబ్బాయి సాఫ్ట్‌వేర్ , ఇలా అన్ని ఎలిమెంట్స్‌కు కనెక్ట్ అయ్యాం.

**'అంటే సుందరానికీ' మూవీతో ఏదైనా పోలిక ఉందా?**

లేదండీ.. దానికి, దీనికి ఎలాంటి సంబంధం లేదు.. దర్శకుడు అనీష్ ఆసినిమా చూశారు. దానికి దీనికి ఎక్కడా పోలిక లేదు.

**కృష్ణ వ్రింద విహారి..లో హీరోపాత్ర ఎలా ఉంటుంది?**

ఒక పల్లెటూరి కుర్రాడిగా, బ్రాహ్మిణ్ కుర్రాడిగా , సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా.. కొడుకుగా,, ప్రేమికుడిగా, భర్తగా, స్నేహితుడిగా ఇలా భిన్నమైన కోణాల్లో శౌర్యని చూస్తారు.. శౌర్య కెరీర్‌లో ఈచిత్రం ఒక బెస్ట్ మూవీ అవుతుందని భావిస్తున్నాను.. మొదట అనుకున్న విడుదల తేదీ పాండమిక్ కారణంగా అన్నీ సినిమాల్లాగే ముందు వెనుక అయ్యింది.. అయతే మంచి సినిమా, మంచి డేట్ చూసి రావాలని భావించా.. మంచి డేట్ కోసం ఎదురుచూశాం.. సెప్టెంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం.



**బ్రాహ్మిన్ పాత్ర అంటే ప్రిపరేషన్ అవసరం కదా.. ఈచిత్రం కోసం నాగశౌర్య ఎలా ప్రిపేర్ అయ్యారు?**

బ్రాహ్మిన్ పాత్ర కోసం రెండునెలలు ట్రైనింగ్ తీసుకున్నారు. ఇందుకోసం దర్శకుడు ఒక ట్రైనర్‌ను ఏర్పాటుచేశారు. డబ్బింగ్ విషయంలో కూడ చాలా శ్రద్ధ తీసుకున్నారు.

**200 మంది డ్యాన్సర్లతో చేసిన 'ఏముందిరా.. ' పాటకు చాలా మంచిస్పందన వచ్చింది? ఆ పాట గురించి చెప్పండి?**

దర్శకుడు ఆ సందర్భానికి అలాంటి గ్రాండ్ సాంగ్ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. మంచిమ్యూజిక్ వచ్చింది.. అలాగే లిరిక్స్ కూడ అద్భుతంగా కుదిరాయి.. విజయ్ మాస్టర్ చక్కని కొరియోగ్రఫీ అందించారు. డిఒపి సాయిశ్రీరామ్ కూడ చాలా అందంగా ఆ పాటను చిత్రీకరించారు.. ఇప్పటికే ఆపాటకు చాలా పాజిటివ్ స్పందన వచ్చింది. రిలీజ్ అయిన తర్వాత మరింత పాజిటివ్ స్పందన వస్తుంది.. 95శాతం సినిమా పూర్తయింది.. ఇప్పటి వరకు వచ్చిన అవుట్‌పుట్‌పై ఒక నిర్మాతగా చాలా ఆనందంగా ఉన్నాను..

**హీరో మీ అబ్బాయి కదా..అని ఖర్చుకు వెనుకాడలేదా?**

మీరు ఇంకో హీరోని, కథను ఇస్తే ఇంకంటే బాగా తీస్తాం (నవ్వుతూ).. మా అబ్బాయి ప్రమోషన్స్‌కు రాడు.. ఇంకో హీరో అయితే నాకు చాలా పాజిటివ్‌గా ఉండేదని అనుకుంటాను (నవ్వుతూ).. మా అబ్బాయితో తీస్తే ..చాలా సులువుగా వాళ్ల అబ్బాయి కదా అనేస్తారు. అదే వేరే హీరో అయితే భలే తీశారని అంటారు. నేను కూడా వేరే హీరోలతో సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను..

**హీరోయిన్ షిర్లీ సెటియా గురించి?**

టాలీవుడ్‌కు హీరోయిన్లు కొరత ఉంది.. షిర్లీ సెటియా ఆ కొరతను తీరుస్తుందనే నమ్మకం ఉంది.. చాలా మంచి నటి.. అద్భుతంగా పెర్ఫార్మ్‌చేసింది.. ఇందులో హీరోయిన్‌పేరు వ్రిందా.. హీరో పేరు కృష్ణ అందుకే ఈచిత్రానికి కృష్ణ వ్రింద విహారి అనే టైటిల్ పెట్టాం.

**ఈసినిమా చేస్తున్నపుడు నిర్మాతగా ఒత్తిడికి లోనయ్యారా?**

ఎలాంటి ఒత్తిడి లేదు.. అద్భుతమైన కథ,. ఈ కథకు తగ్గట్టు నటీనటులు,సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకున్నాం.. ఈసినిమాపై మాకు చాలా నమ్మకం ఉంది.. సినిమా చలా ఫ్రెష్‌గా ఉంటుంది.. శౌర్య అద్భుతంగా నటించాడు.. సినిమా అందరికీ నచ్చుతుందని.ఎవరినీ నిరాశపరచదు. మా బ్యానర్‌లో ఇది చాలా మంచి చిత్రమవుతుంది.

# రాబోతున్న 'ఓదెల రైల్వేస్టేషన్'

స్టార్ దర్శకుడు సంపత్ నంది అందించిన కథ, స్క్రీన్‌ప్లేతో హెబ్బాపటేల్, వశిష్ట సింహ, సాయి రోనక్, పూజిత పొన్నాడ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఓదెల రైల్వేస్టేషన్.. అశోక్‌తేజ్ దర్శకత్వం వహిస్తున్నారు. కెకె రాధామోహన్ ఈచిత్రానిన నిర్మించారు. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.. ఈచిత్రం ఆగస్టు 26న 'ఆహా' వేదికగా విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది.. వశిష్ట సింహ మాట్లాడుతూ, చాలా మంచి కథతో




ఈచిత్రం ఉంటుందన్నారు. నాకు చాలా ఇష్టమైన సినిమా అన్నారు. ఇంత చక్కటిసినిమా తీసిన రాధామోహన్‌గారికి అభినందనలు అన్నారు. కథ విన్నపుడు చాలా థ్రిల్‌కు గురయ్యానని అన్నారు. ప్రతి సన్నివేశం ఉత్కంఠగా ఉంటుందన్నారు.. షూటింగ్‌ను చాలా ఎంజాయ్ చేయటం జరిగిందన్నారు. ఆహాలో వస్తోందని, తప్పకుండా అందరూ చూడాలని కోరారు. కార్యక్రమంలో హెబ్బాపటేల్, నిర్మాత కెకె రాధామోహన్, దర్శకుడు అశోక్ తేజ్, సాయి రోనక్, ఆహా శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.



## ముంబై: పార్టీలో ఫుల్ ఎంజాయ్

ఆదివారం జాన్వీకపూర్, నైసా ముంబైలో పార్టీలో కన్పించారు. ఆ పార్టీకి సంబంధించిన ఫొటోలు ఇపుడు వైరల్ అయ్యాయి.. ఈపార్టీలోనైసా స్నేహితుడు ఓర్హాన్ అవత్రామణి ఉన్నారు. భామలంతా ఓర్హాన్‌తో చిల్లింగ్ గా కన్పిస్తున్నారు.. ఈ ఫొటోలు సంచలనం అయ్యాయి. ఓర్హాన్ తానే ఇన్ స్టాగ్రామ్‌లో పార్టీకి సంబందించిన ఫొటోలను షేర్ చేశారు. ఈ ఫొటోల్లో అందాల భామ జాన్వీకపూర్ బ్లాక్ అండ్ బ్లాక్‌లో మెరిసింది.. ఓర్హాన్ పంజాబీ సింగర్ తరహాలో బ్లాక్‌లో ఎంతో స్పైసీ లుక్‌లో కన్పించింది. పార్టీలో స్టార్ డాటర్స్ ఎంతో రొమాంటిక్‌గా దర్శన మిచ్చారు..




# బర్త్‌డే స్పెషల్.. ఫస్ట్‌లుక్ పోస్టర్

గౌరీనాయుడు సమర్పణలో ఎస్వీఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. భాగస్వామ్యంతో ఏజీ ఫిల్మ్‌కంపెనీ పతాకంపై యువ కథానాయకుడు రక్షిత అట్లూరి హీరోగా, కోమలీ ప్రసాద్ హీరోయిన్‌గా,, రాంకీ, సంగీత దర్శకుడు, నటుడు కుంచె రఘు, కన్నడ నటుడు దీప్ ప్రిన్స్ నటీనటులుగా, సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహిస్తున్న చిత్రం శశివదనే.. అహితేజ బెల్లంకొడ నిర్మాణ సారథ్యంలో ఈచిత్రంరూపొందుతోంది.. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామగా తెరకెక్కిస్తున్నారు.. కాగా బుధవారం చిత్రం హీరోయిన్ కోమలీ ప్రసాద్ బర్త్‌డే సందర్భంగా శశివదనే నుంచి ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈ ఫస్ట్‌లుక్ ఆందరినీ ఆకట్టుకుంటోంది.. విడుదలైన గంటల వ్యవధిలోనే మంచి స్పందన వచ్చింది. చిత్ర నిర్మాత అహితేజ బెల్లంకొండ మాట్లాడారు.. మా హీరోయిన్ కోలమీ ప్రసాద్ బర్త్‌డే సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, హీరో



రక్షిత్ అట్లూరి చాలా చక్కని నటనను కనబర్చినట్టు తెలిపారు.. ఈచిత్రంలో పనిచేసిన నటీనటులు అందరూ పోటీపడి నటించారని అన్నారు. దర్శకుడుగోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారని అన్నారు.. హైస్టాండర్డ్స్‌తో ఈ మూవీ తెరకెక్కుతోందని తెలిపారు. మ్యూజిక్,విజువల్స్ హైలెట్‌గా ఉంటాయన్నారు.. ఇందులో 5 పాటలు అద్భుతంగా వచ్చాయని తెలిపారు. టీం మొత్తం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఇండస్ట్రీలో ప్రస్తుతం షూటింగ్‌లను నిలిపివేయటంతో ఈచిత్రం షూటింగ్ కూడ నిలిచిందన్నారు. సెప్టెంబర్ 1నుంచి షూటింగ్స్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఈచిత్రానికి సంబంధించి మిగిలి ఉన్న 10 రోజుల షూటింగ్ పార్ట్‌ను కంప్లీట్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని నవంబర్‌లో ఈచిత్రాన్నిప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు.



**ఈవెంట్ పిక్:** ఇండియన్-2 ప్రారంభోత్సవంలో దర్శకుడు శంకర్ తదితరులు

# విక్రమ్.. 'కోబ్రా' టీజర్ రిలీజ్

చియాన్ విక్రమ్ హీరోగా వైవిధ్యమైన సినిమాలతో ఆకట్టుకునే దర్శకుడు ఆర్.అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ కోబ్రా... సెవెన్ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ఎస్ లలిత్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందిన ఈచిత్రం ఆగస్టు 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోందని తెలిపారు.. శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో విక్రమ్ గణితశాస్త్ర మేధావి పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడు



దల చేశారు.. రెండు నిముషాల నిడివిగల ఈ టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది.. ప్రతి సమస్యను గణితంతో పరిష్కరించే మేధావి పాత్రలో బ్రిలియెంట్ ఎంట్రీ ఇచ్చిన విక్రమ్ తన పెర్ఫామెన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేశారు.. అసాధ్యమైన కేసులను తన గణిత మేధతో పరిష్కరించే విక్రమ్‌కు ఇర్ఫాన్ పఠాన్ పాత్ర రూపంలో సవాల్ ఎదురుకావటం, తర్వాత వచ్చిన హై ఆక్టేన్ యాక్షన్ ఎపిసోడ్స్ మనుపెన్నడూ చూడని థ్రిల్‌ను ఇచ్చాయి.. ఇక టీజర్ చివర్లో విక్రమ్‌ను తలకిందులగా వేలాడదీసి ' నువ్వేనా లెక్కల మాస్టర్‌వి' అవి తీవ్రంగా కొడుతుంటే విక్రమ్ తనదైన శైలిలో నవ్వటం, కోబ్రా కథపై మరింత క్యూరియాసిటీని పెంచింది.. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా ఉన్నాయి.. ఏఆర్ రెహమాన్ టీజర్‌కు అందించిన నేపథ్య సంగీతం అవుట్‌స్టాండింగ్‌గా ఉంది.. ఈచిత్రంలో ఇండియన్ వెటరన్ క్రికెట్ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమా ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ బిజినెస్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న ఎన్వీప్రసాద్ ఎపి, తెలంగాణ రాష్ట్రాల కోబ్రా చిత్రం హక్కులను సొంతం చేసుకున్నారు..

# అనంతపురం బ్యాక్‌డ్రాప్‌లో

అనంతపురం బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషన్ ప్యాక్డ్ మూవీగా తెరకెక్కుతున్న చిత్రం అంతేలే కథ అంతేలే.. రిధిమ క్రియేషన్స్ పతాకంపై తనీష్, వికాస్ వశిష్ట (సినిమా బండి) సహర్ కృష్ణన్ (హీరోయిన్), శ్రీనివాస్ నటీనటులుగా మహారాజశ్రీ లంక వంటి చిత్రాలతో ప్రేక్షకాదరణ పొందినటు వంటి దర్శకుడు ఎం.నివాస్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్తచిత్రం 'అంతేలే కథ



అంతేలే'.. సెప్టెంబర్‌లో షూటింగ్ ప్రారంభం కానున్న సందర్భంగా చిత్రయూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు ఎం. నివాస్ మాట్లాడుతూ, వికాస్ వశిష్ఠ , తనీష్ హీరోలుగా సెహర్ కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్‌లో షూటింగ్‌కు వెళుతున్న ఈ సినిమా రాయలసీమ ప్రాంతంలోని ఒక మార్మూల గ్రామంలో జరిగే కథ అన్నారు. అనేక భావోద్వేగాలు ఈ కథలో మిళితమై ఉంటాయన్నారు. ఈచిత్రాన్ని అనంతపురం, నల్గొండ, హైదరాబాద్‌లో మూడు షెడ్యూల్స్‌లోషూటింగ్ చేయటానికి ప్లాన్ చేసినట్టు తెలిపారు. కార్యక్రమం లో హీరోలు తనీష్, వికాస్ వశిష్ట, హీరోయిన్ సహార్ కృష్ణన్ , నటుడు శ్రీనివాస్ మాట్లాడారు.

# 'పీకే' మూవీ రిలీజ్ డేట్

ప్రకృతి ఆర్ట్స్ బ్యానర్‌పై హేమంత్, అషురెడ్డి, రచన, శ్వేతా, అప్పాజీ, మాధురి, యార్లి నటీనటులుగా నటించిన చిత్రం పీకే .. ఈనెల 26న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.. కాగా బుధవారం యూనిట్ రిలీజ్ చేసిన టీజర్‌కు విశేష స్పందన లభిస్తోంది.. ఈసందర్భంగా యూనిట్



మీడియాతో మాట్లాడింది.. మా సినిమా టీజర్‌ను ఇవాళ్ల విడుదలచేయటం జరిగిందన్నారు. హీరో, దర్శకుడు మాట్లాడుతూ, ఒక మనిషికి వచ్చిన కలను కథగా మార్చి ఈసినిమాగా తీస్తే ఎలా ఉంటుందో అదే మా పీకే సినిమా అన్నారు. ఈనెల 26న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. చాలా నాచురల్‌గా ట్రై ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని పక్కా కమర్షియల్‌గా రూపొందించటం జరిగిందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# బుద్ధిమాంద్యం ఉన్న పిల్లల కోసం..



**వయసు పెరిగినా వాళ్లింకా పసివాళ్లే. ఆకలిదప్పికల గురించి నోరు తెరిచి చెప్పలేరు. పాపం, పుణ్యం తెలియని అలాంటి విధి వంచిత బాలికల్ని అక్కున చేర్చుకుని అమ్మా నాన్నలకు మించిన ప్రేమాప్యాయతలు చూపిస్తున్నారు ఆల్ఫీ.**

విధి చేసిన మానసిక గాయాల్ని సైతం మాన్పుతోంది ఆమె ప్రేమ. మదర్ థెరిస్సా ఒకసారి ఒక అభాగ్యురాలికి కొంత బియ్యం ఇచ్చారు. అందులో కొంత పక్కింటి వాళ్లకు ఇచ్చిందా అభాగ్యరాలు. అయిదో తరగతిలో టీచర్ల నుంచి ఈ విషయాన్ని తెలుసుకున్నారు ఆల్ఫీ కిడంజన్. ఆదామెను ఎంత ప్రభావితం చేసిందంటే.. తన జీవితాన్ని సమాజానికి అంకితం చేయడం కోసం సన్యాసినిగా మారాలని నిర్ణయించుకునేంతగా. ఆల్ఫీ వాళ్లది కేరళలోని ఎర్నాకుళం. ఆ లక్ష్యం ఆమెతో పాటే పెరిగి పెద్దయ్యింది. డిగ్రీ, ఆపైన ఉపాధ్యాయ శిక్షణ అయ్యాక తాను వెళ్లానుకుంటున్న మార్గం గురించి ఇంట్లో చెప్పారు. మదర్ థెరిస్సాతో కలిసి పని చేయాలన్న కృత నిశ్చయంతో 1988లో కోల్‌కతా వెళ్లారు. 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ'లో సేవకురాలిగా చేరారు. దాదాపు పదేళ్ల మదర్‌కు సన్నిహితంగా పనిచేశారు. ఆమె మరణానంతరం 1990లో ఆంధ్రప్రదేశ్‌లో సేవలు అందించడానికి వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేయాలనుకున్న ఆల్ఫీ అందుకు ఖమ్మం జిల్లా బోనకల్లును ఎంచుకున్నారు. గ్రామాల్లో తిరుగుతూ 'సిస్టర్స్ ఆఫ్ కంపేషన్' సంస్థ తరపున క్షయ, హెచ్‌ఐవి బాధితుల్ని గుర్తించి మందులు ఇచ్చేవారు. ఆ క్రమంలో మానసికదివ్యాంగ బాలికల పరిస్థితి చూసి చలించిపోయారామె. వాళ్లని వదిలేసి అమ్మానాననలు కూలి, పొలం పనులకు వెళ్లేవారు. వారు తిరిగి వచ్చే వరకూ అన్నం, నీళ్లు ఇచ్చే దిక్కే లేదు. కొందరు అలాంటి పిల్లల్ని భారంగా భావించే వారు. ముఖ్యంగా అలాంటి బాలికలపై జరుగుతన్న అఘాయిత్యాలను చూశాక ఆగలేక పోయారు.

**వారి కోసం శాంతి నిలయం..**

మానసిక దివ్యాంగ బాలికల కోసం బోనకల్లులో ప్రత్యేక 'హోమ్' ఏర్పాటు చేయాలనుకున్నారు. స్థానికులతో ఆ విషయాన్ని పంచుకున్నారు ఆల్ఫీ. అప్పటికే ఆమె సేవల్ని చూసిన అధికారులూ సహకరిస్తామన్నారు. ఎమ్మార్వో ప్రోత్సాహంతో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా, 2004లో ఎకరం స్థలం కేటాయించారు. ఖమ్మం డయాసిస్ అక్కడ భవనం నిర్మించి ఇచ్చింది. దానికి 'శాంతి నిలయం' అని పేరు పెట్టారు. బోనకల్లుకే చెందిన అమర్లపూడి బిజిలీ తోడు రాగా తన సేవల్ని మొదలు పెట్టారు ఆల్ఫీ. మొదట్లో పిల్లల్ని చేర్చేందుకు తల్లిదండ్రులు సందేహించే వారు. 'ఒక్కరిని చూసుకోవడానికి ఇబ్బంది పడుతుంటే అంత మందిని చూడటం వారికైనా ఎలా సాధ్యం' అనే వారు. కానీ చేరిన కొద్దిమందినీ బాగా చూసుకోవడంతో క్రమంగా వారి అభిప్రాయం మారింది. పూర్తిగా బుద్ధిమాంద్యం ఉండి సొంత పనులు చేసుకోలేని బాలికలకే ఇక్కడ చోటు. ఇప్పటి వరకూ 350 మంది బాలికలు ఆశ్రయం పొందారు. ఆరోగ్యం మెరుగుపడి, తమ పనులు తాము చేసుకోగలిగేలా మారిన వాళ్లను ఇంటికి పంపుతారు. ఇప్పుడీ హోమ్‌లో 74 మంది ఉన్నారు.

'బోనకల్లు వచ్చి 23 ఏళ్లయింది. మొదట్నుంచీ స్థానికులు అండగా నిలిచారు. అన్ని మతాల వాళ్లూ తోడ్పాటునందిస్తున్నారు. బోనకల్లు, భద్రాచలం, అశ్వాపురాల్లో మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తూ ఆర్థిక స్వావలంబన సాధించేలా సాయపడుతున్నాం. ఇప్పటివరరూ 200 మంది శిక్షణ పూర్తి చేసుకోగా వాళ్లకి కుట్టుమిషన్లనీ అందించాం. త్వరలో వృద్ధుల కోసమూ ఏదైనా చేయాలనుకుంటున్నా'.



**మార్పు తెస్తారిలా...** ప్రారంభంలో ఇక్కడ చేరినవాళ్లంతా చిన్న పిల్లలు. కూర్చొన్నచోట మూత్ర, మల విసర్జన చేసే వారు. అయినా ఓపిగ్గా అవన్నీ శుభ్రం చేయడం, వాళ్లకి స్నానం చేయించి దుస్తులు మార్చడం, అన్నం తినిపించడం వంటి పనులన్నీ ఆల్ఫీనే చేసేవారు. పిల్లల సంఖ్య పెరగడంతో ఇప్పుడు 15మంది వాలంటీర్లూ తోడయ్యారు. పిల్లలకు ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ ఇస్తారు. ఆటలు, పాటలు, పద్యాలు, పిజిల్స్ పూరించడం వంటివీ చేయిస్తారు. బతకడమే కష్టమనుకున్న ఎందరో పిల్లలు సైతం ఇక్కడకు వచ్చాక మారారు. కొంతమంది హోమ్ పనుల్లో సాయపడతారు. మరి కొందరు విస్తరాకులు, పేపర్ ప్లేట్లు, శానిటరీ ప్యాడ్లు తయారుచేస్తారు. హోమ్ నడవడంలో దాతలు పాత్ర కీలకమంటారు. ఆల్ఫీ. ఖమ్మం డయాసిస్ ప్రధానంగా నిధులు అందిస్తుండగా, స్థానికులూ తోచిన సాయం చేస్తారు. వైద్యుడు గోపీ, ఖమ్మ శ్రీరక్ష ఆసుపత్రి వైద్యుడు జీవి. పిల్లల చికిత్సతోపాటు మందులూ అందిస్తున్నారు. ఎస్బీఐ వ్యాన్‌ని సమకూర్చింది. వీరందరికీ ప్రేరణ ఆల్ఫీ అమ్మ సేవనే. ❑


# చెప్పులు విప్పి నడవండి !



మహిళ లకు ఇంట్లో బాధ్యతలకు పిల్లల చదువులూ తోడయ్యాయి. ఉద్యోగినులకు ఆఫీసు పని ఆదనం. దీంతో వ్యాయామా నికి ప్రాధాన్యమివ్వడమే తగ్గించారు. పెరిగిన పనితో ఒత్తిడీ వగైరా.. వీళ్లని చెప్పుల్లేకుండా నడవమని సేచిస్తున్నారు నిపుణులు..ఎంతుకంటే.. వట్టి పాదాలతో నడిస్తే నొప్పి, ఒత్తిడి దూరమవ్వడమే కాకుండా రక్తప్రసరణ బాగా జరగుతుంది. నిద్ర బాగా పట్టడంతో పాటు ఉత్సాహంగానూ ఉంటారు. చుట్టు ఉన్న సహజ వాతావరణంతో కలవడానికీ ఇదే మంచి మార్గమట్ట. ఇలా చేస్తే శరీరం సౌకర్యవంతంగా కదులుతుంది. వయసు పైబడినప్పుడూ ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజంతా బూట్లు వేసుకుని ఉండటం శరీరంలోని సహజ బయోమెకానిక్స్‌కు వ్యతిరేకంగా పని చేస్తుంది. దేహం మొత్తంలో ఉండే ఎము కల్లో 25 శాతం పాదాలతో సంబంధాన్ని కలిగి ఉంటాయి. షూ వాటిని సహజంగా కదలకుండా నిరోధిస్తాయి. ఫలితమే మోకాళ్లు, నడుము నొప్పి వగైరా. చెప్పుల్లేకుండా నడక కీళ్ల నొప్పులను దూరం చేస్తుంది. అరికాళ్లలోని ఇంద్రియ నాడి చివర్లు భూమిని గుర్తించి, ఎలా, ఎంత జాగ్రత్తగా నడవాలన్నదానిపై శరీరానికి సూచనలూ ఇస్తాయట. అప్పటిదాకా ఉపయోగించని కండరాలను మేల్కొలిపి, పాదాలకు రక్త ప్రసరణ జరిగేలా చేస్తాయి. ఇది నిటారుగా నిలబడేలానూ సాయపడతాయి. కాబట్టి, అలా నాలుగు అడుగులు వేసేటప్పుడు చెప్పులను వదలండి. ఇసుక, గడ్డి, చిన్నరాళ్ల ఏం కనిపించినా వట్టి పాదాలతో నడవండి. ❑

# నెయ్యితో నిగారింపు

**నెయ్యిని కొందరు ఇష్టంగా తింటారు కొందరు మాత్రం అసలు ఇష్టపడరు. అయితే నెయ్యితో కలిగే బ్యూటీ బెనిఫిట్స్ గురించి తెలిస్తే మీ అభిప్రాయయాన్ని మార్చుకుంటారు.**



పొడి చర్మం చాలా మందికి ఇబ్బంది పెడుతుంది. సీజన్‌తో సంబంధం లేకుండా డ్రై స్కిన్‌తో సమస్యలు ఎదుర్కొంటూ ఉంటారు. అటువంటి వాళ్లు కొన్ని చుక్కల నెయ్యిని చర్మంపై రాసుకుని కాసేపు మాసాజ్ చేసి వదిలేయాలి. ఇలా రోజూ చేయడం వల్ల పొడి చర్మం సమస్య దూరమవుతుంది. చర్మం మృదువుగా తయారవుతుంది. నెయ్యిని ఆహారంతోపాటు తీసుకుంటే చర్మం యవ్వనంగా కనిపించడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్-ఇ వయసు పైబడిన లక్షణా లను దరిచేరకుండా చూస్తుంది. అంతేకాదు చర్మం మడతలు పడకుండా ఉండడంలోనూ నెయ్యి తోడ్పడుతుంది. బాత్ ఆయిల్‌గానూ నెయ్యి ఉపయోగించవచ్చు. 5 టేబుల్ స్పూన్ల నెయ్యి తీసుకుని అందులో పది చుక్కలు వీ మీ కిష్టమైన ఎసెన్షియల్ ఆయిల్ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమం కొన్ని చుక్కలు స్నానం చేసిన తరువాత ఒంటికి రసాకుంటే చర్మం మృదువుగా తయారవుతుంది. కళ్ల అలసటగా ఉంటే కొన్ని చుక్క లనెయ్యినిఇ కళ్ల చుట్టూ రాసుకుని నెమ్మదిగా మసాజ్ చేస్తే ఉపశమనం లభిస్తుంది నెయ్యిని రాసుకుంటే మృదువుగా తయారవుతాయి. ❑

**చెలి చిట్కా**



ఇంగు వను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

# వెలుగు.. ఆకులు, పూలు

గృహాలంకరణలో ప్రకృతికి ప్రాధాన్యమిస్తున్న రోజులివి. లైట్ల విషయంలోనూ వాటికి ప్రాధాన్యమిస్తే అన్న ప్రశ్నకు ఉదాహరణలే ఇవి. ఆకులు, పూల రూపంలో సహజత్వానికి దగ్గరగా ఆకట్టుకుంటున్నాయి కదూ! ఇంటిని ప్రకృతిమయం చేసే ఆలోచనలో ఉంటే వీటిపై ఓ లుక్కేయండి.

















# నిద్ర వేళల్ని క్రమబద్ధం చేసుకోవాలి..

నిద్రలో మాట్లాడే అలవాటు నా పాలిట శాపంగా మారింది. అయిన వారి అవహేళనకు గురవుతున్నాను. భర్త అత్త, మామ కూడ ఈసడించుకుంటున్నారు. నాకు దెయ్యం పట్టిందని, అమ్మవారు ఆవహించిందని అంటున్నారు. కొందరు నన్నొక పిచ్చిదానిలా చూస్తున్నారు. గుళ్ల గోపురాలు తిరిగినా, మంత్రాలు వేయించినా నా సమస్య తగ్గడం లేదు. నిద్రలో నేను ఏమి మాట్లాడుతానో నాకే తెలియదు. అయితే ఏదో అనవసరమైన మాటలు మాట్లాడుతానని, నిమ్మ రసం, చక్కెర, ఉప్పు కలిపిన నీళ్ళు లేదా మంచినీరు ఇస్తే తాగేసి పడుకుంటానని చూసినవారు చెప్పుతారు. ఆసమయంలో బి.పి. బాగా తగ్గిపోయి ఉంటుందని, కుటుంబ సభ్యులు చెప్పారు. నాకు మూడేళ్ల క్రితం పెళ్లయింది. ఇప్పటి వరకు పిల్లలు పుట్టలేదు. దీంతో నా అత్త, మామ భర్త నన్ను వదిలేస్తామని భయపెడుతున్నారు. నా సమస్యకు పరిష్కారం తెలియక సతమతమవుతున్నాను. నా వయస్సు 25 సంవత్సరాలు. ఎం.టెక్ పాసయ్యాను. చదువుతుండగానే పెళ్లి చేశారు. చదువు పూర్తి అవగానే ఒక కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మా వారు కూడా ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నారు. పెళ్లయిన నెలకంతా నా సమస్య నా భర్త, అత్త, మామలకు తెలిసి పోయింది. దీంతో వారు నాపై కోపం, ఆక్రోషం పెంచుకున్నారు. నా భర్త అయితే నా దగ్గరకు రావడానికి, ముట్టుకోవడానికి భయపడుతున్నారు. నాలో అమ్మవారు కనిసిస్తున్నదని, కాబట్టి ప్రేమగా ఉండలేక పోతున్నానని చెప్పారు. నాకు బాల్యం నుంచే ఈ సమస్య ఉందని మా అమ్మ చెప్పింది. రాత్రిపూట నిద్రపోతూనే లేచి కూర్చుని పైకి వినిపించేలా ఏదో మాట్లాడేదానినని చెప్పింది. అయితే నన్ను తిట్టి లేపి మంచినీళ్ల తాపిస్తే తిరిగి నిద్రలోకి జారుకుంటానని తెలిపింది. బాల్యంల ఏవో పీడకలలు, భయం వల్ల ఇలా చేసి ఉంటానని అమ్మ భావించింది. ఇలాంటి సమస్య చాల మంది పిల్లల్లో ఉంటుందని ఆమె సరి పెట్టుకున్నది. అయితే పెళ్లయిన తరువాత ఇది పెద్ద సమస్యగా మారింది. దాంపత్య జీవితానికి కూడ దూరం కావలసి వస్తోంది. ఈ మధ్య నా సమస్య ఎప్పుడెప్పుడు ఎక్కువ అవుతుందో పరిశీలించాను. సరిగా నిద్రపోనప్పుడు, రోజు వారీ వ్యవహారాలలో ఒత్తిడి ఎదురైనపుడు, ఎవరితోనైనా వాదనలు, ఘర్షణ జరిగిన తరువాత నా సమస్య ప్రకోపిస్తోంది. కొన్ని సమయాలలో విపరీతమైన తలనొప్పి వస్తుంది. ఆ సమయంలో వాంతులు అవుతాయి. కళ్లు తిరిగి క్రిందపడి పోతాను. తరువాత తమాయించుకుంటాను. ఆ దశలో నేనే నీళ్ళు కావాలని అడుగుతానని చెప్పారు. ఆ సమయంలో బి.పి. బాగా తగ్గిపోవడం గమనించి నిమ్మరసం, చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాపించడం అలవాటు చేసుకున్నారు. ఆరు నెలల క్రితం ఒక డాక్టరు వద్దకు వెళ్లి చూపించాము. ఆయన జీవనశైలిని మార్చుకోమని, యే యే పరిస్థితులలో ఇలా జరుగుతుందో గమనించి వాటికి దూరంగా ఉండమన్నారు అయితే అది వీలుపడటం లేదు. ఒక స్వామి వారిని కలిస్తే ఒక తాయత్తు కట్టారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ దశలో నా సమస్య పూర్తి తగ్గేమార్గం చెప్పండి.. - శ్రీలక్ష్మి, విజయనగరం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు


అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మ చెప్పినట్టు చాలామంది పిల్లలు నిద్రలో కలవరించడం పైకి మాట్లాడటం చేస్తుంటారు. కొంతమంది ఆడుకుంటున్న సమయంలో జరిగిన వాదులాటలను తిరిగి మాట్లాడుతుంటారు. కొంతమంది పీడకలలు వచ్చినపుడు భయపడి అరవడం, కేకలు పెట్టడం లాంటివి చేస్తుంటారు. పెద్ద వారైన తరువాత కూడా ఐదు శాతం మందిలో ఈ సమస్య ఉంటుందని సర్వేలలో తేలింది. అయితే ఈ సమస్యను పెద్ద రుగ్మతగా భావించవలసిన అవసరం లేదు. శాస్త్రీయంగా చెప్పాలంటే నిద్రలో మాట్లాడటాన్ని సోమ్నిలోక్వి అంటారు. సహజంగా నిద్రలో మాట్లాడటానికి పలుకారణాలు ఉంటాయి. తీవ్రమైన శారీరక సమస్యలు, తీవ్రస్థాయి జ్వరం, మానసిక ఒత్తిడి, డిప్రెషన్, నిద్ర సమస్యలు, పీడకలలు, త్రాగుడు లాంటివి ముఖ్యమైనవి. నెలకు ఒకసారి నిద్రలో మాట్లాడటాన్ని తేలికపాటి (మైల్డ్) సమస్యగా భావించాలి. అదే వారానికి ఒకసారి మాట్లాడుతుంటే ఒక మోస్తరు (మెదరేట్)గాను, రోజు ఉంటే తీవ్రమైన (సీరియస్) సమస్యగాను భావించాలి. సమస్యను బట్టి డాక్టరు లేదా సైకియాట్రిస్టులు సలహాలు, సూచనలు, చికిత్స అందిస్తారు. సాధారణంగా జీవశైలిని మార్చుకోవడం, ఒత్తిళ్ళను నియంత్రించుకోవడం, నిద్ర సమస్యలను తగ్గించుకోవడం, నిద్రవేళల్ని క్రమబద్ధం చేసుకోవడం ద్వారా సమస్యను తగ్గించుకోవచ్చు. యోగ, ధ్యానం, వ్యాయామాలు సానుకూల సంబంధాలు కూడా ఉపయుక్తంగా ఉంటాయి. సమస్యకు మూలాలను పరిశీలించి వాటికి చికిత్స చేసినా నిద్రలో మాట్లాడటం తగ్గిపోతుంది. ఇక మీ విషయం పరిశీలిస్తే మీలో బి.పి సమస్య, తీవ్రమైన తలనొప్పి ఉన్నాయని చెప్పారు. అలాగే వాంతులు అవుతాయన్నారు. ఒక్కోసారి కళ్ళు తిరిగి పడిపోతానని చెప్పారు. కాబట్టి ఒకసారి డాక్టరును కలిసి ఈ సమస్యలు తగ్గించుకోవడానికి అవసరమైన సూచనలు, చికిత్స తీసుకోండి. అలాగే సైకాజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. అంతే తప్ప నిద్రలో మాట్లాడటాన్ని దెయ్యపట్టింది. ఆహం అనడం తప్పు. మీ భర్త, అత్త, మామలను కూడ డాక్టరు, సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లి అవగాహన కల్పించండి. ❑



**వ్యధ**

# అమృతపు జల్లు - ఆ చిరునవ్వు





సాయిబాబా **అందగాడా?** బుక్కా ఫకీరు, చిరిగిన అంగీ, పెరిగిన గడ్డం, తలకు గుడ్డ, చేతిలో చిప్ప, ఏ లోకాలనో చూస్తున్న చూపు, ఇదీ సాయినాథుని రూపం. అయితే సాయిబాబా అందగాడా? కాదా? తన తల్లి ఎంత వికారి అయినా పాపకు మోహనంగానే కనిపిస్తుంది. సాయి కూడా అంతే. సాయి అందాన్ని చూచి కళ్ల తిప్పుకోలేని వారున్నారు. 'పుంసాం మోహన రూపాయా' అని శ్రీరాముని గూర్చి చెప్పినట్లే ఉంటుంది సాయి గురించి చెపుతుంటే. నిశ్చలంగా, గంభీరంగా ఉండే సాయి చూపు, మధుర మందహాసం మనలో ఏదో అందుకోలేని దానిని అందించేటట్టు ఉంటుంది. ఇంకా మాయలోనే ఉన్నావా? మాయను చీల్చుకుని పో అంటుంది. కన్నులు కారుణ్యాన్ని వర్షిస్తుంటాయి. పాదాలు పట్టుకోవాలి తీరానికి చేరుస్తాను అంటాయి. మదహాసం ఏమిటీ ఒక్క అడుగు వేయలేవా? నేను పది అడుగులు వేయాలా? అని అంటాయి. సాయిబాబా మోహన రూపాన్ని దర్శించిన వారెందరో ఉన్నారు. కాని ఆ రూపాన్ని అనుభవాన్ని అందించిన వారిని వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు. కపర్దేకు 'సాయిబాబా తను మోమును మృదు మధుర దరహాసా లొలికిస్తూ చూపారు. అలాంటి మందహాసం ఒక్కసారైనా సరే చూడడం కోసం ఇక్కడ ఎన్ని సంవత్సరాలైనా పడి ఉండవచ్చు. నేను పారవశ్యంతో పిచ్చివాడిలా అలా చూస్తూ ఉండి పోయాను' అని తన డైరీలో వ్రాసుకున్నాడు జనవరి 17, 1912లో. కాకాజీ వైద్యని సాయిని దర్శించమని సప్తశృంగి దేవత చెబితే, సాయి దర్శనం చేసుకున్నాడు. ఆయనచిత్తంలో చిన్మయ జ్యోతులు వెలిగాయి. మనో చాంచల్యం వినాశనమయింది దర్శనంతోనే. సాయి, కాకాజీవైద్య ఒక్క మాట కూడా మాట్లాడుకో లేదు. ఇదే సాయి రూప. దర్శనం ఫలం అని ఆయనకు తెలిసింది. సాయిబాబాయే స్వయంగా ఇలా తెలిపాడు అత్యంత ఆనందకరమైన నా స్వరూపాన్ని తెలుసుకోవాలి. దానినే నిత్యము ధ్యానించాలి లేదా నా సగుణ సాకార రూపాన్ని గుర్తు తెచ్చుకుని సఖశిఖ పర్యంతం నన్ను రాత్రిం బవళ్ళు మనసు లో పెట్టుకోవాలి. సాయినాథుని మృదుమధుర మందహాస వదనాన్ని చూస్తుంటే బ్రహ్మానందంతో తనువెల్లా పరవశిస్తుంది. అట్టి మధురానుభూతి అందరకూ సాయి ప్రసాదించుగాక.

- యం.పి.సాయినాథ్

**ఆధ్యాత్మికం**

## ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల నుంచి కిడాంబి శ్రీకాంత్ ఔట్

**ముంబై:** ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కి బుధవారం షాక్ తగిలింది. స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్‌చైనా షట్లర్ జావోఎజున్‌పెంగ్‌చేతిలో పేవలంగా ఓడిపోయి ఇంటిబాట పట్టాడు. జపాన్‌లోని టోక్యోవేదికగా జరుగుతున్న బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ



ఛాంపియన్‌షిప్స్‌లో కిడాంబి పతకం గెలుస్తాడని అందరూ ఆశించారు. కానీ చైనాషట్లర్‌ఇ ఈరోజు కనీసపోటీని కూడా శ్రీకాంత్ ఇవ్వలేకపోయాడు. పురుషుల సింగిల్స్‌లో బాంగంగా ఈరోజుజరిగిన సెకండ్‌రౌండ్‌మ్యాచ్‌లో కిడాంబి శ్రీకాంత్ 9:21, 7:21 తేడాతోవరుస సెట్లతో పరాజయాన్ని చవిచూసాడు. కేవలం 34 నిమిషాల్లోనే ముగిసిన ఈమ్యాచ్‌లో కిడాంబి శ్రీకాంత్ వరుస తప్పిదాలతో భారత అభిమానుల్ని నిరాశపరిచాడు. శ్రీకాంత్ తప్పుల కారణంగా కేవలం 13నిమిషాల్లోనే మొదటిసెట్ కోల్పోయాడు. జావోజున్‌పెంగ్‌చేతిలో కిడాంబి శ్రీకాంత్ వరుసగా ఓడిపోతున్నాడు. 2017లో ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్‌లో ఒకసారి ఓటమి పాలయిన శ్రీకాంత్ చివరిగా ఆతనితో ఆడిన మూడు మ్యాచ్‌లకిగాను రెండింటిలో పరాజయం చవిచూసాడు. అయితే లక్ష్యసేన్ ఈరోజు ప్రీక్వార్టర్‌ఫైనల్‌కి అర్హత సాధించడం భారత్‌కి కాస్త ఊరటనిచ్చే అంశం.




## ఆసియా కప్‌లో ఎనిమిదిసార్లు
# విజేతగా భారత్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకి కౌంట్‌డౌన్ ప్రారంభం అయింది. మరో మూడురోజుల్లో ఈప్రతిష్ఠాత్మక టోర్నీ ఆరంభం అవుతోంది. మరుసటిరోజే అంటే ఆగస్టు 28న క్రికెట్‌ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న భారత్‌పాక్ మ్యాచ్‌జరుగుతుంది. టి20 ప్రపంచకప్‌లో భారత్‌కు పాక్‌చేతిలో పరాభవం ఎదురయిన సంగతి తెలిసిందే. అయితే 1984నుంచి జరుగుతున్న ఆసియాకప్‌లో మొదటి విజేత టీమిండియానే. యుఎఇ వేదికగా రౌండ్‌రాబిన్‌పద్ధతిలో వన్డే ఫార్మాట్ ఈవెంట్‌జరిగింది. భారత్, శ్రీలంక, పాక్‌లు పోటీపడ్డాయి. భారత్ లంక ఫైనల్‌కు చేరాయి. మొత్తంగా రెండు విజయాలతో టీమిండియా విజేతగా నిలిచింది. ఆసియా కప్ టోర్నీలో భారత్ పాకిస్థాన్‌లు మొత్తం 14 మ్యాచ్‌ల్లో హోరాహోరీ తలపడ్డాయి. వీటిలో టీమిండియా ఎనిమిదిసార్లు గెలిచింది. పాకిస్థాన్ ఐదుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒకమ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఆసియాకప్‌టోర్నీని 2016లో టి20 ఫార్మాట్‌లో నిర్వహించారు. అప్పటినుంచి ఒదఫా వన్డే మరో దఫా పొట్టి ఫార్మాట్ ఇలా రొటేషన్‌పద్ధతిలో నిర్వహిస్తున్నారు. భారత్ పాకిస్థాన్ జట్లమధ్య వన్డే ఫార్మాట్‌లో 13 మ్యాచ్‌లు జరిగితే భారత్ ఏడు గెలిచింది. 1997 నాటి వన్డేమ్యాచ్‌లోఫలితం తేలలేదు. 2016లో జరిగిన ఏకైక టి20లోనూ విజయం భారత్‌నే వరించింది. ఐదు వికెట్ల తేడాతో ధోనీసేన అఫ్రిది బృందాన్ని మట్టికరిపించింది. ఈ టోర్నీలో భారత్ ఇప్పటివరకూ అత్యధికంగా ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిస్తే శ్రీలంక ఐదుసార్లు టైటిల్ సాధించింది.పాకిస్థాన్ కేవలం రెండుసార్లు ట్రోఫీ అందుకుంది.



## మళ్లీ బ్యాట్ చేతబట్టిన సురేష్‌రైనా

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్‌రైనా కొంతకాలంగా క్రికెట్‌కు దూరం అయ్యాడు. 2020 లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు .ఐపిఎల్‌తో సహా అన్ని రకాల క్రికెట్‌కు ఇంకా గుడ్ బై చెప్పలేదు. ఐపిఎల్ మెగా వేలంలో అన్‌సోల్డ్ హీరోగా మిగిలిపోయిన మిస్టర్ ఐపిఎల్ ఇక అన్ని రకాల క్రికెట్‌కు గుడ్‌బై చెపుతాడనుకున్న టైమ్‌లో మళ్లీ బ్యాట్ చేతబట్టాడు. ఇప్పటివరకూ వ్యాఖ్యాతగా వ్యవహరించిన రైనా గ్రౌండ్‌లోప్రాక్టీస్‌కోసం బరిలోకి దిగాడు.తన సోషల్‌మీడియా వేదికగా కొంతమంది ప్లేయర్లతోకలిసి మైదానంలో బ్యాటింగ్‌ప్రాక్టీసు చేస్తున్న విడియోను ఆతడు పోస్ట్‌చేసాడు. ఇకరైనా పోస్టుచేసిన విడియోవైరల్ అయింది. రైనాకు మంచి ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్‌లో కనిపించకపోయేసరికి చెన్నైకి శాస్తి జరిగింది అంటూ కామెంట్లుకూడా చేసారు.

## ఆసియా కప్‌కోసం
# బ్యాట్ మార్చిన కోహ్లీ

**దుబాయి:** స్టార్ ఇండియన్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఇటీవలే ఫామ్‌కోల్పోయి బ్యాటింగ్‌లో ఇబ్బందులుపడుతున్న తరుణంలో ఆసియాకప్ టోర్నీకి అప్‌డేటెడ్ అధునాతన బ్యాట్‌తో క్రీజులోకి వస్తున్నాడు. ఆసియాకప్‌కు ముందు కోహ్లీ తన బ్యాట్ మార్చబోతున్నాడు. ఓ ప్రత్యేక తరహా బ్యాట్ ఆసియాకప్ టోర్నీలో వాడుతున్నాడు. ఆగస్టు27నుంచి సెప్టెంబరు 11వరకూ జరిగే ఈ మెగా టోర్నీకోసం కోహ్లీప్రముఖ బ్యాట్ల తయారీ సంస్థ ఎంఆర్‌ఎఫ్‌ప్రత్యేక గోల్డ్‌విజర్డ్ క్వాలిటీ బ్యాట్‌ని స్పాన్సర్‌చేసింది. ఈ బ్యాట్ అత్యంత ఖరీదైనదిగా తెలుస్తోంది. ఇంగ్లీష్ విల్లో కలపతో చేసారు. ఈ బ్యాట్‌ధర 22 వేలరూపాయలని తేలింది. సాధారణ క్రికెట్‌బ్యాట్ పరిమాణంతోనే ఉన్నప్పటికీ గట్టిగ్రిప్‌తో సాలిడ్‌లుక్‌తో ఉంది. ప్రత్యేక గ్రిప్‌ప్యాడ్‌కూడా ఏర్పాటుచేసారు. ఏ బ్యాట్‌ధర అయినా బ్యాట్‌లో ఉపయోగించే గ్రెయిన్ల సంఖ్య లేదా బ్యాట్ విల్లో సర్ఫేస్‌పై ఉన్న లైన్స్‌ను బట్టి ఉంటుంది. లైన్స్, గ్రెయిన్‌లు బ్యాట్‌స్ట్రోక్‌ను సూచిస్తాయి. క్రికెటర్లు సహజంగానే 6:12 గ్రెయిన్లు కలిగి ఉన్న బ్యాట్‌లు ఉపయోగిస్తారు. కోహ్లీ 8:12 గ్రెయిన్లమధ్య ఉండే విల్లో బ్యాట్లనే ఎక్కువ వాడతాడు. ఎంఆర్‌ఎఫ్ బ్యాట్‌కంపెనీ కోహ్లీకి స్పాన్సర్‌గా ఉండటంతోపాటు కోహ్లీకి పెద్దమొత్తంలో బ్రాండ్ వాల్యూమేరకు మనీ చెల్లిస్తోంది ఎనిమిదేళ్ల కాలానికిగానురూ.100 కోట్లమేర కోహ్లీతో డీల్ కుదుర్చుకుంది. సంవత్సరానికి కోహ్లీకి రూ.12.5కోట్లు కంపెనీ చెల్లిస్తుంది. మరో బ్యాటర్ రోహిత్‌శర్మకు ఇపుడు సియట్ కంపెనీ స్పాన్సర్‌గా ఉంది. రెండుకంపెనీలు స్వతహాగా టైర్లకంపెనీలు అయినా బ్యాట్ల తయారీవిభాగాలతో మంచి రాబడి వనరుగా ఉన్నాయి. ఎస్‌ఎస్, రీబక్, కుకబుర, ఆడిడాస్, నైక్, ఎన్బీ, బాస్, జిఎం తదితర బ్యాట్ల కంపెనీలుప్రస్తుతం భారత్‌లో మంచి అమ్మకాలతో ఉన్నాయి.






## కెప్టెన్ తొలగింపు ప్రచారంపై స్పందించిన కింగ్స్

**ముంబయి:** ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన పంజాబ్‌కింగ్స్ తన జట్టుకెప్టెన్ మయాంక్ అగర్వాల్‌ను తొలగిస్తున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జట్టు యాజమాన్యం స్పందించింది. ఈ వార్తలన్నీ నిరాధారమని తేల్చిచెప్పింది. పంజాబ్‌కింగ్స్ జట్టు కెప్టెన్సీకి సంబంధించి మయాంక్ అగర్వాల్‌ను తొలగిస్తున్నట్లు నిర్ణయం ఏదీ లేదని, ఇవన్నీ నిరాధారమైన వార్తలని జట్టు ఫ్రాంచైజీ ట్విట్టర్ హ్యాండిల్‌పై పోస్టుచేసింది. పంజాబ్‌జట్టుకు బలమైన స్క్వాడ్ ఉందని, కానీ జట్టు ఆశించినంతమేర రాణించలేదని, అయినా జట్టుకెప్టెన్‌ను తొలగించాలన్న నిర్ణయం ఏదీలేదని స్పష్టంచేసింది. అయితేమయాంక్ ఆగర్వాల్ మాత్రం ఈసీజన్‌లో పేలవఫామ్‌తో ఉన్నాడు. పూర్తిస్థాయిలో విఫలం అయ్యాడు. తన పేలవఫామ్‌నుంచి బయటపడే ఛాన్స్‌కూడా ఆతడికి రాలేదు. ఐపిఎల్‌సీజన్‌లో 196 పరుగులేచేసాడు. తన సాధారణప్రదర్శనకంటే తక్కువగానే చూపించాడు. టీమ్‌మేనేజ్‌మెంట్ ఆతని బ్యాటింగ్ ఆర్డర్‌కూడా తగ్గించింది. అయినా ఆతని ఆటలోమాత్రం మార్పులురాలేదు. అప్పటివరకూ టీమ్‌కెప్టెన్‌గా ఉన్న రాహుల్ లక్నోసూపర్‌జెయింట్స్ కెప్టెన్‌గా వెళ్లడంతో కెప్టెన్సీ మయాంక్ అగర్వాల్‌కు దక్కింది. పంజాబ్ జట్టుకోచ్‌పరంగా కూడా మార్పులకోసం చూస్తోందని వార్తలు వచ్చాయి. ట్రెవర్ బేలిస్, ఇయాన్‌మోర్గాన్లతో ఫ్రాంచైజీ సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది.

## టీమిండియాతో చేరిన హెడ్‌కోచ్ వివిఎస్ లక్ష్మణ్



**దుబాయి:** ఆసియా కప్ టోర్నీకోసం తాత్కాలిక హెడ్‌కోచ్‌గా ఉన్న వివిఎస్ లక్ష్మణ్ దుబాయిలో టీమిండియాతో చేరాడు. శనివారంనుంచి ఆసియాకప్ ప్రారంభం కానుండగా భారత్‌జట్టు తన మొదటిమ్యాచ్‌లోనే పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఇప్పటికే టీమిండియా దుబాయ్‌కి చేరుకోగా కరోనా పాజిటివ్ రావడంతో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ భారత్‌లోనే ఉండిపోయాడు. ఈనేపథ్యంలో ఆతడి స్థానంలో కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్ భారత్ జట్టులోచేరినట్లు తెలుస్తోంది. బిసిసిఐ అధికారికంగా ప్రకటించకపోయినా ఐర్లాండ్, జింబాబ్వే టూర్‌లలో హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన లక్ష్మణ్‌ను హరారేనుంచి దుబాయ్‌కి వెళ్లమని బిసిసిఐ పెద్దలు ఆదేశించారు. దీనితో ద్రావిడ్ వచ్చేంతవరకూ ఆసియాకప్‌టోర్నీలో భారత్ జట్టుకు హెడ్‌కోచ్‌గా లక్ష్మణ్ కొనసాగుతాడు. ఎన్‌సిఎకి హెడ్‌గా వివిఎస్ లక్ష్మణ్ ప్రస్తుతం బాద్యతలు కొనసాగిస్తున్నాడు. కానీ ఆసియా కప్ ముంగిట భారత కీలక ఆటగాళ్లతోపాటు హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కి రెస్ట్ ఇచ్చారు. దాంతో సోమవారం జింబాబ్వే గడ్డపై ముగిసిన భారత పర్యటనకు హెడ్‌కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్ వెళ్లాడు. ద్రావిడ్‌కు కరోనా నెగిటివ్ వచ్చి టీమ్‌లో చేరిన తర్వాత లక్ష్మణ్ భారత్‌కు తిరిగి వచ్చేస్తాడు. వచ్చేనెల 11వరకూ ఆసియా కప్ జరుగుతుంది.

# వాణిజ్యం

## ఫార్మా వృద్ధి అంతంత మాత్రమే: క్రిసిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** నియంత్రిత దేశాల్లో ఎగుమతులకు ఎదురవుతున్న సవాళ్లు, దేశీయంగా ఫార్ములేషన్స్ వ్యాపారంలో అధిక బేస్ ఎఫెక్ట్ కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఫార్మా పరిశ్రమ ఆదాయాలు ఒక మోస్తరుగా వృద్ధి చెందే అవకాశం ఉంది. 7-9శాతం స్థాయిలోనే వృద్ధి నమోదు చేయొచ్చని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ ఒక నివేదికలో పేర్కొంది. అమెరికా జనరిక్స్ మార్కెట్లో ధరలపరమైన ఒత్తిళ్లు, ముడి సరుకులు, రవాణా ఛార్జీల పెరుగుదల వంటి అంశాలు ప్రతికూలంగా ఉండగలవని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ నిర్వహణ లాభాలు 130 బేసిస్ పాయింట్లు(బిపిఎస్) క్షీణించగా, ఈ సారి మరో 200-250 బిపిఎస్ మేర తగ్గొచ్చని క్రిసిల్ వివరించింది. ఆదాయపరంగా ఫార్మా పరిశ్రమలో 55 శాతం వరకూ వాటా ఉండే 184 ఔషధ తయారీ సంస్థలపై అధ్యయనం మేరకు క్రిసిల్ ఈ నివేదికను రూపొందించింది. రిపోర్టు ప్రకారం దేశీయంగా ఫార్ములేషన్స్ మార్కెట్ ఆదాయ వృద్ధి గత ఆర్థిక సంవత్సరంలో 15శాతంగా నమోదైంది. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) నిర్ధిష్ట ఔషధాల రేట్లను సగటున 6-8 శాతం పెంచుకునేందుకు అనుమతించడం, కొత్త ఔషధాలను ప్రవేశపెట్టడం తదితర అంశాలు ఇందుకు దోహదపడ్డాయి. ప్రస్తుతం కొవిడ్-19 పరైమన ఔషధాలు, విటమిన్లకు డిమాండ్ తగ్గుతున్నప్పటికీ, జీవనశైలి ఆధారిత తీవ్ర రుగ్మతలకు సంబంధించిన ఔషధాలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవే డిమాండ్‌కు చోదకంగా నిలవగలవని క్రిసిల్ రీసెర్చ్ డైరెక్టర్ అనికేత్ దానీ తెలిపారు.




## ఉక్కు ఉత్పత్తిలో నంబర్ వన్ కావాలి

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** రానున్న రోజుల్లో భారత్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్న ఆశాభావాన్ని కేంద్ర పౌర విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వ్యక్తం చేశారు. దేశీయంగా ఉత్పత్తి చేయబడిన ఉక్కు లేదా 'మేడ్ ఇన్ ఇండియా' ఉక్కును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుతం చైనా తర్వాత ముడి స్టీల్ తయారీలో భారత్ రెండో స్థానంలో ఉంది. ఎన్‌ఎండిసి, ఫిక్కీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి మాట్లాడారు. భారత్ స్టీల్ విషయంలో నికర దిగుమతిదారు నుంచి నికర ఎగుమతిదారుగా అవతరించినట్లు చెప్పారు. తలసరి స్టీల్ వినియోగం 2013-14 లో 57.8 కిలోలు ఉంటే, అది ఇప్పుడు 78 కిలోలకు పెరిగిందన్నారు. ఉక్కు రంగంలో అధిక కర్బన ఉద్గారాల విడుదలపై ఆందోళన వ్యక్తం చేసిన సింధియా, 2030 నాటికి ఈ స్థాయిలను 30శాతం నుంచి 40 శాతానికి తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే 2030 నాటికి 300 మిలియన్ టన్నుల స్టీల్ తయారీని సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఆద్యంతం ఒడుదుడుల్లోనే కొనసాగినప్పటికీ, చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం ఊగిసలాటతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలకు కనిష్టాల వద్ద కొనుగోళ్లు, గరిష్టాల వద్ద అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. దీంతో సూచీలు ఆద్యంతం బుధవారం పరిమిత శ్రేణిలో కదలాడాయి. ఆటో, ఐటి, ఫార్మా రంగాల్లో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలు కిందకు లాగాయి. సెన్సెక్స్ చివరికి 54.13 పాయింట్ల లాభంతో 59,085.43 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 27.45 పాయింట్ల స్వల్పలాభంతో17,604.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.81 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కొటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, టిసిఎస్, సన్‌ఫార్మా, ఐటిసి, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్ట పోయాయి. సఫారీ ఇండస్ట్రీస్ షేర్లు బుధవారం ఇంట్రాడేలో 9శాతం మేర లాభపడి రూ.1545.55 వద్ద గరిష్టానికి చేరాయి. ఇటీవలి త్రైమాసిక ఫలితాల్లో బలమైన వృద్ధి, భవిష్యత్తుపై బలమైన అంచనాల నేపథ్యంలోనే ఈ స్టాక్ లాభపడుతోంది. గత మూడు నెలల్లో ఈ కంపెనీ షేరు ధర 75శాతం పెరిగింది. అదానీ గ్రూప్ కంపెనీ మెజారిటీ వాటాలు కొనుగోలు చేయనుందన్న వార్తల నేపథ్యంలో ఎన్‌డిటివి షేర్లు బుధవారం 5శాతం మేర పుంజుకున్నాయి.




## నేషనల్ పెన్షన్ స్కీమ్: నేరుగా జమ చేస్తే కమీషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** జాతీయ పింఛన్ పథకం పరిధిలోని సభ్యులు తమ స్వచ్ఛంద పింఛన్ జమలకు నేరుగా జమ మార్గాన్ని ఎంపిక చేసుకుంటే, పిఒపిలకు వచ్చే నెల నుంచి రూ.15వేల నుంచి 10వేల వరకు కమీషన్ లభిస్తుందని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంటన అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఎ) ప్రకటించింది. పిఎఫ్ఆర్‌డిఎ కొత్త నిబంధన కింద ఎన్‌పిఎస్ చందాదారులు నేరుగా జమ మార్గాన్ని ఎంపిక చేసుకోవడంవల్ల ఫీజుల రూపంలో నష్టపోయే పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ (పిఒపిలు) సంస్థలకు పరిహారాన్ని ఇవ్వడమే దీని లక్ష్యమని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్పొరేట్‌రంగం, అటల్‌పెన్షన్ యోజన పౌరులు ఎన్‌పిఎస్ చందాదారులుగా ఉంటారు. అయితే ఎన్‌పిఎస్‌కు, చందాదారులకు మధ్య అనుసంధాన కర్తలను పిఒపిలుగా పేర్కొంటారు. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఫిన్‌టెక్ కంపెనీలు పిఒపిల కిందకు వస్తాయి. ఎన్‌పిఎస్ ఖాతాలను తీసుకొచ్చేందుకు ఎంతగానో కృషి చేస్తున్న పిఒపిలకు తమ నిర్ణయం మద్దతుగా నిలుస్తుందని పిఎఫ్ఆర్‌డిఎ పేర్కొంది.



## ఐడిబిఐలో 51% వాటా అమ్మకానికి సర్కార్ కసరత్తు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రభుత్వ రంగ ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రభుత్వం కనీసం 51శాతం వాటాను విక్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. బ్యాంకులో ప్రభుత్వం, బీమా దిగ్గజం ఎల్‌ఐసి సంయుక్తంగా 94శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇరు వర్గాలు తమ వాటాలో ఎంత విక్రయించాలనే దానిపై చర్చలు జరుపుతున్నాయి. విక్రయం తర్వాత కూడా ప్రభుత్వం, ఎల్‌ఐసి రెండు వర్గాలు కొంత వాటాను కొనసాగిస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. ఈ వ్యవహారంపై మంత్రుల బృందం తుది తీసుకుంటుందని, ప్రభుత్వం, ఎల్‌ఐసి కలిసి సెప్టెంబర్ చివరి నాటికి కొనుగోలుదారుల ఆసక్తిని అంచనా వేయనున్నాయి. అయితే ఈ అంశానికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ గానీ, ఐడిబిఐ బ్యాంకు ప్రతినిధులు గానీ అధికారికంగా స్పందించలేదు. కాగా ప్రభుత్వం ఐడిబిఐ బ్యాంకు వాటా విక్రయం నేపథ్యంలో గత యేడాది కాలంలో బ్యాంకు షేరు ధర 6.3శాతం పెరిగింది. ప్రస్తుతం ఐడిబిఐ బ్యాంకు మార్కెట్ విలువ దాదాపు రూ.43 వేల కోట్లుగా ఉంది.




## ఇక నంబర్ ప్లేట్ ఆధారంగా టోల్ వసూళ్లు

**ముంబై, ఆగస్టు 24:** ఫాస్టాగ్‌లు వచ్చిన తర్వాత టోల్ ప్లాజాల వద్ద రద్దీ తగ్గడాన్ని చూస్తున్నాం. అసలు టోల్ ప్లాజాలే లేకపోతే ఎంతో సమయం ఆదా అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యం కూడా ఇదే. టోల్ ప్లాజాలను పూర్తిగా తొలగించే ప్రణాళిక దిశగా అడుగులు వేస్తోంది. ఈ వివరాలను కేంద్ర రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. టోల్ ప్లాజాలు లేకపోతే టోల్ చార్జ్ ఎలా వసూలు చేస్తారనే సందేహం వచ్చే ఉంటుంది. నంబర్ ప్లేట్‌ను రీడ్ చేసే కెమెరాలు ఉంటాయి. వాటి ఆధారంగా వాహనదారుల బ్యాంకు ఖాతా నుంచి ఛార్జీని వసూలుచేస్తారు. ప్రయగాత్మకంగా దీన్ని పరీక్షించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభించినట్లు చెప్పారు. ఫాస్టాగ్ విధానంలో కార్లపై ఆర్‌ఎఫ్‌డి ట్యాగ్ స్టిక్కర్ వేస్తుండడం విదితమే. నంబర్ ప్లేట్లను రీడ్ చేసే విధానంలో వీటి అవసరం ఉండదు. 'కంపెనీ ఫిట్‌చేసిన నంబర్ ప్లేట్లతోనే కార్లు రోడ్లపైకి రావాలని 2019లో నిబంధనలు తెచ్చాం. గత నాలుగేళ్లలో రోడ్లపైకి వచ్చిన కార్ల నంబర్ ప్లేట్లు భిన్నంగా ఉంటున్నాయి. కార్లకు ఈ తరహా నంబర్ ప్లేట్లు లేకపోతే నిర్ణీత సమయంలోగా వాటిని అమర్చుకునే విధంగా నిబంధనలు తేవాలి' అని మంత్రి వివరించారు. ప్రస్తుతం టోల్ ఛార్జీల్లో 97 శాతం అంటే సుమారు రూ.40వేల కోట్లు ఫాస్టాగ్‌ల ద్వారా వసూలు అవుతున్నట్లు మంత్రి గడ్కరీ తెలిపారు. ఫాస్టాగ్ లు వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ తగ్గుముఖం పట్టినట్లు ప్రభుత్వ గణాంకా లు చెబుతున్నాయి. ఇప్పుడు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రీడ్ కెమెరాల విధానంతో వాహనాలకు ఆటంకాలు మరింత తగ్గి, సాఫీ ప్రయాణానికి వీలు కలుగనుంది.



## భారత్ వృద్ధికి ద్రవ్యోల్బణమే సమస్య
### ఆర్‌బిఐ ఎంపిసి సభ్యుడు జయంత్ వర్మ

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలే భారతదేశ ఆర్థిక వృద్ధికి పొంచి ఉన్న ప్రధాన ముప్పని ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధాన కమిటీ సభ్యుడు జయంత్ ఆర్ వర్మ తెలిపారు. ముఖ్యంగా ఉద్రిక్తతలు ఆసియాకు విస్తరిస్తే పరిస్థితులు ఆందోళనకరంగా మారతాయని పేర్కొన్నారు. ధరలు క్రమంగా కిందకు దిగొస్తున్నాయని, భారత్‌లో అధిక ద్రవ్యోల్బణం ప్రామాణికం అయ్యే అవకాశం లేదని ధీమా వ్యక్తం చేశారు. వృద్ధి విషయంలో రాజీపడకుండా, ద్రవ్యోల్బణాన్ని లక్ష్మిత పరిధి అయిన 4శాతం లోపునకు తీసుకురావాలని ఆర్‌బిఐ కృతనిశ్చయంతో ఉందని వెల్లడించారు. మరికొన్ని త్రైమాసికాల పాటు ద్రవ్యోల్బణం అధికంగానే ఉంటుందని తెలిపారు. అయితే ధరల విషయంలో మాత్రం ఇప్పటికే దుర్భర పరిస్థితులు ముగిశాయనడానికి సరైన కారణాలున్నాయని పేర్కొన్నారు. మరోవైపు దేశంలో ఉత్పత్తి, సేవా సంస్థల తయారీ సామర్థ్యం క్రమంగా పెరుగుతోందని వర్మ తెలిపారు. ఈ నేపథ్యంలో కంపెనీలు తమ మూలధన వ్యయాన్ని పెంచి విస్తరణకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారత ఎగుమతులు గతంలో ఉన్న స్థాయికి చేరే అవకాశం లేదని వర్మ తెలిపారు. ఎగుమతులు నెమ్మదించడం ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. కరోనా నుంచి కోలుకుంటున్న భారత వృద్ధి రేటుకు ద్రవ్యోల్బణం రూపంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. అయితే ఈ రెండింటినీ సమర్థంగా ఎదుర్కో వడంలో ఆర్‌బిఐ పరపతి విధానం మెరుగైన ఫలితాలనిచ్చిందని పేర్కొన్నారు.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.